Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com


Journalism first!

సంపుటి:56 • సంచిక: 343 • ఆదివారం 25 మార్చి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+4 • వెల:6.00. Published from:Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

వ్యాపీ ఉగాది అంటూ ఉరుములు మెరుపులతో అమిత్ షా లేఖాస్త్రం



చాలా ఇచ్చాం | పచ్చి అబద్ధం



సెంటిమెంటు రాజకీయాలు చేస్తున్నారు

కేంద్రం ఇచ్చిన నిధులకు యూసీలు ఎందుకివ్వలేదు • మీ పరిపాలనలో లోపానికి అది నిదర్శనం • లక్షల కోట్లు ఇస్తున్నాం • ఇంకా ఇస్తాం

ఎన్డీయే నుంచి ఏకపక్షంగా వైదొలిగారు: అమిత్‌షా

తొమ్మిది పేజీల సుదీర్ఘ లేఖ

రాజకీయ విస్ఫోటనం! ఈసారి ఏకంగా రెండు పార్టీల అధినేతల మధ్యే! అగాధం అనంతమై.. పరస్పరం ప్రత్యర్థులై..ఆరోపణల అస్త్రాలతో యుద్ధానికి దిగిన సన్నివేశం ఇది! అమిత్ షా తొమ్మిది పేజీల లేఖ..అందులో ప్రశ్నలకు జవాబులున్నాయి. విమర్శలకు ఎదురుదాడులున్నాయి. నిధులపై నిగ్గుతీతలున్నాయి. యుద్ధానికి శంఖారావమూ ఉంది. చంద్రబాబు ఆమధ్య రాసిన లేఖకు ఇది ప్రత్యుత్తరం. కేంద్రంనుంచి అంతా సవ్యంగా ఉందన్నది దాని సారాంశం. పైగా సంకీర్ణంనుంచి ఏకపక్షంగా వైదొలిగారని ఓ పెద్ద అభాండం. దీనికి చంద్రబాబు అంతే రీతిలో ఎదురుదాడి..ఆ లేఖంతా తప్పుల తడక అని.. అబద్ధాల పుట్ట అని అసెంబ్లీ సాక్షిగా గర్జన. ఎవ్వరి వాదనా ఎవ్వరూ ఒప్పుకోలేని సంక్షోభ స్థితి. ఆంధ్రప్రదేశ్-కేంద్రం మధ్య ఉప్పు-నిప్పు..చంద్రబాబు-మోడీ మధ్య మరింత భగ్గు. కేంద్రాన్ని మరింతగా తూర్పారబట్టేందుకు చంద్రబాబు భావి వ్యూహం..రెండు రోజుల దీక్షకు ఆలోచన! చిలికి చిలికి గాలివానై..అది తుపానుగా మారి..తాజాగా సునామీ దిశగా పయనిస్తున్న సంకేతాలు!

అ లేఖ అభూత కల్పన

కట్టుకథలతో ఎదురుదాడి

మనోభావాలు దెబ్బతీయొద్దు

హోదా మరచి మాట్లాడొద్దు

మిత్రధర్మాన్ని దెబ్బతీశారు

ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం

వివరాలు 2లో...

3న ఢిల్లీకి కేసీఆర్



జాతీయ కూటమి ప్రకటన తర్వాత తొలిసారి హస్తినకు

పలు రాజకీయపక్షాల నేతలు, మేధావులతో సమావేశం

ఫ్రంట్ ఏర్పాటుపై చర్చోపచర్చలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పును బలంగా కోరుకుంటున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. ఏప్రిల్ 3న హస్తినలో అడుగుపెట్టబోతున్నారు. టిఆర్ఎస్ గెలుచుకునే మూడుస్థానాల్లో రెండింటిని బలహీనవర్గాలకు కేటాయించి ఆయా వర్గాల మన్ననలుపొందిన సిఎం.. రాజ్యసభసభ్యుల ప్రమాణస్వీకారం సందర్భంగా 3వ పేజీలో...

కొత్తగా 21 పురపాలికలు

నగర పంచాయతీలను మునిసిపాలిటీలుగా మార్చిన రాష్ట్రప్రభుత్వం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశవ్యాప్తంగా పట్టణీకరణ జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. శరవేగంగా అడుగులు వేస్తోంది. పట్టణాల్లో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలోపెట్టుకుని నగరపంచాయతీలను మునిసిపాలిటీలుగా పదోన్నతులు కల్పించింది. కొత్తగా 21మునిసిపాలిటీలుగా మారుస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త మునిసిపాలిటీలుగా ఏర్పాటైన వాటిల్లో బడంగ్‌పేట్, పెద్ద అంబర్‌పేట, నర్సింపేట, సత్తుపల్లి, మధిర, గజ్వేల్, వేములవాడ, కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం, హుజుర్‌నగర్, జమ్మికుంట, నాగర్‌కర్నూల్, పరకాల, హుస్నాబాద్, బాదేపల్లి, అచ్చంపేట, దేవరకొండ, కొల్లాపూర్, ఐజ, ఆందోల్-జోగిపేట, హుజురాబాద్‌లను నగర పంచాయతీలను పురపాలికలుగా మార్చింది. వీటి ఏర్పాటులో న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం ఇప్పటికే 2వ పేజీలో...

37 లక్షల ఎకరాలకు కాళేశ్వరం నీళ్లు



ఉదయ సముద్రం రెడీ

రెండు పంపుల డ్రై-రన్‌కు సన్నాహాలు

బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌లోకి నీరిచ్చేలా పనులు

ఖరీఫ్‌లోగా 40 చెరువుల ఆయకట్టుకు సాగునీరు

ప్రాజెక్టు పురోగతిపై మంత్రి హరీష్ రావు సమీక్ష

3

19 జిల్లాలకు లబ్ధి... 13 జిల్లాల్లో కొత్త ఆయకట్టు

వర్షాకాలంలోనే మిడ్‌మానేరుకు గోదావరి నీళ్లిస్తాం

కేసులేసి దొరికిన పగటిదొంగలు కాంగ్రెస్సోళ్లు

శాసనమండలిలో నీటిపారుదల మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్టు భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని 19 జిల్లాలకు లబ్ధి చేకూరనుందన్నారు. 13 జిల్లాల్లో కొత్త ఆయకట్టు సాగులోకి రానుంది స్పష్టం చేశారు. రూ. 80వేల కోట్లతో ప్రాజెక్టును పూర్తి చేయనున్నట్టు మంత్రి హరీష్ తెలిపారు. రానున్న వర్షాకాలంలోనే మిడ్‌మానేరుకు సాగునీటిని అందించనున్నట్టు చెప్పారు. శనివారం శాసనమండలిలో కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై స్వల్ప కాలిక చర్చ జరిగింది. చర్చలో బిజెపి సభ్యుడు ఎన్ రాంచందర్‌రావు, ఎంఐఎం సభ్యుడు జాఫ్రీతో పాటు అధికార పార్టీ సభ్యులు కర్నె ప్రభాకర్, భానుప్రసాదరావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, పురాణం సతీష్, ఫారూఖ్ హుస్సేన్ చర్చలో పాల్గొన్నారు. సభ్యులు చర్చలో పాల్గొన్న అనంతరం మంత్రి హరీష్ రావు ప్రాజెక్టు పనుల పురోగతిపై సుదీర్ఘంగా గంటన్నరపాటు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను శాసనమండలి సభ్యులు చైర్మన్ కె స్వామిగౌడ్ నేతృత్వంలో రెండు రోజులపాటు పరిశీలించి వచ్చారని మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించాలంటే నీటిని తెలంగాణ నుంచి ఆంధ్రకు తీసుకెళ్లడం కోసమే నిర్మించేవారని విమర్శించారు. అందుకే తెలంగాణలో ప్రాజెక్టులు కొత్తగా రాలేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టి పెట్టిందని తెలిపారు. 2007లో ప్రాణహిత చేవెళ్లను ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించారని అన్నారు. దానితో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. కానీ వాస్తవంగా తమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యత లేదని కేంద్ర జలవనరుల సంఘం చెప్పడంతో మేడిగడ్డ దగ్గర నీటిలభ్యత ఎక్కువగా ఉందని చెప్పడంతో అక్కడ బ్యారేజ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టును 3వ పేజీలో...



లాలూకు 14ఏళ్ల జైలు

రూ. 60 లక్షలు జరిమానా

దాణా స్కాం 4వ కేసులో

సీబీఐ న్యాయస్థానం తీర్పు

వివరాలు 11లో...



250 కోట్లు నొక్కేశారు!

నాథెళ్ల సంపత్ జ్యూయలరీ

తప్పుడు స్టేట్‌మెంట్లు

సెక్యూరిటీ ఆస్తి స్వాహా

సీబీఐకి ఎస్‌బీఐ ఫిర్యాదు

చెన్నయ్: నాథెళ్ల సంపత్ జ్యూవలరీ ప్రైవేట్ లిమిటెడ్(ఎన్ఎస్‌జెపిఎల్) పాల్పడిన రూ.250 కోట్ల మోసంపై సిబిఐకి ఫిర్యాదు చేసినట్టు భారతీయ స్టేట్ బ్యాంక్(ఎస్‌బిఐ) శుక్రవారం తెలిపింది. ఒక సహ వ్యవస్థ ఒప్పందంలో దాదాపు రూ.250 కోట్ల విలువైన రుణాలను ఎన్ఎస్‌జెపిఎల్‌కు ఎస్‌బిఐ మంజూరు చేసింది. కానీ సదరు కంపెనీ 2010 నుంచి ఆర్థికస్టేట్‌మెంట్లను తప్పుగా చూపించినందుకు, సెక్యూరిటీగా పెట్టిన ప్రాథమిక ఆస్తిని ఇతరత్రా వినియోగించుకున్నందుకు అది మోసపూరితమైన వ్యవహారానికి పాల్పడిందని 2017, డిసెంబర్ 22న బ్యాంక్ గుర్తించిందని ఎస్‌బిఐ తన ఫిర్యాదులో పేర్కొంది. నాథెళ్ల సంపత్ జ్యూవలరీ, ఎన్ఎస్‌సి జ్యూవలర్స్, నాథెళ్ల సంపత్తు చెట్టి(ఎన్ఎస్‌సి) అండ్ కో అనే మూడు భాగస్వామ్య కంపెనీల కలయికతో 2007, ఏప్రిల్ 3వ తేదీన ఎన్ఎస్‌జెపిఎల్ ఆవిర్భవించింది. వసూలు చేసిన నిధులతో ఒక గోల్డ్ చిట్‌ఫండ్ స్కీమ్ ప్రారంభించడంతో ఎన్ఎస్‌సి ఏడాదిగా వార్తల్లో 11వ పేజీలో...

తెలుగులో మాట్లాడితే జీతం కట్

కరీంనగర్ సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల కోఆర్డినేటర్ ఆదేశాలు

వివాదాస్పదం

2లో



బీరు ప్రియం

ధరల పెంపు ప్రతిపాదనలు • 18శాతం పెంపు

• సీఎంవోకు ఫైల్ • నేడో, రేపో నిర్ణయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో బీర్ ధరలను పెంచేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని సమాచారం. ఒకవైపు వేసవిలో తాగునీటి ఎద్దడి అనివార్యమవుతున్న తరుణంలో ఈ ప్రభావం బ్రూవరీలకు తప్పకపోవచ్చని తెలుస్తోంది. అయితే బీర్ ధరల పెంపునకు సుముఖంగా ఉన్న ప్రభుత్వం వారికి నీటి కేటాయింపులపై మాత్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా సమీక్షించలేదు. ఒక్కో బీర్ బాటిల్‌పై రూ.30 ధర పెంచేందుకు రేట్ కాంట్రాక్టు అండ్ నెగోషియేషన్స్ కమిటీ అనుమతించిన ఫైల్ తాజాగా సీఎంకు చేరింది. ప్రస్తుతం అమలవుతున్న బీర్ బేసిక్ ధరగా పిలిచే ఇష్యూ ప్రైస్‌ను 17నుంచి 18 శాతం 11వ పేజీలో...

తెలుగు తప్పనిసరి

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

అమ్మఒడి పలుకులు బడిపలుకులు కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో తెలుగు భాషను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కొద్ది పాటి చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి నిర్బంధ తెలుగు బోధన అమలులోకి వస్తుందని చర్చకు సమాధానంగా ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలియచేశారు. అమ్మ ఒడి పలుకులు - బడి పలుకులు కావాలనే ఉద్దేశంతోనే తెలుగు తప్పనిసరి అమలు బిల్లును తీసుకురావడం జరిగిందన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ, ఇతర భాషా పాఠశాలల్లో కూడా తెలుగును తప్పనిసరి అమలు చేయాలనే ఉద్దేశంతో బిల్లును ప్రతిపాదించడం జరిగిందన్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో మాతృ భాషను పాఠ్యాంశంగా చేర్చడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తెలుగు భాషాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. బిల్లుపై జరిగిన చర్చలో భాజపా పక్షం నాయకులు జి. కిషన్‌రెడ్డి, మజ్లీస్ సభ్యులు 2వ పేజీలో...

ఔరా..!





చామరాజనగర్ జిల్లాలో రాహుల్ జన ఆశీర్వాద యాత్ర

రాజ్యాంగంపై దాడికి కుట్ర

బీజేపీపై రాహుల్ ఘాటు విమర్శలు • మేం అధికారంలోకి వస్తే జీఎస్టీలో ఒకే శ్లాబ్ • కర్ణాటకలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

11

శ్రీరామనవమి సందర్భంగా లైఫ్‌లో | ప్రత్యేక కథనం

గీతాంజలి... సీతాంజలి





రాజ్యసభ విజేతలకు
అభినందనల వెల్లువ

• తెలంగాణ భవన్‌లో సంతోష్‌ను కలిసిన నేతలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రసమితి నుండి రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన జోగినిపల్లి సంతోష్‌కుమార్, బండప్రకాష్, బడుగుల లింగయ్యయాదవ్‌లను నాయకులు, కార్యకర్తలు శనివారం అభినందనల్లో ముంచెత్తారు. వివిధజిల్లాల నుండి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌లో సంతోష్‌ను కలిసి అభినందించారు. ఎంపీ బాల్కసుమన్, టిఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి పోచంపల్లి శ్రీనివాసరెడ్డిలు పుష్పగుచ్ఛాలు అందజేసి సంతోష్‌ను అభినందించగా, పలువురు నేతలు, కార్యకర్తలు స్వీట్లుపంచారు. టిఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, తెలంగాణభవన్ ఇన్‌ఛార్జి నాయిని రాజేశ్వరరావు, టిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లుశ్రీనివాసయాదవ్‌తో పాటు కరీంనగర్, నల్లగొండ, వరంగల్ తదితర జిల్లాల నుండి వచ్చిన నేతలు అభినందనల్లో ముంచెత్తారు. సంతోష్‌గెలుపుతో టిఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహం పెల్లుబుకుతోంది. బడుగుల లింగయ్యయాదవ్ నుండి నల్లగొండ జిల్లానుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు అసెంబ్లీ ఆవరణలో అభినందించారు. శాలు వాలు, పూలమాలలతో సత్కరించారు. బండప్రకాష్‌ను వరంగల్ నేతలు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సంఘం నేతలు శనివారం అభినందించారు. కాగా రాజ్యసభ విజేతలుగా నిలిచిన ముగ్గురు నేతలు సంతోష్‌కుమార్, బండ ప్రకాష్, బడుగుల లింగయ్యలు శనివారం మండలిచైర్మన్ స్వామిగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. రాజ్యసభ విజయంతో తెలంగాణ భవన్ వద్ద శనివారం కార్యకర్తల కోలాహం చోటుచేసుకుంది.



కేసీఆర్‌కు రుణపడి ఉంటా
రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పేదవర్గానికి చెందిన తనను రాజ్యసభకు పంపిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రుణపడి ఉంటానని రాజ్యసభసభ్యునిగా ఎన్నికైన బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆయన టిఆర్ ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ యాదవులకు సిఎం కెసిఆర్ చరిత్రలో ఎవరూ ఇవ్వనంత రాజకీయ ప్రాధాన్యమిచ్చారని, యాదవ సమాజం సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా అభినందిస్తోందన్నారు. బలహీనవర్గాలకు ఇంత ప్రాధాన్యమిచ్చిన ముఖ్యమంత్రులు గతంలో ఎవరూ లేరన్నారు.

తెలుగు మాట్లాడితే జీతం కట్

• రికార్డు అసిస్టెంట్ మొదలు ప్రతి ఉద్యోగి ఆంగ్లంలో మాట్లాడాల్సిందే
• విద్యార్థి తెలుగులో మాట్లాడితే ప్రిన్సిపల్‌కు శిక్ష • తెలుగులో మాట్లాడిన ఉద్యోగికి ఒక రోజు జీతం నిలిపివేసిన వైనం • ఆంగ్లంలో ఖచ్చితంగా మాట్లాడాలని మెమో జారీ చేసిన కరీంనగర్ సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల కో ఆర్డినేటర్ • వివాదాస్పదమవుతున్న ఆదేశాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మాతృభాష తెలుగు తప్పదని ఓవైపు ప్రభుత్వం శాసనసభలో చట్టం తీసుకువస్తుంటే మరోవైపు తెలుగులో మాట్లాడితే ఉద్యోగం ఊడిపోతుం దంటూ ఓ ఉన్నతాధికారి జారీ చేసిన ఆదేశాలు వివాదాస్పద మవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేస్తూ శనివారం రాష్ట్ర శాసనసభ ప్రవేశపెట్టిన చట్టం ఏకగ్రీవ ఆమోదం పొందింది. అయితే కరీంనగర్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ప్రాంతీయ కోఆర్డినేటర్ ఈనెల 23న ఒక మెమోను జారీచేశారు. విద్యాసంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగులు ఆంగ్లంలోనే మాట్లాడాలని ఒకవేళ తెలుగులో మాట్లాడినా, మాట్లాడేందుకు ప్రయత్నించినా వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తానని హెచ్చరించారు. ఆంగ్ల భాషను నేర్చుకోకపోతే తమ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్ళాలని కూడా ఆ అధికారి హెచ్చరించారు. ప్రాంతీయ కోఆర్డినేటర్ మొదలుకొని కిందిస్థాయిలో పనిచేసే రికార్డు అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్‌లోనే మాట్లాడాలని సదరు అధికారి ఆదేశించారు. ఈనెల 22వ తేదీన నిర్వహించిన విద్యాసంస్థల ప్రిన్సిపాళ్ళ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని గుర్తుచేశారు. జిల్లాలోని చింతల్‌కుంటలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ (బాలికలు)లో పనిచేస్తే ఓ ఉద్యోగి ఆంగ్లంలో కాకుండా తెలుగులో మాట్లాడినందుకు ఒకరోజు జీతాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్టు కూడా అధికారి జారీ చేసిన మెమోలో పేర్కొన్నారు. ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాళ్ళు, వైస్ ప్రిన్సిపాళ్ళు తమ తమ పాఠశాలలు, కళాశాలల్లో తరచూ తనిఖీలుచేసి తెలుగులో మాట్లాడే ఉద్యోగులను గుర్తించి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్ళు అందులో పనిచేసే ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిరోజూ విధిగా ఇంగ్లీష్‌లోనే మాట్లాడాలని కోరారు. ధారాళంగా ఆంగ్లంలో ప్రసంగించేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కూడా ఆదేశించారు. ఒకవేళ ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు చొరవ తీసుకుని విద్యార్థులచే ఆంగ్లంలోనే మాట్లాడించాలని ఒకవేళ అలా జరగని పక్షంల పూర్తి బాధ్యత వారిదేనని హెచ్చరించారు.

కొత్తగా 21 పురపాలికలు

(మొదటిపేజీ తరువాయి)

పలు రకాల జాగ్రత్తలు తీసుకుంది. పట్టణాల్లో ప్రస్తుతం 39శాతం జనాభా నివసిస్తుండగా కొత్త మునిసిపాలిటీల ఏర్పాటుతో భవిష్యత్తులో 45శాతం జనాభా పట్టణ ప్రాంతాల్లో నివసించే అవకాశ ముంటుందని ప్రభుత్వం భావిస్తోంది. తదను గుణంగా పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తూ....పక్కా ప్రణాళికలను అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మరోవైపు రాష్ట్రంలో 15వేల జనాభా దాటిన గ్రామ పం చాయతీలను నగర పంచాయతీలుగా మార్చే ప్రక్రి య కూడా శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా

జీహెచ్ఎంసీ పరిసర ప్రాంతాల్లోని పలు నగర పంచాయతీలను మహానగర పాలక సంస్థలో విలీనం చేయాలని మొదట రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగా మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గ్రేటర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కొద్దిరోజుల క్రితం ఒక సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు నగర పంచాయతీలను జీహెచ్ఎంసీలో కలుపవద్దంటూ విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తే ప్రజల నుంచి పెద్దఎత్తున ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యే అవకాశమున్న నేపథ్యంలో వాటిని కొత్త మునిసిపాలిటీలుగా మార్చాలని సూచించారు. శివార ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులంతా ముక్తకంఠంతో చెప్పడంతో ప్రభుత్వం కూడా ఆ దిశగానే చర్యలు తీసుకుంది. ఫలితంగా కొత్తగా 21 మునిసిపాలిటీలను ఏర్పాటు చేసింది.

అయితే జీహెచ్ఎంసీ శివారు ప్రాంతాల్లో కేవలం బడంగ్‌పేట, పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీలను మాత్రమే మునిసిపాలిటీలుగా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మరి మిగిలిన నగర పంచాయతీల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ప్రస్తుతం శివారులో నాగారం, రాంపల్లి, కీసర, చెంగిచెర్ల, ఘట్‌కేసర్ వంటిపంచాయతీలు ఉన్నాయి. వాటిని కూడా మునిసిపాలిటీలుగా మారుస్తారని అంతా భావించినప్పటికీ....రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటి విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీతో కలుపుకుని రాష్ట్రంలో కార్పొరేషన్లు, మునిసిపాలిటీల సంఖ్య 73 ఉండగా, కొత్తగా ఏర్పాటు చేసిన 21తో కలుపుకునిమొత్తం పురపాలికల సంఖ్య 94కు చేరింది. కొత్తగా ఏర్పాటు అయిన మునిసిపాలిటీల పరిధిలో ఇక శరవేగంగా అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్ సమావేశంలో మునిసిపల్ శాఖకు పెద్దఎత్తున నిధులను కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో నిన్నా, మొన్నటి వరకు నిధులు లేక అల్లాడిన నగర పంచాయతీలు నేడు మునిసిపాలిటీలుగా మారడంతో ఆ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగనున్నాయని తెలుస్తోంది.



తెలుగు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

జాఫర్ హుస్సేన్, తెదేపా సభ్యులు ఆర్. కృష్ణయ్య, సీపీఎం సభ్యులు సున్నం రాజయ్య మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. తెలుగు బోధకుల సమస్య ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలుగు భాష అమలును శాసనసభ నుండి ప్రారంభించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో వెలువరించాలని, ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా తెలుగులోనే జరగాలని సభ్యులు కోరారు. ఇతర భాషల పాఠశాలల్లో తెలుగులో ఉత్తీర్ణత మార్కులు 20గా నిర్ణయించాలని కోరారు. తొలి దశలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు, ఇతర భాషా పాఠశాలల్లో ఒకటవ తరగతిలో తెలుగు భాషను ప్రవేశపెడుతున్నామని, ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి తెలుగును ప్రవేశపెట్టడం జరుగుతుందని ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలుగులో ఉత్తీర్ణతకు 20 మార్కులను ప్రామాణికంగా తీసుకుంటున్నామని తెలిపారు. సాహిత్య అకాడమీ, తెలుగు విశ్వవిద్యా లయాలు పాఠ్యాంశాలను ఖరారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరవ తరగతితో ప్రవేశపెట్టే భాష చాల సులభంగా ఉంటుందని వివరించారు. తెలుగు భాషకు పూర్వవైభం తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణలో చదివే ప్రతి విద్యార్థికి తెలుగు భాష తప్పనిసరిగా రావాలనే ఉద్దేశంతో సరళతరంగా నేర్చుకొనేందుకు చర్యలు తీసుకుంటున్నామని కడియం శ్రీహరి తెలిపారు. ఇతర భాషలతో పాటుగా ప్రతి పాఠశాలలో తెలుగు బోధించే విధంగా చర్యలు తీసుకుంటామని, అమలును పర్యవేక్షించడం జరుగుతుందని, తెలుగు బోధకుల కొరత ఏర్పడని విధంగా కార్యాచరణ రూపొందించుకుంటామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.

చంద్రబాబుకు మమత అభినందనలు

అమరావతి, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి చంద్రబాబును పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అభినందించారు. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాకు దీటైన జవాబిచ్చారని చంద్రబాబుపై ప్రశంసలు గుప్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆమె శనివారం ట్విట్టర్ ద్వారా స్పందించారు. అమిత్‌షా లాంటి నాయకులు చాలా మంది అసత్యాలను ప్రచారం చేస్తున్నారని, వారికిది పరిపాటిగా మారిందని విమర్శంచారు. రాష్ట్రాలకు వారేదో చేస్తున్నట్లు కల్పితాలు సృష్టిస్తున్నారని కేంద్రం తీరును తప్పుపట్టారు. రాష్ట్రాల నుంచి వసూలు చేసిన పన్నులనే తిరిగి ఇస్తున్నారు తప్ప. ఇందులో బీజేపీ ప్రభుత్వం గొప్పేమీ లేదని ట్విట్టర్‌లో మమతాబెనర్జీ పేర్కొన్నారు.


స్కేట్‌బోర్డుకు మోటారు
సరికొత్త స్కేటో క్రాస్

• కుర్రకారు స్టార్టప్ ఘనత
• మైసూరు యువకుడి మానస పుత్రిక
• ఆగస్టులో మార్కెట్లోకి..

బెంగళూరు: వంపులు తిరగడంలో స్కేట్ బోర్డు, వేగంలో మోటారు సైకిలు కలగలిపితే స్కేట్ బైక్. పేరు స్కేటోక్రాస్. మోటారు క్రీడల పట్ల ఉత్సాహం ప్రదర్శించే వారి కల నిజం చేసిన భారతదేశపు మొట్టమొదటి మోటారు స్కేట్ బైక్. స్కేటోక్రాస్ రూపకర్త మైసూరుకు చెందిన 26 ఏళ్ళ ఎం.వై.రతీష్. కాలేజీ రోజుల్లో మొలకెత్తిన చిన్న ఆలోచన రతీష్‌ను 2016, జూన్ 23న వివర్ట్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఒక స్టార్టప్‌కు ఓనర్‌ను చేసింది. వినూత్నమైన ఆలోచన నుంచి పుట్టుకొచ్చిన స్కేటోక్రాస్ ఆగస్టులో మార్కెట్‌లోకి అడుగుపెడుతుంది. ధర దాదాపు రూ.1.3 లక్షలు. బరువు 32 కేజీలు. స్కేటోక్రాస్ సామర్థ్యం గంటకు 60 కి.మీ.లు చేరుకోవడం. ఎలాంటి వైర్లు లేకుండా బ్రేకులను నియంత్రిం చవచ్చు.

వాహనాల రూపు రేఖలు మార్చడం, వాటికి మెరుగులు దిద్దటమంటే రతీష్‌కు ప్రాణం. ఎవ్వరికి సాధ్యం కానిది తయారు చేయడమంటే అతడికి ఎంతో ఇష్టం. అదే వివర్ట్ ఆరంభానికి మార్గం చూపింది. రతీష్ మాటల్లో చెప్పా లంటే వివర్ట్ అంటే ఆవిష్కారం. స్కేటోక్రాస్ పేటెంటెడ్ టెక్నాలజీని సంతరిం చుకుంది. బెంగుళూరుకు చెందిన ఎంఎస్ఎంఇ సిఇఇ ఐఐఎస్‌సి ప్రాజెక్టు స్కేటోక్రాస్‌కు ఆమోదం తెలిపింది. ఒక ఆలోచనకు రూపం కల్పించడం ఉత్సా హంతో కూడుకున్న సవాల్ లాంటిదని రతీష్ అన్నారు. వినోదభరితమైన మోటారు క్రీడల రంగంలో భారత్ నామమాత్రపు పురోగతిని మాత్రమే సాధిస్తున్నదని అన్నారు.

దేశ జనాభాలో దాదాపు 20 శాతం మోటారుక్రీడలు పట్ల ఎంతో ఉత్సాహం కనబరు స్తున్నారని రతీష్ చెప్పారు. సరిగ్గా ఆ కారణంతోనే తాము వినోదభరితమైన మోటారు క్రీడల రంగంలో భారత్‌ను ప్రపంచ పటంపై ఉంచాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. రతీష్ స్టార్టప్ బృందం దేశ, విదేశాల్లో అనేక పురస్కారాలను గెలుచుకుంది.



చాలా ఇచ్చాం

• రాజకీయాల కోసమే ఎన్‌డీయే నుంచి బయటకు
• చంద్రబాబుకు అమిత్ షా 9 పేజీల లేఖాస్త్రం
• ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న బీజేపీ చీఫ్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తాము అంకితభావంతో కృషి చేస్తున్నామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పేర్కొన్నారు. విభజన చట్టంలోని హామీలు అమలు పర్చలేదన్న ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఏపీ ప్రజలకు నిజమైన, నమ్మకమైన మిత్రుడు బీజేపీయేనని స్పష్టం చేశారు. ఈ మేరకు అమిత్‌షా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొమ్మిది పేజీల లేఖ రాశారు. ఎన్డీఏ నుంచి వీడిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాసిన లేఖకు అమిత్ షా సమాధానమిచ్చారు. హ్యాపీ ఉగాది అంటూ లేఖ ప్రారం భించిన ఆయన, రాజకీయ కారణాల వల్లే చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకెళ్లారని అభిప్రాయపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చంద్రబాబు ఏక పక్షంగా ఎన్డీఏ నుంచి బయటకువెళ్లాలని నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని లేఖలో అన్నారు. సమా ఖ్య స్ఫూర్తితో అన్ని రాష్ట్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఫైనాన్స్ కమిషన్ నిధులను 42శాతానికి పెంచామని దీని ద్వారా రెండు లక్షల కోట్ల అదనపు నిధులు రాష్ట్రాలకు అందుతున్నాయన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీకి ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించామని తెలిపారు.

మొత్తం ఎనిమిది ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ఐదింటి పని ప్రారంభ మైందన్నారు. కాకినాడలో హెచ్‌పీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ అయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్, 800కిమీ విశాఖ - చెన్నై పారిశ్రామి క కారిడార్, విశాఖపట్నం, విజయ వాడ, తిరుపతి విమానాశ్రా యాలను ఆధునీకరించామని తెలిపారు. అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ వేకు మొదట్లో ఉచితంగా భూమి ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభు త్వం ఇప్పుడు 50శాతం వ్యయాన్ని భరించాలనడం అర్థమేం టన్నారు. 24 వేల కోట్లతో అమరావతి - అనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు, రాష్ట్రప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. 180 కిలోమీటర్ల మేర అమరావతి చుట్టూ రింగ్ రోడ్ కోసం 19,700కోట్ల ఖర్చు చేయ నున్నామన్నారు.


విజయవాడ - గుంటూరు వయా అమరావతి కొత్త రైల్వే లైన్ కోసం 2,680 కోట్ల వ్యయం చేయనున్నారు. 340 కోట్లతో నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్, 3,631 కోట్లతో గుంతకల్లు - గుంటూరు లైన్ డబ్లింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. దుగరాజపట్నం పోర్టు, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రైల్వేజోన్ ఇంకా పరిశీలనలో ఉందని, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రత్యేక హోదా అంశంపై రాజకీయ పార్టీలు ప్రజలను రెచ్చగొడుతున్నాయి. సెంటిమెంట్ ను రగిలిస్తున్నాయి. 14వ ఆర్థిక సంఘం ఏపీకి 22,113 కోట్ల రెవెన్యూ లోటు ఉందని తేల్చింది. ఈశాన్య రాష్ట్రాలతో పాటుగా ఏపీకి అయిదేళ్ల పాటు రెవెన్యూ గ్రాంట్ ఇస్తున్నాం. 14వ ఆర్థిక సంఘం కాలపరిమితిలో రాష్ట్రానికి వివిధ పద్దుల కింద 2,44,271 కోట్ల రూపాయలు ఇస్తున్నాం. కేంద్ర పన్నుల్లో వాటాగా 1,70,686 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 36,225 కోట్లు, రెవెన్యూ లోటు కింద 22,113 కోట్లు, స్థానిక సంస్థల గ్రాంట్లు 12,290కోట్లు, రాష్ట్ర విపత్తు నిధి కింద 2,957 కోట్లు రూపాయలు ఇవ్వనున్నాం. 17,236 కోట్ల విలువైన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ నిధులను తీసుకునేందుకు చర్యలు తీసుకోవడంలో విఫల మయ్యారు. నాబార్డు నుంచి ఎస్పీవీ ద్వారా నిధులు తీసుకు కోవాలన్న సూచనకు ఎందుకు స్పందించలేదు. 16వేల కోట్ల రెవెన్యూ లోటులో వాస్తవం లేదు. అందులో రుణమాఫీ, పెన్షన్లు కలిసి ఉన్నాయి.

ఏడు జిల్లాలకు ఇచ్చిన రాయితీలను ఎందుకు ఉపయోగించు కోలేకపోయారు?. వెనుకబడిన జిల్లాలకు అందజేసిన 1,050కోట్ల రూపాయలలో 12శాతం మాత్రమే వాడుకుని 88 శాతం ఎందుకు ఉపయోగించలేకపోయారు.2014-19 సంవత్సరంలో రైల్వే బడ్జెట్ కింద 14,151 కోట్లు విడుదల అవుతున్నాయి. నూతన రాజధాని నిర్మాణానికి 2,500 కోట్లు ఇచ్చాం. ఇందులో 1000 కోట్లు హౌసింగ్, పట్టణాభివృద్ధి, రాజధాని అభివృద్ధికోసం విడుదల చేశాం. వీటిని కూడా ఉపయోగించు కోలేకపోయారు. పోలవరం ప్రాజెక్ట్ వ్యయం 2010-11 అంచనాలు 16,010 కోట్లు మాత్రమే. దీనికి నూటికి నూరుశాతం కేంద్రమే ఈ నిధులిస్తుంది. ఇప్పటికే 5,364 కోట్లు విడుదల చేశాం. అలాగే ప్రత్యేక సహాయ ప్యాకేజీ కింద రాష్ట్రంలో మూడు లక్షల కోట్ల విలువైన మౌలిక వసతులు, పారిశ్రామిక ప్రాజెక్టులు ప్రారంభిస్తాం. రహదారులు, రోడ్లకు లక్ష కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ విస్తరణకు 38500 కోట్లు, హెచ్‌పిసిఎల్, గెయిల్, ఓఎన్‌జిఇలో 1.4లక్షలపెట్టుబడులు, ఉదయ్ డిస్కమ్ కింద 4,400 కోట్లు, సోలార్ ప్రాజెక్టులకు 24వేల కోట్లు ఇస్తున్నాము.

వివిధ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి వినియోగవివరాలు రాలేదు. ఇది తీవ్ర పొరపాటు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఇచ్చిన నిధులలో కేవలం 12శాతం మాత్రమే యూసీలు కేంద్రానికి ఇచ్చారు. రాజధానికి సంబంధించిన వెయ్యికోట్ల నిధులలో కేవలం 8శాతానికి మాత్రమే యూసీలు అందాయి.ప్రతి పైసా జవాబుదారీగా ఉండాలి. ఖర్చు వివరాలు కేంద్రానికి సమర్పించాల్సిన అవసరం లేదనడం పరిపాలన లోపానికి, అవకాశావాదానికి నిదర్శనం. టీడీపీ ఎన్‌డీఏ నుంచి వెళ్లిపోయినా అంకితభావంతో ఏపీ అభివృద్ధికి బీజేపీ పభుత్వం కృషి చేస్తుంది.

పచ్చి అబద్ధం



• అమిత్‌షా లేఖ అభూత కల్పన • హోదా మరిచి మాట్లాడటం దుర్మార్గం
• ఫెడరలిజం గురించి మీరా మాట్లాడేది? • ఇలాగైతే చరిత్ర హీనులవుతారు
• శాసన సభలో ఏపీ సీఎం చంద్రబాబు చండ్ర నిప్పులు

అమరావతి, ఆంధ్రప్రభ : ఓ పార్టీ జాతీయ అధ్యక్షుడై ఉండి అమిత్‌షా రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా లేఖతో ఎదురుదాడికి దిగడం దారుణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమిత్ షా రాసిన లేఖపై ఆయన శనివారం అసెంబ్లీలో రెండుగంటలకు పైగా సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అమిత్‌షా రాసిన 9 పేజీల లేఖలోని అంశాల వారీగా ప్రస్తావిస్తూ, అమిత్‌షాను, బీజేపీ పెద్దలను గట్టిగా నిలదీశారు. అమిత్ షా లేఖ ఒక అభూతకల్పన. ఒకవైపు పార్లమెంట్‌లో ప్రత్యేక హోదా కోసం అలుపెరగని విధంగా పోరాడుతుంటే అవేవి పట్టించుకోకుండా, కనీసం హామీలపై ఎటువంటి సమీక్ష కూడా చేయకుండా రాష్ట్రప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, తప్పుల తడకలుగా ఉన్న లేఖతో రాష్ట్ర ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నారు. విభజన చట్టాన్ని అమలు చేయకుండా నీచ రాజకీయాలు చేస్తున్నారు. లేఖలో కట్టుకథలు, అవాస్తవాలు పేర్కొన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతారహితంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. అబద్ధాలతో ఎవర్ని ఎంతకాలం మోసం చేస్తారు?. జనంలోకి ఎటువంటి సంకేతాలను పంపిస్తున్నారు. ప్రత్యేక హోదా అంశంతో పాటు రాజ్యసభలో చేసిన హామిలన్నీ ఆ పార్టీకి తెలిసే నాటకమాడుతున్నది. మిగతా రాష్ట్రాలతో సమానంగా ప్రత్యేక హోదా బెనిఫిట్స్ ఇస్తానంటేనే అంగీకరించాం. విభజన హామీలు కోసం 29 సార్లు ఢిల్లీ చుట్టూ తిరిగాను, ప్రధానిని, మంత్రులను కలిసి,వేడుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది, చివరికి మోసం చేశారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఇటువంటి కుట్రలను ఇంతవరకు చూడలెదు. మా పోరాటాన్ని కేంద్రం రాష్ట్ర ప్రజల చేతగానితనంగా భావిస్తున్నది. అరకొర నిధులు ఇచ్చి,ఏదో గొప్పగా చేశామంటే కుదరదు. దీన్ని బట్టి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇంకా 10 ఏళ్లకు పైగానే పడుతుంది. ఎవరెన్ని విధాలా మాట్లాడినా ప్రత్యేక హోదా కోసం రాజీలేని విప్లవాత్మకంగా వీరోచితంగా పోరాడతాం. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే సహించేదిలేదు. రాష్ట్రం కోసం ,ప్రజల కోసం టీడీపీ ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం. నాడు ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింజేశాం. ఆయనిచ్చిన స్ఫూర్తితో మరింత ముం దుకు పోతాం. తాను రాసిన లేఖను వక్రీకరించారు. పైగా మారు మనసు పొందకుండా .. సమీక్షించుకోకుండా ఏకపక్షంగా మాట్లాడడం ఎంతవరకు సబబు. నాడు రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ ఆ తర్వాత ఎన్నికల్లో అడ్రస్ లేకుండా పోయింది. రానున్న రోజుల్లో బీజేపీకి ఇదే పరిస్థితి రావొచ్చు. రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే బాధతో, ఆవేదనతో మాట్లాడు తున్నాం. కో ఆపరేటివ్ ఫెడరలిజం గురించి వారు మాట్లాడం విడ్డూరంగా ఉంది. వాటిని గాలి కొదిలేసి ప్రవర్తిస్తున్న వారు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడడం దారుణం.

రాష్ట్రం పన్నుల రూపంలో కట్టిన డబ్బునే మాకు ఇస్తున్నారు. కొత్తగా రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదు. ఇదేనా వారు చెప్పే ఫెడరలిజం?. దీని గురించి మాట్లాడే అర్హత ఆ పార్టీ నేతలకు లేదు. ఇవ్వాల్సినవి ఇవ్వకుండా పైగా తప్పుడు లేఖలతో ఎదురుదాడులకు దిగుతారా? అని ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్‌లో చరిత్ర హీనులుగా మిగిలిపోతారు అనిహెచ్చరించారు.

ప్రజలే హైకమాండ్

ప్రజలే నాకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. వేరే రాష్ట్రాలకు హోదా ప్రత్యేక రాయితీలు ఇస్తున్న కేంద్రం తమపై అసత్యాలతో ఎదురుదాడి చేసి,5 కోట్ల రాష్ట్ర ప్రజల్ని మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. మీరేమి నాకు హైకమాండ్ కాదు..నాకు నా రాష్ట్రప్రజలే హైకమాండ్ అని స్పష్టంచేశారు. ఎన్టీ ఆర్ ఇచ్చిన ఆత్మగౌరవ స్ఫూర్తితో తిరుగులేని విధంగా కేంద్రంపై చివరకంటూ పోరాడతామని అన్నారు. మీరు ఎంతగా రెచ్చగొడతారో అదే స్థాయిలో మరింత ఆత్మ విశ్వాసంతో పోరాతామన్నారు. జపాన్ తరహా ఉద్యమాన్ని నిర్వహిస్తామని అన్నారు. తాము చేసిన అన్ని పనులకు సంబంధించిన యూసీలన్నీ పంపించామని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను వేరే వాటికి మళ్లించామని చేసిన తప్పుడు ఆరోపణల్లో నిజం లేదన్నారు. ఆ అవసరం తమకు లేదన్నారు.లేనిపోని అవినీతిని అంటగడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఇపిపి,కేంద్ర ఇండస్ట్రీ ఇన్సెంటివ్‌లు ఇవ్వకుండా ఇబ్బందిపెట్టడం వల్ల పరిశ్రమలు రాకుండా పోతున్నాయన్నారు. తాము 90:10 పద్ధతిలో కేంద్రం ఇండస్ట్రీ ఇన్సెంటీవ్‌లు అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. 11,598 యూసీలు పూర్తి చేశామన్నారు.రూ. 3,979 కోట్లకు కేవలం 355 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. ఇటీవల రూ.350 కోట్లు ఇచ్చినట్లే ఇచ్చి, తిరిగి తీసేసుకున్నారని అన్నారు.మీ దగ్గర ఇన్ని తప్పులు ఉంచుకుని,నన్నే తప్పు బడతారా ? ఇదేం రాజకీయం అంటూ నిలదీశారు.

ఉమ్మడిగా రాజీనామాలు చేద్దాం

• తెదేపాకు వైకాపా ప్రతిపాదన

హైదరాబాద్,ఆంధప్రభ: ఏపీకి ప్రత్యేక హోదా సాధించుకునేందుకు ఎంపీలంతా మూకుమ్మడిగా రాజీనామా చేద్దాం కలిసిరా బాబు అంటూ వైకాపా ఎంపి వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి టీడీపి అధ్యక్షుడు చంద్ర బాబుని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యా లయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఏతో కలిసి ఉన్న నాలుగేళ్లలో చంద్ర బాబు ఏనాడు ప్రత్యేక హోదా అడగలేదన్నారు. ఇప్పుడు పోరాటాలు చేస్తున్నట్టు డ్రామాలాడుతున్నారని అన్నారు. బయటికి మాత్రం బీజేపీ నేతలతో , కేంద్ర మంత్రులతో కలవద్దని చెబుతూనే లోలోపల సుజనాచౌదరి, ఇతర ఎంపీలు కేంద్ర మంత్రులతో కలిసి లాలూచీ రాజకీయాలు చేస్తున్నా రన్నారు. మంగళవారం ప్రారంభమయ్యే సభలో కూడా అవిశ్వాస తీర్మానం ఇచ్చామన్నారు. హోదా విష యంలో ఎవరు అవిశ్వాసం పెట్టినా మద్దతు ఇస్తామ న్నారు. సోమవారం పార్టీ పార్లమెంటరీ సమావేశాన్ని సత్తెనపల్లివద్ద నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీలమంతా జగన్‌తో సమావేశమవుతామన్నారు. నాలుగేళ్లతరువాత అయినా చంద్రబాబుకు ప్రత్యేక హోదాపై పోరాటం చేయాలని గుర్తుకు రావటం మంచిదే అన్నారు అయితే పోరాటం పేరుతో జపాన్ , సింగపూర్ పేర్లు చెప్పి ఉద్య మాన్ని అణచివేసేందుకు కుట్రలు పన్నుతున్నా రన్నారు. నాలుగేళ్లలో ఎన్డీఏలో ఉండి ఏపీకి చంద్రబాబు ఏం సాధించలేదన్నారు. ప్రత్యేక హోదాకోసం జగన్ నాయకత్వంలో తమ పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతూ వస్తోం దన్నారు. తమపార్టీ నుంచి ఐదుగురం ఎంపీలమే ఉన్నప్ప టికీ ఐదుకోట్ల ప్రజల గొంతు వినిపించే శక్తిమేరకు పోరాడు తున్నామన్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని ఇప్పటికే అన్ని పార్టీల మద్దతు కోరామన్నారు. టీడీపీ మాత్రం మాటలు మారుస్తూ , డ్రామాలు ఆడుతూ వస్తోందన్నారు. రాజకీయ కారణాల కోసమే ఎన్‌డీఏ నుంచి టీడీపీ బయటకు వెళ్లిందన్న బీజేపి అధ్యక్షుడు అమిత్‌షా లేఖకు చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు.

కేంద్రంపై సమరభేరి!

• అమరావతిలో దీక్షకు చంద్రబాబు సన్నాహం
• జిల్లా కేంద్రాల్లో మంత్రులు.. నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు
• అసెంబ్లీ సమావేశాల తర్వాత కార్యాచరణ
• అమిత్‌షా లేఖతో గరం గరం.. కేంద్రంపై ఒత్తిడికి వ్యూహం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రత్యేకహోదాతో పాటు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరస నగా నిరసన దీక్షను చేపట్టాలన్న ఆలోచనతో తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నిరసన దీక్ష 48 గంటల నుంచి 72 గంటల పాటు కొనసాగే అవకాశాలు ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సీఎం హోదాలో చంద్రబాబు అమరావతి కేంద్రంగా ఈ దీక్షలో కూర్చోవాలని మంత్రులు వారి జిల్లాలకు చెందిన కేంద్రాలలో, ఎమ్మె ల్యేలు, ఎంపీలు వారి వారి నియోజకవర్గాల కేంద్రాల్లో బైఠాయించి నిరసన తెలపనున్నట్లు తెలుస్తోంది. శాసనసభ సమావేశాలు ముగి శాక పార్టీ విస్తృత స్థాయి సమావేశం, పొలిట్‌బ్యూరో, శాసనసభ, పార్ల మెంటరీ పార్టీ సమావేశం నిర్వహించి దీక్ష చేపట్టే తేదీలను ఖరారు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చామని మిగిలిన హామీలను దశల వారీగా తీరుస్తామని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా చెప్పిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబుకు సుదీర్ఘ లేఖను రాసి పంపించారు. దీనిపై చంద్రబాబు కేంద్ర ప్రభు త్వంపై, అమిత్ షాపై అగ్గిమీద గుగ్గిలమయ్యారు. శాసనసభ వేదికగా నిప్పులు చెరిగారు. భారతీయ జనతా పార్టీకన్నా కాంగ్రెస్ పార్టీ ఎంతో నయమని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ విడదీసినా ప్రత్యేక హోదా విషయంలో కట్టుబడి ఉన్నామన్న సంకేతాలిచ్చిందని చంద్రబాబు చెప్పారు. కేంద్రంలో తమ కూటమి అధికారంలోకి వస్తే తొలి సంతకం ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తూ సిద్ధంచేసిన ఫైలుపై ఆమోదముద్ర వేస్తానని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, యువనేత రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్‌డిఎకు రాం..రాం చెప్పిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రజల మద్దతు కూడగట్టుకోవాలన్న ధ్యేయంతో నిరసన దీక్షకు దిగాలన్న నిర్ణయానికి వచ్చినట్టు ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. ఇందుకు సంబంధించిన ఆయన ఇప్పటికే పార్టీలో, బయట అభిప్రాయాలను సేకరించినట్టు చెబుతున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలు వచ్చే బుధ లేదా గురువారంతో ముగియనున్నాయి. ఆ తర్వాత వరుసగా మూడు రోజులపాటు సెలవులు వస్తుండడంతో ఆ రోజుల్లో ఈ దీక్ష చేపట్టాలా లేక ఆ తర్వాత దీక్షకు కూర్చోవాలా అనే అంశంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. ఎన్‌డిఎ నుంచి వైదొలగడం, మంత్రివర్గం నుంచి తమ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులతో రాజీనామా చేయించిన తర్వాత రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై చంద్రబాబు నిఘా వర్గాల ద్వారా సర్వే చేయించినట్టు చెబుతున్నారు. ఈ సర్వేలో సానుకూల ఫలితాలు వచ్చాయని కేంద్రం నుంచి వైదొలుగుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఎక్కువ మంది ప్రజలు సమర్థించడంతో పాటు చంద్రబాబుది సాహసోపేతమైన చర్యగా అభివర్ణించినట్టు తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పటికీ తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు చెప్పడంలో నిరసన తెలపడంలో ఎటువంటి తప్పు లేదని ఇలాచేస్తే జాతీయ స్థాయిలో కూడా చర్చ జరిగే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయ పడుతున్నారు. ఈ మేరకు కరపత్రాలు, గోడపత్రికలు ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని కూడా తెదేపా ప్రతిపాదించింది.

సమగ్రాభివృద్ధి దిశగా వేములవాడ

- టెంపుల్ టౌన్ భావన కలిగేలా చర్యలు
- ముఖ్యమంత్రి పరిశీలనలో ఆలయ డిజైన్లు
- వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ సంస్థ సమీక్షలో కేటీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని ప్రముఖ దైవ క్షేత్రం వేములవాడ పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. శనివారం అసెంబ్లీలో వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ సంస్థ సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా పట్టణాభివృద్ధిని సమగ్రంగా చేసేందుకు ఒక విజన్‌తో ముందుకు పోవాలని అధికారులను ఆదేశించారు. అథారిటీల పరిధిలోకి పట్టణ పరిసర ప్రాంతాలను ముంపు గ్రామాలకు తీసుకుని వచ్చి...వాటన్నింటిని వేములవాడ పట్టణ అభివృద్ధితో అనుసంధానం చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ 5,10,25 సంవత్సరాలకు అందుకోవాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. రాబోయే సంవత్సరాల్లో జరగాల్సిన అభివృద్ధికి, జనాభాకు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. దేవాలయ డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలిస్తారన్నారు. పట్టణంలో చేపట్టే సివిల్ వర్క్స్‌లో పోచంపల్లి-చాళుక్య శిల్ప కళ ఉట్టిపడేలా చూడాలన్నారు. వేములవాడను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని, మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడంలో భవిష్యత్తు అవసరాలను పరిశీలించాలని సంబంధిత అధికారులను మంత్రి కేటీఆర్ ఆదేశించారు. పట్టణంలో ప్రవేశించగానే ఒక టెంపుల్ టౌన్‌కు వచ్చామనే భావన కలిగేలా సర్వాంగ సుందరంగా తీర్చి దిద్ది అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. పట్టణంలో విస్తరించనున్న రోడ్లతోపాటు, పట్టణంలో గ్రీనరీ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గుడి చెరువులోకి మురికి నీరు రాకుండా ఒక నాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీపీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న బస్టాండ్ నుంచి దేవాలయం వరకు కేబుల్ కార్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలన్నారు. పట్టణంలో భక్తుల సౌకర్యార్థం ఉచితంగా బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. విటిడిఏ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే వేములవాడలో పర్యటించి అక్కడి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక నిధులతో పట్టణంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్థానిక శాసనసభ్యుడు చెన్నమనేని రమేష్ ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్‌లో ఉదయ సముద్రం రెడీ

- రెండు పంపుల డ్రైరన్‌కు నిర్ణయం
- పూర్తికావొచ్చిన స్విచ్‌యార్డు
- ఖరీఫ్‌లోగా 40 చెరువుల ఆయకట్టుకు సాగునీరు
- ప్రాజెక్టు పురోగతిపై మంత్రి హరీశ్ సమీక్ష



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉదయసముద్రం ప్రాజెక్టు నిర్మాణం తుదిదశకు చేరింది. ఏప్రిల్ 5న ఒకటి, ఏప్రిల్ 25న మరొక పంపు డ్రైరన్‌కు మంత్రి హరీష్‌రావు సమక్షంలో శనివారం నీటిపారుదల శాఖ నిర్ణయం తీసుకుంది. శాసనమండలి మంత్రుల ఛాంబర్‌లో ఉదయసముద్రం ప్రాజెక్టుపై శనివారం సాయంత్రం హరీష్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానున్నది. బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌లోకి నీరుపడేవిధంగా మే చివరికల్లా అన్ని పనులు పూర్తిచేయాలని మంత్రి కోరారు. బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్ డెలివరీ సిస్టర్న్ పనులు పూర్తయ్యాయి. 3.665కిమీ పొడవున్న కాలువకట్ట పనుల్లో మిగిలిన పనులు రెండుమాసాల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. 6.9కిమీ అప్రోచ్‌కెనాల్ పూర్తయింది. రివిట్‌మెంట్ పనులు పూర్తికానున్నాయి. 10.625కిమీ టన్నెల్ పనుల్లో 222మీటర్లు మినహా టన్నెల్ పనులు పూర్తయ్యాయి. లూజ్‌రాక్ వల్ల పనులు నత్తనడకన జరుగుతున్నాయని ఏజెన్సీ ప్రతినిధులు చెప్పగా, మే చివరికల్లా టన్నెల్ పనులు పూర్తిచేయాలని హరీష్ ఆదేశించారు. ఆ లోగా పంప్‌హౌజ్ పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. బ్రాహ్మణవెల్లెంల నుండి ఖరీఫ్‌లోగా దాదాపు 40చెరువులను నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని మంత్రి హరీష్ అధికారులను ఆదేశించారు. నల్లగొండ, నకిరేకల్, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందనుండగా, రామన్నపేట, శాలిగౌరారం, నకిరేకల్ మండలాల్లోని 107ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందనుంది. ఉదయసముద్రం ప్రాజెక్టులో 92మీటర్ల లోతున సర్జ్‌పూల్ నిర్మాణం తుదిదశలో ఉంది. లెఫ్ట్‌మెయిన్ కెనాల్ కింద మొదటి డిస్ట్రిబ్యూటరీ ద్వారా 40చెరువులను నింపడానికి ఫీడర్ ఛానళ్ళపనులను కూడా ఏకకాలంలో పూర్తిచేయాలని ఇరిగేషన్ మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో సిఈ సునిల్, ఎస్ఈ హమీద్, ఈఈ గంగం శ్రీనివాసరెడ్డి తదితర అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

3న ఢిల్లీకి కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో ఉండాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. టిఆర్ఎస్ తరుపున రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన జోగినిపల్లి సంతోష్‌కుమార్, బండప్రకాష్, బడుగుల లింగయ్యలు ఏప్రిల్3న ఎంపీలుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. బండ ప్రకాష్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేయడంతో పాటు దేశవ్యాప్తంగా అనుబంధ కులాలతో బలమైన సంబంధాలున్నాయి. ముదిరాజ్ తరహా కులం కోళి నేతలతో.. బండప్రకాష్‌కు గట్టి సంబంధాలుండగా.. వీరు దేశంలోని పలురాష్ట్రాల్లో ఉన్నారు. జాతీయస్థాయిలో బలహీన వర్గాల ను ఆకర్షిస్తున్న కెసిఆర్... జాతీయరాజకీయ ప్రవేశా న్ని ప్రకటించిన తర్వాత తొలిసారి ఢిల్లీలో పర్యటిం చనుండడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ వైపు రైతులసంక్షేమానికి కెసిఆర్ చేపడుతున్న పథకాలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం కాగా.. ఇపుడు బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రాధాన్యం పలు వర్గాలను ఆకర్షించింది. కెసిఆర్ ఢిల్లీ పర్యటన సందర్భంగా పలువురు జాతీయనేతలతో పాటు రిటైర్డ్ ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు, దేశ రక్షణ, ఢిల్లీప ర్యటనలో జేడియు నేత శరద్‌యాదవ్ కూడా సిఎంను కలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. టిఆర్ఎస్ ఎంపీలతో, ముఖ్యులతో టచ్‌లో ఉన్న పలు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు కూడా కెసిఆర్‌ను ఢిల్లీలో కలిసే అవకాశం కనబడుతోంది. సిఎం ఢిల్లీపర్యటన నేపథ్యంలో.. అందు కు సంబంధించిన సన్నాహాలు, కార్యక్రమాల షెడ్యూల్ తయారీలో ఎంపీలు నిమగ్నమయ్యారు. బిజెపి, కాంగ్రెసే తర పార్టీలతో కూటమి ఏర్పాటుచేస్తానని, ఆ రెంటికీ ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ నిర్మిస్తానన్న కెసిఆర్.. తర్వాత కార్యాచరణపై జాతీయ రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

37 లక్షల ఎకరాలకు కాళేశ్వరం నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సోయితో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు రీఇంజనీరింగ్ చేయించారని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 160 టిఎంసిల సామర్థ్యంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు.... అదే రీఇంజనీరింగ్ చేసిన తరువాత 210 టిఎంసీల సామర్థ్యంతో 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా రీడైజన్ చేసినట్టు చెప్పారు. ఇందులో కొత్త ఆయకట్టు 18.25 లక్షల ఎకరాలు కాగా, 18.75 ఎకరాలను స్థిరీకరణ చేపయనున్నట్టు మంత్రి హరీష్ చెప్పారు. మహారాష్ట్ర సీఎంతో స్వయంగా సీఎం కేసీఆర్ మాట్లాడి ముంబయి వెళ్లి ఒప్పందం చేసుకుని వచ్చామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వారికి ఇటువంటి సోయి లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని 19 జిల్లాలకు లబ్ధి చేకూరుతుందని, వాటిలో 13 జిల్లాల్లో కొత్త ఆయకట్టు రానుందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల దగ్గర రిజర్వాయర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మేడిగడ్డ దగ్గర 16 టిఎంసిల రిజర్వాయర్‌కు 86 గేట్లు, అన్నారంలో 11 టిఎంసిల రిజర్వాయర్‌కు 66 గేట్లు, సుందిళ్ల దగ్గర 9 టిఎంసిల రిజర్వాయర్‌కు 74 గేట్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఆగాలనే తండ్లాటతో ప్రాజెక్టు పనులను చేపడుతున్నామన్నారు. వర్షాకాలంలోనే మిడ్‌మానేరుకు నీరిస్తామని, తొలిఫలితం ఉమ్మడి వరంగల్ జిల్లాకే అందుతుందని స్పష్టం చేశారు. ఎస్ఆర్ఎస్‌పి కాలువల ఆధునీకరణ పనుల కోసం రూ. 1000 కోట్లు కేటాయించామన్నారు. మారిన రీడిజైన్ మూలంగా భూసేకరణ కోసం రూ. 1071 కోట్లు కేటాయించగా దానిని కాస్త రూ. 7200 కోట్లకు పెంచామన్నారు. ఎకరాకు రూ. 6 లక్షల నుంచి రూ. 13 లక్షలకు పెంచామన్నారు. 4620 మెగావాట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల కోసం రూ. 3000 కోట్లను కేటాయించామన్నారు. జిఎస్‌టి మూలంగా 5 నుంచి 6 శాతం భారం పడుతుందన్నారు. మహారాష్ట్రంలో 135 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, కర్నాటకలో 150 శాతం పెరిగాయని కానీ తెలంగాణ రాష్ట్రంలో గతం కంటే 50 శాతం రైతుల ఆత్మహత్యలు తగ్గాయని కేంద్ర మంత్రి చెప్పారని మంత్రి హరీష్ సభలో చెప్పారు. కాళేశ్వరం ద్వారా సాగుకానున్న 20 ఎకరాల్లో 12 లక్షల ఎకరాలు కొత్తవి కాగా, 8 లక్షల ఎకరాలు స్థిరీకరణ కానున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2007లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కు జీవో ఇచ్చిందని, 2008లో 5 జిల్లాల్లో కొబ్బరికాయలు కొట్టారని గుర్తు చేశారు. 4 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారని మంత్రి అన్నారు. 2014 వరకు వారు ఖర్చు చేసింది రూ. 3718 కోట్లన్నారు. వాటిలో రూ. 2400 కోట్లు సర్వేలు, మొబలైజేషన్ అడ్వాన్స్‌లకు ఇచ్చారని గుర్తు చేశారు. వారు పనుల కోసం చేసిన ఖర్చు కేవలం రూ. 1318 కోట్లే అన్నారు. కానీ తాము వచ్చిన తరువాత మూడున్నర సంవత్సరాల్లో రూ. 23వేల కోట్ల పనులు చేసి చూపామన్నారు. ఇప్పటి వరకు 35 వేల ఎకరాల భూసేకరణ చేసినట్టు చెప్పారు. ప్రాజెక్టు కాలువల పొడవు 1832 కిలోమీటర్లు చెప్పారు. ప్రాజెక్టు కోసం 4620 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందన్నారు. 650 టన్నుల బరువు ఉండే మోటార్ పంపులను వాడుతున్నట్టు మంత్రి హరీష్ సభ్యులకు చెప్పారు. కాంగ్రెస్ వారు ప్రాజెక్టును ఆపడం కోసం కేసులు వేస్తున్నారని విమర్శించారు. చివరకు చనిపోయిన వారి పేరుతో కోర్టులో కేసులు వేస్తున్నారని మండిపడ్డారు. 2018 నాటికే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు వస్తాయని అవి వస్తే తమ అడ్రస్ గల్లంతు అవుతుందనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు ఈ కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎవరు కోర్టులో కేసులు వేశారు, ఎవరి అకౌంట్‌లో నుంచి అడ్వకేట్‌కు ఫీజు చెల్లించారు, ఎంత చెల్లించారో పూర్తి వివరాలు ఉన్నాయని, వాటిని కాంగ్రెస్ సభ్యులు సభలో ఉన్నప్పుడు బహిర్గతం చేస్తానని మంత్రి హరీష్ రావు సభలో చెప్పారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన తరువాత 1956 నుంచి 2014 జూన్1 నాటికి భారీ, మధ్యతరహా ప్రాజెక్టులతో 21 లక్షల ఎకరాలకు సాగునీరు అందించగా తాము అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం మూడున్నరేళ్ల కాలంలో 12 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించామన్నారు. 2018 చివరి నాటికి మరో 18 లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకొస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే చెరువుల కింద 25 లక్షల ఎకరాలు సాగులో ఉందన్నారు. భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కోటి ఎకరాలను సాగులోకి తీసుకొస్తామన్నారు. తద్వారా ప్రతి నియోజకవర్గంలోనూ సరాసరి లక్ష ఎకరాల ఆయకట్టు అందుబాటులో ఉంటుందన్నారు. అందుకు రాష్ట్ర బిజెపి నేతలు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోడికి విజ్ఞప్తి చేశారని, తాను కూడా కేంద్ర జలవన రుల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. జాతీయ హోదా వస్తే ప్రాజెక్టుకు అప్పులు తగ్గే అవకాశం ఉంటుందని మంత్రి హరీష్ రావు తెలిపారు.

వెల్‌నెస్ సెంటర్లు యధాతథం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లు యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం అసెంబ్లీ ఆవరణలో మీడియా ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీలో వెల్‌నెస్ సెంటర్లను విలీనం చేయడం లేదని స్పష్టంచేశారు. రెండు వేర్వేరు విభాగాలుగానే కొనసాగుతాయని ఈ విషయంలో జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదన్నారు. ఉద్యోగులు, జర్నలిస్టులు ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారు.

'సార్.. మీరు వెళ్ళొద్దు'



హైదరాబాద్, ఆంధ్రప్రభ: సార్.. మీరు పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేయొద్దు. మీరు లేకపోతే మా పరిస్థితేంటి? మీరు పోలీసు అధికారిగానే కొనసాగాలి. రాజీనామా లేఖను వెనక్కి తీసుకోవాలి! ఈ మాటలు ఎవరన్నారో తెలుసా.. హోదాలో మహారాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న తెలుగు ఐపీఎస్ అధికారి వివి లక్ష్మీనారాయణ రెండు రోజుల క్రితం స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన ఏడీజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి పదవీ విరమణ లేఖను అందజేశారు. శుక్రవారం మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగరరావును రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి తాను తీసుకున్న నిర్ణయాన్ని ఆయనకు వివరించారు. అయితే శనివారం ముంబయితో పాటు మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, గోడపత్రికలు వెలిశాయి. మీరు మాకు కావాలి. మమలను విడిచి వెళ్ళవద్దంటూ ఫ్లెక్సీలలో రాసి వాటిని ప్రదర్శించారు. అయితే పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్న లక్ష్మీనారాయణ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించారు. ఆదివారం హైదరాబాద్ రానున్న లక్ష్మీనారాయణ అనుచరులు, సమీప బంధువులు, శ్రేయోభిలాషులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తన మనసులో ఉన్న అంశాన్ని వారికి వివరించి అభిప్రాయాలను తీసుకోనున్నారు.

ఎందుకీ దాగుడు మూతలు

- ఎంతకాలమీ ముసుగులో గుద్దులాట
- ప్రజలకు అర్థమైందీ..
- ఎవరెంత ఇచ్చారో లెక్కలు తేల్చండి
- త్వరలో వామపక్షాల సమావేశం
- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎప్పటికీ ఇచ్చేది లేదన్న రీతిలో భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖ ద్వారా స్పష్టమవుతోందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబుకు శనివారం అమిత్ షా రాసిన లేఖకు ప్రతిగా శాసనసభలో ఆయన సుదీర్ఘంగా సమాధానం చెప్పడం చూస్తే హోదా ఇచ్చేది లేదన్న రీతిలో అర్థమవుతోం దని పవన్ అన్నారు. వేలాది కోట్ల రూపాయలను ఏపీకి ఇచ్చామని, వాటిని ఖర్చు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పాడిన పాటనే అమిత్ షా మళ్ళీ పాడారని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు కూడా ఎప్పటిలాగే ఏపీకి కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని మరోసారి ఘోషించారని ఆయన మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దాగుడు మూతలు ఎన్నాళ్ళు కొనసాగుతాయని ఆయన ఆవేశంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చిందో, రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో తేల్చేందుకు ఇరు ప్రభుత్వాల అధికారులను కమిటీగా వేసి లెక్కలు తేల్చి ప్రజలకు వివరించాలని పవన్ డిమాండ్ చేశారు. జనసేన చొరవతో ఏర్పాటైన నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో వెల్లడైన అంశాలను పరిగణలోకి తీసుకుని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలదీయవచ్చునని ఆయన సూచించారు. ప్రత్యేక హోదాపై విసిగి వేసారిన ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగే పరిస్థితులను కల్పించవద్దని ఆయన ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హోదా మినహా మిగిలిన వాటిగురించి వినే పరిస్థితిలో ప్రజలు లేరని ప్రభుత్వాలు గుర్తిస్తే మంచిదని ఆయన అన్నారు. భాజపా, తెదేపాలతో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితిపై చర్చించేందుకు త్వరలో వామపక్షాలతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల అభీష్టాన్ని నెరవేర్చుందుకు ఏ రూపంలో ముందుకు వెళ్ళాలో ఈ సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ వంటి అనుభవజ్ఞు లతో పాటు సీనియర్ రాజకీయ నాయకులు, మేధావ వర్గాలతో కలిసి సమాలోచనలు జరుపుతామని పవన్ తెలిపారు.

అధిక దిగుబడులకు జియోలైట్

- ఇండో- కెనడా కార్పొరేషన్‌తో

వ్యవసాయ వర్సిటీ ఎంవోయూ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: పంటల ఉత్పాకతను పెంచడం కోసం జియోలైట్ ఖనిజం వాకడంపై పరిశోధనలు చేయడా నికి కెనడాకు చెందిన ఇథానా ఇండో- కెనడా జియోలైట్ కార్పొరేషన్, ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యం శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. విశ్వవిద్యా లయ పరిపాలనా భవనంలో జరిగిన కార్యక్ర మంలో ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్ రావు సమక్షంలో అవగాహన ఒప్పందం పత్రాలపై రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుధీర్ కుమార్, ఇండో-కెనడా జియోలైట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బాలప్రతాపరెడ్డి సంతకాలు చేశారు. వరి, మొక్కజొన్న, మిరప, పత్తి పంటలలో జియోలైట్ వాడడంవల్ల భూమిలో తేమను పెంచడమే కాకుండా ఉత్పాదకత పెంపున కు దోహదం చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశ్వవిద్యాలయం ఇంటర్నే షనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డాక్టర్ జీవన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు విశ్వవిద్యాల య అధికారులు, ఇండో-కెనడా సంస్థ తరపున డాక్టర్ ఎంఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేధోమథన సదస్సు

వ్యవసాయ విశ్వవిద్యాలయం విజిబిలిటి పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో శనివారం మేథోమధన సదస్సు జరిగింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి, ఎక్స్‌ట్రా మ్యూరల్ ప్రాజెక్టులో భాగంగా పలువురు భాగస్వాములతో ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో తమిళనాడు వ్యవ సాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె.రామస్వామి పాల్గొని విశ్వవిద్యాల యాల విజిబిలిటి పెంచడానికి పలు సూచనలు చేశారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఓరియెంటేషన్ శిక్షణ

ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొత్తగా నియమించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మూడు రోజులపాటు నిర్వహించిన ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమం శనివా రంతో ముగిసింది. నీటి సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుదీర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనేక సవాళ్ళ మధ్య అనేక పారద ర్శకంగా ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు. నిన్నటి వరకు మీరం తా విద్యార్థులు. ఈ రోజునుంచి మీ పనితీ రులో మార్పు ఉండాలి. దేశంలోనే 80శా తంపైగా టీచింగ్ స్టాఫ్ ఉన్నా విశ్వవిద్యాలయం ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం కావడం గర్వకార ణమన్నారు. కొత్తగా వచ్చిన కళాశాలలకు ప్రభుత్వం అనుమతిని బట్టి భవిష్యత్తులోనూ పోస్టుల భర్తీ చేస్తామన్నారు.

ఆపరేషన్ 'దడ'

- అడిగిన దానికి జవాబు లేదు
- డొంకతిరుగుడుగా బురదజల్లుడే
- బహిరంగ చర్చకు రావాలని సవాల్
- చంద్రబాబువన్నీ డైలాగ్‌బాజీ రాజకీయాలు
- మండిపడ్డ బీజేపీ నేత జీవీఎల్



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నది ఆపరేషన్ 'ద్రవిడ' కాదు, 'గరుడ' అంతకంటే కాదు, కానీ జరిగేది ఆపరేషన్ 'దడ' అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు అన్నారు. దీనర్థం బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ విస్తరిస్తుందోనన్న ఆందోళన తెలుగుదేశం పార్టీలో ఉండడమేనని సూత్రీకరించారు. తెలుగుదేశం నేతలకు బీజేపీ విస్తరిస్తున్న తీరు చూసి దడ పట్టుకుందని ఎద్దేవా చేశారు. అందుకే ఈ అభూత కల్పనల ఆపరేషన్లను తెరపైకి తెచ్చారని విమర్శించారు. శనివారం ఢిల్లీలోని బీజేపీ నూతన ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా రాసిన లేఖపై స్పందించిన తీరును తప్పుబట్టారు. లేఖలో ప్రస్తావించిన అంశాలకు, ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగుతున్నారని ఆరోపించారు. ఇలా బురదజల్లుకుంటూ పోవడం మినహా చెప్పడానికి తెలుగుదేశం పార్టీ దగ్గర సమాధానాలు లేవని ఎద్దేవా చేశారు. తమ వైఫల్యాలను, తప్పిదాలను కప్పిపుచ్చుకోడానికే తెలుగుదేశం పార్టీ బీజేపీ మీద బురదజల్లుతోందని విరుచుకు పడ్డారు. అమిత్ షా లేఖలోని అంశాలను విశదీకరిస్తూ.. జరిగిన పనులన్నీ తమవల్లనేని, జరగని పనులకు మాత్రం కేంద్రానిదే బాధ్యత అంటూ తెలుగుదేశం పార్టీ జిత్తులు ప్రదర్శిస్తోందని విమర్శిం చారు. కేవలం విభజన చట్టంలో ఉన్నవే కాదు, ఆ చట్టంలో లేని ఎన్నో ప్రా జెక్టులను కూడా కేంద్రం మంజూరు చేసిందని జీవీఎల్ తెలిపారు. చట్టం లో పొందు పరిచిన మౌలి క వసతు ల ప్రాజెక్టుల విష యంలో కూ డా సాధ్యాసా ధ్యాలను పరిశీలిం చాలని మాత్రమే ఉందని గుర్తుచేశారు. సాధ్యపడ ని పక్షంలో ఆ ప్రాజెక్టు కుదరదు అని చెప్పే అవకాశం కేంద్ర ప్రభు త్వం దగ్గర ఉన్న ప్పటికీ, తా ము అలా చెప్పలే దని అన్నారు.


హోదా కోసం మొదట పోరాడింది బీజేపీయే

ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతూ ఈ అంశాన్ని అన్ని పార్టీలూ రాజకీయంగా వాడుకుంటు న్నాయి తప్ప ఎవరికీ దీని గురించి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఆనాడు తెలుగుదేశం పార్టీకి ఉభయ సభల్లో సంఖ్యాబలం లేదని, పైగా ఆ సమయంలో టీడీపీ ఎంపీ లు సభలోనే లేరని వ్యాఖ్యానించారు. తాము గట్టిగా పట్టుబట్టినందుకే నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సభలో హామీ ఇచ్చారని జీవీఎల్ నరసింహారా వు అన్నారు. ఆ తర్వాత 14 వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు హోదా ఇవ్వ లేకపో యినా, అందుకు సమా నమైన ప్రయోజనాలను కల్పిం చే ప్యాకేజీ రూపొం దించినట్టు వెల్లడిం చారు.

'రుణమాఫీకి కేంద్ర నిధులడిగారు!

మరోవైపు రెవెన్యూ లోటు గురించి మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాలతో పాటు రెవెన్యూ లోటు పొందుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు. ఐదేళ్లకు రూ. 22 వేల కోట్లుగా లెక్కగడితే, తొలి ఏడాదికే రూ. 16వేల కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పెట్టుకున్న రుణమాఫీ పథకానికి అయ్యే ఖర్చును కూడా ఇందులో కలిపేశారని జీవీఎల్ అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ రుణమాఫీ అమలు చేసినా, ఎక్కడా కేంద్రం నుంచి నిధులు తీసుకోలేదని, కేవలం రాష్ట్ర ఖజానా నుంచి మాత్రమే ఆ ఖర్చు భరించామని చెప్పుకొచ్చారు. ఇక వెనుకబడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఇచ్చిన నిధుల్లో 88శాతం నిధులు ఖర్చే చేయలేదని, రాజధా నికి ఇచ్చిన నిధుల్లోనూ కేవలం 8శాతం మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. ఇచ్చిన నిధులకు లెక్కలడిగితే చెప్పడం లేదని, అడిగితే మేమెం దుకు చెప్పాలని ఎదురు ప్రశ్నిస్తున్నారని జీవీఎల్ అన్నారు. లెక్కలు చెప్పాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమానంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు అడిగేది ఎక్కువ, చేసేది తక్కువ అని జీవీఎల్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ నిజాల నుంచి తప్పించుకుని పారిపోతోందని జీవీఎల్ నరసింహా రావు విమర్శించారు. తాను చెప్పిన మాటల్లో గానీ, తమ పార్టీ అధినేత అమిత్ షా రాసిన లేఖలోగానీ ఎక్కడైనా అవాస్తవం ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబా బువన్నీ డైలాగ్‌బాజీ రాజకీయాలని, తాము అంకెలతో మాట్లాడుతున్నామని నరసింహారావు అన్నారు. తాము చెప్పే గణాంకాలపై చర్చించేందుకు సిద్ధమని, బహి రంగ చర్చకు తెలుగుదేశం నేతలు సిద్ధమా అని సవాల్ విసిరారు.

మోడీకి అటూ ఇటూ
ఊరిస్తున్న నేతలు



ఏ దేశానికైనా శాశ్వత పాలకుడున్నాడంటే..అతను నియంత కిందే లెక్క. నియంతను సమర్థించడమంటే ఒక దేశపు ప్రజాస్వామిక మూలాల్లో విషాన్ని ఎక్కించడమే!

ఒక దేశ నియంత యావజ్జాతికి ప్రమాదకరమైతే..ఒక ప్రజాస్వామిక అధినేత యావత్ ప్రపంచానికే ఒక ఆశాదీపం!

పై రెండు కొటేషన్లు ప్రపంచవ్యాప్తంగా నిరంతరం ప్రజల గుండెల్లో సుడులు తిరుగుతూనే ఉన్నాయి. ప్రపంచం వీటి పరమార్థాన్ని ఎప్పటికప్పుడు అనుభవిస్తూనే ఉంది!

> **ఇద్దరు అధ్యక్షులు..ఒక ప్రధానమంత్రి కథ ఇది..వారితో ముడిపడిన ప్రపంచ ప్రజల వ్యథ ఇది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్..రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్..భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీల వ్యక్తిత్వాలు.. వ్యవహారశైలి.. పాలితులపై ఆ పాలకుల ప్రభావం విడమరిచి చెప్పే వాస్తవ కథ ఇది. జిన్‌పింగ్ వయస్సు 64 ఏళ్లు. పుతిన్ ఆయనకన్నా ఒక ఏడాది పెద్ద. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి 67 ఏళ్లు. ఆ ఇద్దరి కన్నా మోడీ పెద్ద. పెద్ద ప్రజాస్వామిక దేశపు పెద్దన్న..అందుకు తగ్గట్టే పెద్ద మనస్సుతో అటు జిన్‌పింగ్‌ని, ఇటు పుతిన్‌నీ అభినందించారు. అభినందించడం ఒక సానుకూల సంకేతం. ఇలాంటప్పుడు అభినందించకపోతే అనుమానించాలి గాని ఆశీర్వదిస్తే భ్రుకుటి ముడవడమెందుకు? అభినందన అనేది ఇద్దరి మధ్య స్నేహానికి..సత్సంబంధాలనూ గౌరవాన్నీ ఇనుమడింపచేసే ఓ సద్భావన. మోడీ సకాలంలో సకారాత్మకంగా ఆ భావనకు న్యాయం చేశారనే అనుకోవాలి. కాని ఇక్కడే ఆశ్చర్యకరమైన పరిణామాలు సాక్షాత్కరించాయి. ప్రధాని మోడీ చైనా శాశ్వత అధ్యక్షుడికి ఫోన్ చేసి పది నిమిషాలు మాట్లాడి అభిమానించి.. అభినందించి.. ఆనందించడంతో యావత్ భారతజాతి ఒక్కసారి ఉలిక్కిపడింది. నరేంద్ర మోడీలో మరో మోడీ వారి కళ్ల ముందు మెదిలాడు. ఏమిటి?! మోడీ జిన్‌పింగ్‌కి కంగ్రాట్స్ చెప్పడమేమిటని ఎవరికి వారు లోలోన తమని ప్రశ్నించుకున్నారు. ఆతర్వాత ఒకరికొకరు అడిగి అభిప్రాయాలు పంచుకున్నారు. మరి కమలనాథుల్లో ఈ రకమైన ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయా? అయితే గియితే..బైటికి చెప్పుకోలేరన్నది తెలిసిన విషయమే.**

జిన్‌పింగ్ కమ్యూనిస్టు చైనాకు శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కొద్ది రోజులకే పుతిన్ ఆరోసారి రష్యా అధ్యక్షుడిగా ఎన్నికల్లో రష్యన్ల అభిమానాన్ని చూరగొన్నారు. అయితే మోడీ పంపిన ఈ రెండు అభినందనల్లోనూ చాపకింద నీరులాంటి ఓ అప్రకటిత..ఓ లీలామాత్రపు సంశయాత్మక సందేశం వినిపిస్తున్నది.

జిన్‌పింగ్ జీవితకాల అధ్యక్షుడు ఎలా అయ్యాడు? ఎందుకయ్యాడు? దాని వెనక సుదీర్ఘ కాల వ్యూహం దాగి ఉంది. కిందటి ఏడాది అక్టోబరులో ఆయన రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడే చైనా కమ్యూనిస్టు పార్టీ ఆయన అధికారానికి ఎల్లలు చెరిపేసింది. రెండుసార్లు మాత్రమే అధ్యక్ష పదవి అన్న నియమాన్ని రద్దు చేయాలని నిర్ణయించి జిన్‌పింగ్ ఆదేశాలకు పార్టీ హుజూరంది. జిన్‌పింగ్ అమోఘమైన పాలనా సామర్థ్యానికి మెచ్చి సకల చైనీయులు ఆయనకు హారతులు పట్టలేదు. యావత్ చైనా ఆయన సారథ్యం కోసం బీజింగ్ వీధులను హోరెత్తించలేదు. ఆయనకు దీటైన నాయకులు చైనాలో..లేదా..చైనా కమ్యూనిస్టు పార్టీలో లేకుండా పోలేదు. నెంబర్ టూ..నెంబర్ త్రీ స్థానాలు బేలగా ఖాళీగా లేకుండా లేవు. ఆయనకు పోటీదారులు అనదగ్గ వారినందర్నీ కర్కశంగా పక్కకి తప్పించేశారు. ఆయన నిర్ణయాలను వ్యతిరేకించిన వారిని జైళ్లకు పంపారు. లేదంటే మరణశిక్షలు వేశారు. చెట్టు ఆకు నుంచైనా రెపరెపలాడేంత ధ్వని కూడా రాని నిశీధిలాంటి నిశ్శబ్ద వాతావరణంలో జిన్‌పింగ్ తనకు తాను ఎదురులేని నేతగా..జీవితకాలపు పాలకుడిగా ముద్ర వేసుకుని...వేయించుకుని...అదే ముద్రని జనం చేత మమ అనిపించుకుని..చెయ్యెత్తి జై కొట్టించుకున్నారు. చైనా పాలకులు దీనికి అందమైన పేర్లు పెట్టుకుని ఉండొచ్చు గాక. నిశ్శబ్ద ప్రజాస్వామ్యం పరిఢవిల్లినట్టు చెప్పుకుంటే అది వారి ఆత్మవంచనే అవుతుందని ప్రపంచ దేశాలు భావించాయి. కమ్యూనిజం అనే భావనను సహజంగానే ఆమోదిస్తారు. ఆస్వాదిస్తారు గాని కమ్యూనిస్టు పాలన అనగానే సందేహించే వాతావరణం ఉంది. కమ్యూనిజం భావన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు నెలవుగా చెప్పుకుంటాము. పెట్టుబడిదారీ విధానానికి దూరమన్నది

దాని సిద్ధాంతం. శ్రామిక వర్గాలకు, పేద బడుగు వర్గాలకు ఆశాదీపమంటారు. అణగారిన వర్గాలే ఆలంబనగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తుంటాయి. స్థూలంగా ఇదీ కమ్యూనిస్టు దేశాల నుంచి సామాన్య ప్రజానీకం ఆశించేది. ఆశించింది. కాని కమ్యూనిస్టు చైనాలో నెలకొన్న పరిస్థితేమిటి? కమ్యూనిజమంటే ఊపిరాడని జనజీవనమని..జనం నోటికి వేసే తాళమని..ప్రభుత్వమంటే ప్రజా ప్రభుత్వం కాదన్న కొత్త నిర్వచనం ఏనాడో బలపడిపోయింది. కమ్యూనిస్టు పార్టీయే అక్కడ సర్వాధికారి. ఏకపార్టీ పాలన. ప్రజలకు ఏమి కావాలో ప్రజలను అడగరు. చెప్పే స్వేచ్ఛ ప్రజలకు లేదు. వారికి ఏమి కావాలో పార్టీయే ఆలోచిస్తుంది. నిర్ణయిస్తుంది. చేస్తుంది. అది అమలుచేసినదాన్ని..ప్రజలు అది తమకు అవసరమనుకుని అనుసరించాలి. ఇదీ చైనా ఆధునిక నీతి..పాలనా రీతి. రాజనీతిజ్ఞుల మధ్య మేథోమథనం లేదు..భావాల సంఘర్షణ లేదు..మూసపోసిన పాలనలో శాశ్వత నేతలు నడిపిస్తే నడిచే దేశం చైనాగా అక్కడి మేధావులే పెదవి విరిచే వాతావరణం నెలకొని ఉన్నది. ఒక పాలకుడు తన జీవితకాలం ప్రజలను పాలిస్తే అది దేశానికి మంచిదవుతుందా? ప్రజలకు మంచి జరుగుతుందా? ఇక తనకు పోటీ ఉండదని తెలిశాక ఆ పాలకుడి మనోగతం ఎలా ఉంటుంది? ప్రజలకు జవాబుదారీగా ఉండగలడా? ఇవన్నీ వివాదాస్పద అంశాలు.

స్థూలంగా భారత్ వంటి ప్రజాస్వామ్య దేశానికి బొత్తిగా సరిపడని వ్యవహారమిది. భారత్ ప్రజాస్వామిక దేశంగా ప్రపంచంలోనే మన్ననలందుకుంటున్న దేశం. ఇక్కడ వాక్‌స్వాతంత్ర్యానికి ప్రాణం పోస్తారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటాయి. ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తాయి. ప్రజల అవసరాలను ప్రజల్లో ఉండి గుర్తించి సంక్షేమపథకాలు రూపొందిస్తారు. ప్రజలకు నచ్చనవి ప్రభుత్వాలు చేయడానికి సాహసించవు. గతంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి ఏకపక్ష పాలనకు ప్రయత్నిస్తే..యావద్దేశం భగ్గుమన్నది. ఆమెను ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పారు. అయిదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు జరుగుతాయి. తమకు నచ్చిన వారినే ఎన్నుకుంటారు. అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని భావిస్తే వారికి శృంగభంగం కల్పిస్తారు. యూపీయే-2 ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు వెలుగు చూడటంతో 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని గద్దె దింపిన వైనం తెల్సిందే.

వాక్‌స్వేచ్ఛకు ఏకాస్తంత భంగం కలిగినట్టు అనిపించినా సామాన్య పౌరుడి దగ్గర్నుంచీ ప్రజా సంఘాల దాకా ఎలుగెత్తి తమ నిరసనను తెలియజెప్పే వాతావరణం భారత్‌లో ఉంది. ఒకసారి ప్రధానమంత్రి అయిన నాయకుడు మళ్లీ ఇన్నిసార్లు కావచ్చు అన్న నియమం లేదు. అలాగే జీవితకాలం శాశ్వత ప్రధానిగా ఉండే అవకాశమే లేదు. అలాగని ఒకసారి కాదు రెండుమూడుసార్లు ప్రధాని అయినా ఇకముందు కాకూడదన్న నియమమూ లేదు. ప్రజాభిమానం ఉన్నవారే అధినేతలవుతారు. ప్రజాభిమాని ఎంతకాలం ఉంటే అంతకాలం అధికారంలో ఉండొచ్చు. ఇంతటి పారదర్శక..స్వేచ్ఛాయుత..ప్రజాస్వామిక దేశానికి ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ..ప్రజల మనోభిప్రాయంతో నిమిత్తం లేకుండా..వారి మెడలు వంచి జీవితకాలపు అధ్యక్షుడైన జిన్‌పింగ్‌కి శుభాభివందనలు చెప్పడంలోని ఔచిత్యమేమిటి? స్థానిక స్థితిగతుల్ని..ఆయన అధ్యక్షుడైన విధివిధానాలను పట్టించుకోకుండా అభినందనలు చెప్పేటంత సౌహార్ద్రస్నేహ సంబంధాలు రెండు దేశాల మధ్య ఉన్నాయా? తెల్లారి లేస్తే..దాగుడుమూతల దౌత్యస్నేహం..అంతేకాదు. అస్సలీ రెండు దేశాల ప్రజానీకం మధ్యే పెద్దగా ఆత్మీయ సంబంధాలు లేవు. ఉభయ దేశాల్లోని సామాన్యులు ఒకరికొకరు అంతగా ఇష్టపడరు. వారి ఆలోచనాధోరణికి భారతీయుల ఆలోచనాధోరణికి పొంతన ఉండదు. సరిహద్దుల గొడవలతో నిమిత్తం లేదు. అలాగే ప్రభుత్వాల స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలతో పనిలేదు. కాని ఇరుదేశాల సామాన్య పౌరుల మధ్య

మాత్రం విడదీయరాని సంబంధబాంధవ్యాలు లేనేలేవు. వివిధ దేశాల పౌరులు ఇతర దేశాలను ఎలా వీక్షిస్తారన్న అంశం మీద ప్యూ రీసెర్చి గ్లోబల్ యాటిట్యూడ్స్ ప్రాజెక్టు సంస్థ ఒక సర్వే చేసింది. ఇందులో చాలా ఆసక్తికరమైన అంశాలు బైటపడ్డాయి. భారతీయులు అమెరికన్లని 50 శాతం ఇష్టపడితే..జపనీయుల్ని 45 శాతం ఇష్టపడుతున్నారు. కాని చైనీయుల విషయంలో మాత్రం కేవలం 31 శాతం మంది మాత్రమే సానుకూలంగా ఉన్నారు. అలాగే చైనీయులు అమెరికాను 50 శాతం..భారత్‌ను 30 శాతం..జపాన్‌ని 8శాతం ఇష్టపడుతున్నారు. అంటే భారతీయులు, చైనీయుల మధ్య పరస్పరం ఇష్టపడే శాతం కేవలం 30 శాతం దాటలేదు. చైనాను అతిగా కౌగలించుకోవద్దన్నది సగటు భారతీయుడి మనోగతం. అయినా ప్రధానమంత్రి మోడీ జిన్‌పింగ్‌కి అభినందనలు పంపడంలో ఏమాత్రం ఆలస్యం చేయలేదు.

ఇక రష్యా విషయానికొస్తే..ఉభయదేశాల మధ్య పెద్దగా ప్రతికూల పరిణామాలేమీ లేవు. వ్లాదిమిర్ పుతిన్ కాస్త అటుఇటుగా అటు ప్రధానిగానో..లేక అధ్యక్షుడిగానో పదవిలో ఉంటూనే ఉన్నారు. 1999 నుంచి 2000 సంవత్సరం దాకా..మళ్లీ 2008 నుంచి 2012 దాకా రష్యా ప్రధానమంత్రిగా చేశారు. 2000 నుంచి 2008 దాకా అధ్యక్షుడిగా చేశారు. ఆ ఎన్నికల్లో 53 శాతం ఓట్లు సాధించారు. 2004లో మళ్లీ గెలిచారు. ఈసారి 72 శాతం ఓట్లు వచ్చాయి. 2012 మే నుంచి మొన్న ఎన్నికల దాకా కొనసాగారు. ఆరేళ్ల పాటు ఆయనే ఉంటారు. అప్పటిదాకా ఆయనకు పోటీయే లేదు. జిన్‌పింగ్‌తో పోలిస్తే పుతిన్ దారి వేరు. ఆయన సుదీర్ఘకాలం పదవిలో కొనసాగుతున్నప్పటికీ.. ప్రజాభిమానంతోనే.. ప్రజామోదంతోనే.. ప్రత్యక్షఎన్నికల ద్వారానే పదవిలోకి రాగలుగుతున్నారు. ఆయన హయాంలో దేశం ఒకస్థాయిలో సుస్థిరతను సాధించిందన్న అభిప్రాయం నెలకొన్నది. అందుకే ఆయన పదేపదే ఎన్నిక కాగలుగుతున్నారు.

ఏమైనా అటు జిన్‌పింగ్..ఇటు పుతిన్..ఈ ఇద్దరూ ప్రధాని మోడీ మీద తీవ్ర ప్రభావాన్నే చూపించినట్టు అర్థమవుతున్నది. పుతిన్ వ్యవహారశైలిని మినహాయిస్తే..మోడీని జిన్‌పింగ్‌తో పోలుస్తూ..మోడీ ఆలోచనా ధోరణిని పలు రకాలుగా విశ్లేషిస్తున్నారు. ప్రధాని మోడీ 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు ఆయన పట్ల అంతులేని ఆకర్షణ నెలకొని ఉంది. రాజకీయ వాతావరణంలో ఒకవిధమైన కదలిక వచ్చింది. దానికితోడు ఆయనిచ్చిన హామీలు దేశప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. తిరుగులేని మెజారిటీతో ఆయన అధికారంలోకి వచ్చారు. తీరా నాలుగేళ్లు దాటి..అయిదో సంవత్సరంలోకి అడుగుపెట్టాక..మరీ ముఖ్యంగా గత నాలుగైదు నెలలుగా ఆయన వ్యవహారశైలిలో పూర్తి మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఇది దేశప్రజల్లో విశేషంగా చర్చకు దారితీస్తున్నది. సోషల్ మీడియాలో ఆయన భావజాలం గురించి, ఆయన వ్యవహారశైలి గురించి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఆయన కదలికల మీద..ఆయన హావభావాల మీద దేశ ప్రజల నిఘా ఎక్కువైంది. ఆయన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. మొన్నీమధ్య త్రిపురలో కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి వెళ్లినప్పుడు వేదిక మీద బీజేపీ వృద్ధ నాయకుడు ఎల్‌కే అద్వానీ ముకుళిత హస్తాలతో ముందు నిలబడి ఎదురొస్తున్న మోడీకి నమస్కరిస్తే..ఆయనదేమీ పట్టించుకోకుండా ఆతర్వాత నిలబడి ఉన్న నాయకుడి దగ్గరికి వెళ్లి..ఆయన చేతులు పట్టుకుని మరీ పలకరించిన వీడియో సోషల్ మీడియాలో రోజుల తరబడి హల్‌చల్ చేసింది. ఇది లక్షలాది ఇళ్లల్లో ఇంటిల్లిపాదీ సభ్యుల మధ్య చర్చనీయాంశంగా మారిందంటే.. సామాన్యులు మోడీ మీద ఎంతగా దృష్టిపెట్టి ఉన్నారో అర్థమవుతోంది. పార్లమెంటులో రెండు మూడు వారాలుగా జరుగుతున్న సంక్షోభం మీద కూడా ప్రజల అభిప్రాయం మరో విధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ విషయంలో ప్రధాని మోడీ అలక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడుతున్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఒక ముఖ్యమంత్రి తన రాష్ట్ర సమస్యల పరిష్కారానికి 29సార్లు ప్రధానమంత్రిని కలవాల్సిన అవసరం ఉందా? అన్నిసార్లు కలవడమంటే ఆ ముఖ్యమంత్రి సమగ్రత ఏమవుతుంది? రాష్ట్ర ప్రజలు ఓట్లేసి గెలిపించుకున్న పార్టీకి కేంద్రం ఇస్తున్న విలువ ఇంతేనా అన్న ప్రశ్న ప్రజాస్వామ్యదేశంలో ఉత్పన్నమవకూడదు. కాని మోడీ అలాంటి వాతావరణం కల్పిస్తున్నారన్న విమర్శలు రానురాను ఎక్కువవుతున్నాయి. మోడీ దేశరాజకీయాల్లోకి వచ్చి కేవలం నాలుగేళ్లే. ఆయన ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించి కేవలం నాలుగున్నరేళ్లే. ఈ స్వల్పకాలంలోనే దేశంలోని యావత్ ప్రతిపక్షాలు మూడో ప్రత్యామ్నాయం గురించి ఆలోచించే అవకాశాన్ని మోడీయే కల్పించారన్న అభిప్రాయాన్ని కొట్టిపారేయలేము. రాజకీయ ఆధిపత్యమే లక్ష్యంగా పావులు కదపడంలో అందెవేసిన చేయిగా పేరు తెచ్చుకున్న మోడీ యావద్భారతాన్ని విముక్త కాంగ్రెస్‌భారత్‌గా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకున్నట్టు చెప్పుకుంటున్నారు. దీనర్థం ఏమిటి? దేశంలో ప్రతిపక్షమనేదే లేకుండా..నిరంతరం..లేదంటే..సుదీర్ఘకాలం తాను ప్రధానిగా..తన పార్టీ బీజేపీ పాలక పార్టీగా సుస్థిరంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇందులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భావాలే అంతర్లీనంగా ధ్వనిస్తున్నాయని పలువురు విశ్లేషిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ మాదిరి ప్రజల ఆమోదంతో అధికారంలోకి వస్తే ఎవ్వరూ అభ్యంతరపెట్టరు. కాని వ్యవస్థల రూపురేఖలే మార్చేసి శాశ్వత ఏకచ్ఛత్రాధిపత్యానికే మార్గం వేసుకోవాలని తలపోస్తేనే ప్రమాదకరం. అయితే జిన్‌పింగ్ మాదిరి సమూలంగా వ్యవస్థలను కూలదోసి శాశ్వత అధికార పీఠాన్ని కొత్తగా నిర్మించే అవకాశాలు అదృష్టవశాత్తూ భారత్‌లో లేవు! కాని ఆ భావాలు వచ్చినా దేశానికి ఎంతోకొంత చేటేనని మాత్రం చెప్పక తప్పదు! శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నిక తర్వాత చైనా చట్ట సభలో జిన్‌పింగ్ మాట్లాడుతూ.. చైనా సార్వభౌమత్వం కోసం అవసరమైతే రక్తపుటేరులు పారించడానికైనా వెనకాడనని శపథం చేసిన రోజే ప్రధాని మోడీ ఆయనకు శుభాభివందనలు చెప్పడంలోని అనౌచిత్యం భారతదేశ చరిత్ర పుటల్లో చెరగని నల్లసిరాతో లిఖితమై ఉంటుంది!!

-వయ్యస్సారెస్



కళ్యాణాక్షతలు ముత్యాల తలంబ్రాలు!!

పచ్చని మావితోరములు వాకిట వ్రేలగ, వీధి వీధులన్
పచ్చని పెండ్లి పందిరులు భాసిల్ల,
ముగ్గు లెసంగ ముంగిటన్
పచ్చయరంటి మంటపము - భద్రగిరీంద్ర సువర్ణ పీఠము
న్న చెరువంద - వైభవ నయ్యెను-
జానకి పెండ్లి భూతలిన్!!

● శ్రీలు చెలగగ - కళ్యాణరేఖ నుదుట
చరణ పద్మాల పారాణి మెఱయ, పసిడి
బుగ్గపైని కాటుక చుక్క ముద్దులొలుక-
రాముని గళమందిడె - సీత - రాగమాల!!

● పాలబుగ్గల సిగ్గులు జాలువార,
రాముని పయి జానకి తలంబ్రాలు పోయ,
కన్నులందనురాగపు కాంతివిరియ,
రాముడును సీతపై తలంబ్రాలు పోసె!!

● నీల మనోజ్ఞ రాముని వినీల కరంబులలోన ఇంద్రనీ
లాలయి, మల్లె మొగ్గలుగ రాజిలి సీత శరమ్ముపైన, నం
దాలగులాబి బుగ్గలను తాకగ భాసిలి మేల్మి కెంపులై-
రాలెను- ముత్తెముల్ - జలజలా -
భువి బ్రోచెడి శ్రీకరాక్షతల్!!
మొరసెను మంగళధ్వనులు
భూతల మందున, పారిజాతముల్
కురియగ జేయ దేవతలు,
కూర్మిని బ్రహ్మ మహేశ్వరుల్ వధూ
వరుల పయిన్ సువర్ణ కుసుమాల్ కురియింప,
ద్విజుల్ వేద మం
త్రరవ మొనర్ప - సంతస తరంగిణి దేలెను
విశ్వమంతయున్!!

● ప్రణవ రూపులు, ఆదిదంపతులు, శ్రీక
రులును - మధురాను రాగమూర్తులును - భువిని
వెలయ - జానకీ రాముల పెండ్లి సేస
విలను - నిత్య కళ్యాణాక్షతలయి బ్రోచు!!

● వాక్కు అర్థాల జంట, సువర్ణ సౌర
భాల పంటయై, సత్య - ధర్మాల బంధ
మునయి - పాలు తేనెల వలె- ముచ్చటగను
ధరను - మీదు దాంపత్య మాదర్శమగుత!!

● అంబరాన నిల్చిన దేవతాళి యెల్ల
భరత ఖండాన - శ్రీరామభక్తి పొంగ,
నఖిల మంగళాశీస్సులందజేసి
కీర్తి కళ్యాణములు కటాక్షించుగాక!!

-కళ్యాణశ్రీ
జంధ్యాల వేంకట రామశాస్త్రి
సాహితీ రత్నాకర

మొక్కుబడి అంటే ఇదే!



తెలివి తేటలు ఉండాలే కానీ, దేవుళ్ళను కూడా బురిడీ కొట్టించవచ్చు అని అనుకునే జనం తయారయ్యారు. పదిహేడు మాసాల క్రితం వెయ్యి , ఐదొందల రూపాయిల కరెన్సీ నోట్లను కేంద్రం రద్దు చేసినప్పుడు వాటిని సకాలంలో మార్చుకోలేని వారు,వాటిని వదిలించుకోవడానికి వివిధ మార్గాలను అన్వేషించారు.దేవుళ్ళకు చెల్లించాల్సిన మొక్కుబడుల కోసం ఆ కరెన్సీ చాలామంది వినియోగించారు. తిరుమల తిరుపతి దేవస్థానం హుండీల్లో కోట్లాది రూపాయిల పాత కరెన్సీ పడింది.దానిని ఏం చేయాలో పాలుపోక టీటీడీ వారు తలపట్టుకున్నారు.ఇలాంటిదే రాజస్థాన్‌లో మరో సంఘటన జరిగింది.అక్కడ ప్రసిద్ధ ఆలయంలో మన తిరుపతి లో మాదిరిగానే వేలాది మంది భక్తులువస్తుంటారు.వారు వస్తురూపంలో సమర్పించే కానుకలు కాకుండా కరెన్సీ రూపంలోనూ కానుకలిచ్చి మొక్కు తీర్చుకుంటారు. అక్కడకూడా చెల్లని కరెన్సీనీ, నాణాలను హుండీల్లో వేసి భక్తులు తమ మొక్కుచెల్లించుకున్నారు. జనం వద్ద చెల్లని కరెన్సీ, నాణాలు ఉంటే పట్టుకుంటారు కానీ, దేవుళ్ళ వద్ద ఉంటే పట్టుకోరన్న ధీమా తోనే ఇలా చేస్తున్నారు.అంటే ఎంత తెలివిమీరి పోయారో అర్థం అవుతోంది. ఇష్టం లేకపోయినా,ఎవరికైనా ఏదైనా ఇవ్వాల్సి వస్తే మధ్యలో టేపుతో అంటించిన కరెన్సీ కాగితాలు ఇచ్చేవారిని బట్టే మొక్కుబడి అనే పదానికి అలాంటి అర్థంవచ్చింది. నిజానికి మొక్కుబడి అనేది చాలా మంచి పదం. అతితెలివి ప్రదర్శించేవారి వల్ల దానికి వేరే అర్థం స్థిరపడి పోయింది. కాఫీ బాగా లేకపోతే మొక్కిబడిగా ఇస్తావేమిటని అర్ధాంగి మీద కసురుకోవడం మనందరికీ అలవాటేగా!

నాటి కథని నేటి కళ్లతో...

అనగనగా... అని అమ్మ కథని ప్రారంభించగానే ముందుకి జరిగి కళ్లు పెద్దవి చేసుకుని, అమ్మ పెట్టే అన్నం ముద్దలకంటే అమ్మ మాటల్ని వినాలనే కుతూహలంతో అమ్మ ముఖాన్నే చూస్తుండే సంప్రదాయం మనది. అమ్మ పెద్దగా ఏమీ చదువుకోలేదు. అయితే తాను చెప్తున్నది మాత్రం వాళ్ల అమ్మ తనకి చెప్పిన కథని. ఆ అమ్మమ్మ అయితే అసలు - ఆడవాళ్లు చదువుకుంటారా? అనుకుని ఆశ్చర్యపడే కాలం నాటిది. అయితే ఆమెక్కూడా తెలిసినవి కొన్ని కథలు మాత్రమే. వాటిలో ఒకటి శ్రీమద్రామాయణ కథే. మరి ఏ చదువూ రాని అమ్మమ్మ, అంతో ఇంతో చదువుకున్న అమ్మా, బాగా బాగా చదువుకుంటున్న మనం... ఒకే ఒక కథని అలా తరతరాలుగా వినేస్తూ వస్తున్నామా? ఇది పెద్ద పాత కథ కదా! వాళ్లెందుకు చెప్తున్నారు? పోనీ వాళ్లు చెప్తున్నారే అనుకుందాం! మనమెందుకని వింటున్నాం? కారణం ఒకటే. ఆ కథ(లు) జీవనదుల్లాంటివి కనుక. ఏ జీవ నదైనా పల్లెలో సన్నని నది పాయగా, పట్టణంలో అయితే కాలువలాగా, నగరంలో అయితే నదిలాగా ప్రవహిస్తూ ప్రవహిస్తూ చివరికి సముద్రంలో కలిసిపోతుంది. అలాగే ఈ కథ(లు) కూడా వ్యక్తిలో, కుటుంబంలో, ఓ సంస్థలో, ఓ ప్రాంతంలో, దేశంలో అలా జీవిస్తూనే ఉంటాయి. అంటే ఏమన్నమాట? ఎక్కడ వ్యక్తి అనే ఓ జీవి ఉంటాడో, అక్కడ తప్పక ఈ కథ(లు) ఉండి తీరుతుందన్నమాట.

అయోధ్యకి రాజు దశరథుడు. రథ గజ పదాతి అశ్వదళాలు, అనుకూల సేవకులు, మంత్రులు, భార్యలు చెప్పలేనంత సంపద. మరి ఇంకా ఇలాంటి ఎన్నో సౌకర్యాలు... అలాగే వై సుఖం- సంతానం లేదు నాకు. ఈ ఇక్ష్వాకు వంశం నాతో ఆగిపోయిన పక్షంలో ఆ అపనింద నామీద పడుతుంది! నాకు సంతానం ఎలా కలుగుతుందని బహిరంగ సభ చేసి దుఃఖించాడాయన. లోకమంతా అనుకుంటుంది - అన్ని భోగభాగ్యాలుంటే ఇంక ఆయనకి చింత ఏమిటి? అని. ప్రతి వ్యక్తికీ ఓ చింతని ఏర్పాటు చేస్తాడు దైవం. కొందరు - నేను పడే కష్టాలింకెవరికీ ఉండవని అంటుంటారు. వాళ్లకి పురాణ జ్ఞానం లేదని ప్రత్యక్షంగా చెప్పుకుంటున్నారన్నమాట. ఆ రోజుల్లో ఎవరైనా దుఃఖిస్తూంటే, ఆ ఇంటికున్న శోకకారణాన్ని ఎవరికైనా చెప్పుకుంటే నేటి కాలంలోలా - దానికి కొంత వీరి పైత్యాన్ని జోడించి - కథలు కథలుగా అందరితోనూ చెప్పుకుని ప్రచారం చేస్తూ వినోదించేవాళ్లు కాదు దాన్ని తమ సమస్యగానే ఆలోచించేవాళ్లు.అందుకే దశరథుణ్ణి అశ్వమేధయాగం చేయవలసిందన్నారు. తీరా యాగం ప్రారంభమయ్యాక పుత్రకామేష్టిని చేయాలన్నారు పురోహితులు.

ఆ మాటని విన్న దశరథుడు - ముందెందుకు చెప్పలేదు. పుత్రకామేష్టి గురించి?... అంటూ చిందులు తొక్కనూ లేదు, ఇదంతా బ్రాహ్మణులు దక్షిణకోసం ఆడుతున్న నాటకం వంచన అని అనుకోనూ లేదు. అలాగే అన్నాడాయన. విశ్వాసః సంపదాం మూలమ్మని ఓ మాట ఉంది సంస్కృతంలో. వైదిక కర్మని చేయించుకోడానికి ముందు బాగా పరిశీలించి ఒకరిని పురోహితునిగా ఎన్నుకోవాలి. ఆ మీదట వారేం చెప్తే చేసుకుంటూ వెళ్లాలి. దశరథునికి ఆ పురోహితులు చెప్పారు - ఒకప్పుడు నువ్వు చేసిన బ్రహ్మహత్య (ఋషిపుత్ర వధ) కారణంగా సంతానం కలగడం లేదు. దానికోసం అశ్వమేధం సరిపోతుందనుకు న్నాం. అయితే బ్రహ్మహత్యాదోషం పోయినా, సంతాన ప్రాప్తి కోసం పుత్రకామేష్టిని చేయాల్సిందేన ని. ఎంత హేతుబద్ధంగా ఉన్నాయీ మాటలు! ఉదాహరణకి ఓ వైద్యుడు రోగికి శస్త్రచికిత్సని అవసరమని చేస్తున్నపుడు, మధ్యలో మీరు అవసరమనగానే తప్పక చేయవలసిందంటామా? కాదా? అదే మరి వైదిక కర్మ వద్ద కొచ్చేసరికి చేయించే పురోహి తుని మీద అనుమానమా? ఆలోచించుకోవాలి. దశర ధుడంగీకరించాడు. యాగాలు రెండూ ముగిసాయి. సంతానా నికి అవకాశం వచ్చింది. దేవతలు కూడా తమ తమ హవిర్భాగాలని తీసుకువెళ్లారు. వైదికుడైన బ్రాహ్మణుణ్ణి విశ్వసిస్తే కలిగే ఫలితమిది. తెలుసుకోవాలి. ఎవరిని ఆశ్రయిస్తే తోవ చూపిస్తాడో ఆ బ్రాహ్మణ నింద సరికాదు.

ఇదేమిటి? దశరథుడొక్కడే కదా అనుకుంటాం! కాదు. కైకమ్మతో వివాహం కాకముందు దశరథుడు కేవలం సంతానం కోసం పరితపిస్తూ సంతానాన్నీయగల భార్య లభిస్తే బాగుండుననుకునే భార్యాన్వేషి (పెళ్లికి ఎదురుచూసే) ఆయన. దీన్ని గమనించే కేకయ మహారాజు - తానొక రాజు అయినప్పటికీ, తన మనుమనికి (కైకా దశరథుల పుత్రుడు) రాజ్యం ఏ తీరుగానూ వచ్చే అవకాశమే లేదని ముమ్మార్తులా తెలిసినప్పటికీ తన మనుమనికే రాజ్యమిచ్చే పక్షంలో తన కూతురైన కైకమ్మని వివాహం చేసుకోడానికి అంగీకరిస్తానన్నాడు. దశరథుడు ఆనాటికి కేవలం భార్యాన్వేషి - పెళ్లికి ఎదురుచూస్తున్న వ్యక్తి. అందుకే ముందు వెనుకలాలోచించకుండానూ, ఆలోచనలోకి వచ్చినా సంతానం కలిగాక చూసుకోవచ్చులే! అనుకుంటూనూ అలాగే! అని అనేసాడు. కైకా వివాహం అయిపోయింది. సంతానం కలిగింది. ఆ సంతానానికీ వివాహాలు అయిపోయాయి. రాజ్య పట్టాభిషేక సందర్భం వచ్చింది. పెద్దసభ చేసి ఎందరో రాముణ్ణి రాజుగా నిశ్చయించారని చెప్తూ భరతుని ఊసుని ఎత్తుకో(లే)ని దశరథుడు రెండో దశరథుడు. అంటే



దశరథునితో వివాహ పూర్వదశ దశరథుడూ, వివాహానంతరం దశరథుడూ అని ఇద్దరయ్యా రు. అంతే. సంకటస్థితి వచ్చింది. నేటిలోకంలో. దశరథుడన్నాడు అందరి సమక్షంలో కైకమ్మతో - త్యజామి - నిన్ను విడిచేస్తున్నానని. ఇదే జరుగుతోందా లేదా ఈ రోజుల్లో! భరతునికి రాజ్యమిచ్చే వీలు లేనే లేదంటూ దశరథుడు గద్దించి మాట్లాడబోతే కైకమ్మ అంది గదా! నువ్వు వరాలనిస్తే అడుగుతున్నానా? లేక నా అంతట నేనే నిర్బంధిస్తున్నానా? ఈ వింటున్న అందరి సాక్షిగా చెప్పు - అని. ఆ మీదట దశరథునికి మిగిలింది కళ్లనిండా కన్నీరే! చెప్పగలిగిన మాటలు - నిట్టూర్పులే! కైకమ్మని దశరథ మంత్రులైన సిద్ధార్థుడు సుమంత్రుడు మొదలైన వారం తా బహిరంగంగా తిట్టారు - మాతర మంగనాః - ఆడపిల్లలందరికీ తల్లి బుద్ధులే వస్తాయి. నీ తల్లి నీ తండ్రిని మానసికంగా చిత్రవధ చేసింది! ఆ లక్షణాలె క్కడికి పోతాయని నేటి లోకంలో కూడా ఎందరో కూతుళ్ల విడాకులకి నేపథ్యం ఆ ఆడపిల్లల తల్లులే అని అర్థమౌతోంది, వార్తాపత్రికలూ ఛానళ్లని లోకాన్నీ గమనిస్తూంటే! ఇక్కడొక ప్రశ్న - ఈ సుమంత్రునికే సిద్ధార్థునికీ కైక తల్లి ప్రవర్తన గురించి తెలుసుకదా! మరి పెళ్లికి ముందే దశరథునితో ఎందుకు చెప్పి ఉండలేదు? - అని. దశరథుడామెని ఇష్టపడ్డాక, స్వయంగా తానే కేకయ రాజుని సంప్రదించాక, ఈ మంత్రులు ఏమీ అనేముంటుంది? గోతిలో పడ్డాక పైకి తీద్దామనే ఊహకాక! మాట్లాడలేకపోయారు. దానికి కారణం జరగాల్సిన నష్టం జరిగిపోయాక పరిస్థితిని చక్కదిద్దాలనే అభిప్రాయంతో పెళ్ళి అయిన తరువాత వచ్చే ఇబ్బందుల నుండి దశరథుణ్ణి పైకి తీసుకువద్దామని అనుకున్నారు.

-డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు, 9866700425

సమస్యలు తీరేదెన్నడు..?!

● మండల కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవల కల్పనకు అడ్డంకులు ● 125 మండలాల్లో భవనాల కొరత ● అనేక మండలాల్లో శాశ్వత సిబ్బంది లేమి ● ఇంకా ఆర్డర్ టూ వర్క్ ● నెట్ వర్క్ నుంచి స్ట్రాంగ్‌రూం దాకా సమస్యలే

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన తహశీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవల కల్పనపై అధికారులు దృష్టి పెట్టడంలేదు. ఉన్నతాధికారుల నిర్వాకంతో మండల స్థాయిలో రిజిస్ట్రేషన్ సేవల కల్పనకు ఇంకా ఏర్పాట్లు పుంజుకోలేదు. కొత్త మండలాలకు కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ సేవలవైపుగా అనువైన చర్యల్లో ఇంకా పురోగతి కనిపించడంలేదు. ఇందుకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు లేకపోగా క్షేత్రస్థాయిలో పనులూ ఊపందుకోలేదు. కొత్తగా 443 మండలాల్లో రిజిస్ట్రేషన్ సేవలను విస్తరించాలన్న ప్రభుత్వ సంకల్పానికి జాప్యం ఎదురవుతోంది. ఇంకా 125 కొత్త మండలాల్లో భవనాల కొరత ఉందని తెలుస్తోంది. రెవెన్యూ కార్యాలయాల నిర్వహణే ఇబ్బందిగా మారిన తరుణంలో కొత్త బాధ్యతలకు పెద్దగా ఆశక్తి కనిపించడంలేదు. 443 మండలాల్లో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవలకు గానూ ప్రత్యేక ఏర్పాట్లును చేయాల్సి ఉంది. ఇవి ఇంకా ఆరంభం కాలేదు. పత్రాలు, స్టాంపు పేపర్ల భద్రతకు స్ట్రాంగ్ రూమును నిర్మించాల్సి ఉంటుంది. ఇంటర్‌నెట్, ఆపరేటర్లు, సిబ్బంది నియామకంలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

సిబ్బంది కేటాయింపులు లేవు...

ధరణి నిర్వహణకు ప్రత్యేకంగా ప్రైవేటు సంస్థను ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసింది. ఒక అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ నియామకం చేయాల్సిన పని మిగిలిపోగా, ధరణికి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. కొత్తగా ఏర్పాటైన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల్లో సిబ్బంది సర్దుబాట్లు, ఆర్డర్ టూ సర్వ్ పద్ధతిలో సిబ్బంది కేటాయింపులు జరిగాయి. కానీ ఇంత వరకు పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం లేకుండా పోయింది. దీంతో అనేక సమస్యలు వస్తున్నాయి. ఈ తరుణంలో కొత్త బాధ్యతలను కట్టబెడితే ఉద్యోగులనుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తున్నది.

సాంకేతిక సమస్యలు కూడా...

తహశీల్దార్లకు రిజిస్ట్రేషన్ అధికారాలను మార్చి 11నుంచే అమలులోకి తేవాలని ప్రభుత్వం తొలుత ప్రతిపాదించింది. కానీ పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఇతరత్రా సమస్యలతో ప్రభుత్వ నిర్ణయానికి అనేక సమస్యలు ఎదురయ్యాయి. రిజిస్ట్రేషన్లకు అవసరమైన సాంకేతిక సమస్యలు అంత సులువుగా తీరేవి కావని ఇరు శాఖలు అంచనా వేస్తున్నాయి. రిజిస్ట్రేషన్ నెట్‌వర్క్ సాంకేతికతను తహశీల్దార్ కార్యాలయాలకు అనుసంధానం అంత సులువుగా జరగదని తెలుస్తోంది. ఇప్పుడున్న 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నెట్‌వర్క్‌ను మరో 473 కార్యాలయాలకు విస్తరించడం ఇబ్బందిగా మారనున్నదని తెలిసింది.

సర్వర్‌పై భారం...

ఉమ్మడి రాష్ట్రంలో జాయింట్‌గా కొనసాగించిన సర్వర్‌తో మూడున్నరేళ్లుగా రిజిస్ట్రేషన్ల శాఖ అనేక ఇబ్బందులను ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో అడ్డంకులను అధిగమించేందుకు సొంత మెరుగైన సర్వర్ దిశగా ప్రయత్నాలు చేసింది. ఇప్పటివరకు కొనసాగించిన పాత సర్వర్‌తో గత ఆరునెలలుగా అవాంతరాలు, ఇబ్బందులు ఎదురయ్యాయి. కీలక సమయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆన్‌లైన్ ఇబ్బందులు అనేక సమస్యలను సృష్టించాయి. అనేక సందర్భాల్లో ఆన్‌లైన్ సర్వర్ పనిచేయక రాష్ట్రంలోని 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో క్రయ విక్రయాలకు చెందిన రిజిస్ట్రేషన్లు గంటల తరబడి ఆలస్యమవడం నిత్యకృత్యమైంది. ప్రతిష్టాత్మక కార్డ్ విధానంలో సర్వర్ సరిగా పనిచేయని కారణంగా అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న ఈ శాఖ సర్వర్‌ను సొంతంగా అప్‌డేట్ చేసుకున్నది. ఒరాకిల్ ఎక్సా డాటా హైస్పీడ్ స్టాండ్ మిషీన్‌తో నూతన సర్వర్‌ను గతేడాది సమకూర్చుకున్నారు. 7 టెరా బైట్ల గరిష్ట సామర్థ్యంతో గచ్చిబౌలిలోని స్టేట్ డేటాసెంటర్‌లో సెంట్రల్ సర్వర్‌ను నెలకొల్పారు. నెట్‌వర్క్ వేగవంతంలో భాగంగా రెయిల్ టెల్ నెట్‌వర్క్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఎంపిఎల్ఎస్ టెక్నాలజీ ద్వారా అన్ని ఎస్ఆర్‌వోలను అనుసంధానించారు. రైల్వే శాఖకు చెందిన రైల్‌టెల్ సంస్థ నెట్‌వర్క్ అందజేస్తోంది. 141 కార్యాలయాల్లో ప్రతీ క్రయవిక్రయ సమాచారం వీడియో రికార్డింగ్ చేసే సదుపాయం కూడా అమలులోకి తెచ్చారు. ఇందుకు ప్రతీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రెండు సీసీ కెమెరాలను రిజిస్ట్రేషన్ల శాఖ సమకూర్చింది. ఆధార్ లింకేజీ తర్వాత ఇప్పుడు కొత్తగా క్రయ విక్రయదారులతోపాటు సాక్షులు సంతకాలు చేసే అంశం వరకు అంతా వీడియో రికార్డు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఈ ప్రక్రియను కొనుగోలు దారుకు సీడి రూపంలో ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పుడీ సేవలను 473 కార్యాలయాలకు కొత్తగా విస్తరించాల్సి ఉంటుంది. ఐటీ శాఖ అందించే స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (స్వాన్)తోనే సరిపెట్టుకునేలా కూడా కార్యాచరణ చేస్తున్నారు.

సీఎం హామీలు అమలు దిశగా సింగరేణి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి యాత్ర సంద ర్భంగా ఇచ్చిన హామీలపై కార్యాచరణకు పూనుకున్నట్లు యాజమాన్యం శనివారం ప్రకటించింది. ముఖ్యమంత్రి ప్రకటించిన హామీలలో ప్రధానంగా కారుణ్యనియామకాల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటుచేస్తూ ఉత్తర్వులు జారీచేశామని, వచ్చే వారం నుండి ఈ బోర్డు సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్మికులకు నీటిబిల్లు, విద్యుత్ బిల్లు చెల్లింపులో పూర్తిగా మినహాయించాలని సిఎం ఆదేశించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసింది. కార్మికులకు కొత్తగా మరో పదివేల క్వార్టర్లు యాజమాన్యం నిర్మిస్తుందని సిఎం ఇచ్చిన హామీమీద తక్షణమే సింగరేణి సివిల్ శాఖ సమావేశమై రూ.100 కోట్లు మంజూరుచేసింది. వీటితో ముఖ్యమంత్రి సూచించిన విధంగా 400విశాల క్వార్టర్లు నిర్మించబోతున్నామని, మిగిలినవి దశలవారీగా నిర్మిస్తామని యాజమాన్యం వెల్లడించింది. కార్మికసంక్షేమం విషయంలో సిఎం ఆదేశాలను, ప్రకటనలను తు.చ.తప్పకుండా అమలుచేస్తున్నామని పేర్కొంది.

కేటీఆర్‌కు నేతన్నల కృతజ్ఞతలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేసినందుకు చేనేత వర్గానికి చెందిన పలువురు నేతలు మంత్రి కేటీ రామారావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. చేనేత కార్మికులకు ఉన్న రూ.20 కోట్ల వ్యక్తిగత రుణాలను రద్దు గత ఏడాది డిసెంబర్‌లో తీసుకున్న నిర్ణయాన్ని 2010 మార్చి వర్తించేలా సవరించి తాజాగా ప్రభుత్వం జీవో విడుదల చేసింది. అలాగే అదనంగా మరో రూ.40 కోట్లను చేనేత రంగానికి విడుదల చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చేనేత రంగం ప్రముఖులు, కార్మికులు శనివారం అసెంబ్లీలోని మంత్రి చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, మెమొంటోను బహూకరించారు. అనంతరం చేనేత వర్గం ప్రముఖ నేత జెల్లా మార్కండే మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయంవల్ల 9వేల మంది చేనేత కార్మికులకు లబ్ధి పొందుతారని, అలాగే రుణాలు తీసుకున్న వారిపై బ్యాంకు ఒత్తిడిలు తగ్గుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత ప్రతినిధులు దాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణలో ప్రథమస్థానం: కేకే

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బాలల సంరక్షణలో తెలంగాణ రాష్ట్రం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో ఉందని ఎంపి కె.కేశవరావు వెల్లడించారు. శనివారం బాలల పూరిత తెలంగాణ అన్న అంశంపై మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో కేశవరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలస్నేహ పూరిత తెలంగాణ ను మెరుగు పరచటంలో ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తున్నారు. ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ బాలల సంక్షేమంపై సమగ్ర పరిశోధన, గణన ఆవశ్యకత ఉందన్నారు. ఎంపి గుత్తా సుఖేందర్ రెడ్డి , జి.వినోద్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో ఎన్నికల కోలాహలం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉమ్మడి హైకోర్టులో ఎన్నికల కోలాహలం నెలకొంది. తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఈ నెల 29న జరుగనున్నాయి. వివిధ పదవులకు నామినేషన్ పత్రాల సమర్పణ, పరిశీలన, ఉపసంహరణ గడువు ముగిసింది. దీంతో రంగంలో ఉన్న అభ్యర్థులు ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. ఆన్ లైన్‌లో వాయిస్ మెయిల్ సందేశాలతో ఓటర్లను ఆకర్షించే యత్నం చేస్తున్నారు. న్యాయవాదులను వ్యక్తిగతంగా కలిసి ఓట్లు వేయాలని, మద్దతు తెలపాలని అర్థిస్తున్నారు. ఈ కార్యవర్గం పదవీ కాలం ఒక సంవత్సరమే అయినప్పటికీ అభ్యర్థులు ప్రచారాన్ని మాత్రం అదరగొడ్తున్నారు. ప్రచార గడువు బుధవారం ముగియనుంది. గురువారం ఉదయం 10-30 నుంచి సాయంత్రం 4-30 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు గురువారం రాత్రికి వెలువడే అవకాశం ఉంది.

బీసీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారు ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యక్తులు, సొసైటీలకు చెందిన వారు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్టు శనివారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. అర్హులైన బీసీలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ. లక్ష వరకు యూనిట్ కాస్టుకు రూ. 80 వేలు సబ్సిడీ, రూ. 2 లక్షలకు 70 శాతం సబ్సిడీ, అంతకంటే ఎక్కువయితే 60 శాతం సబ్సిడీ లేదా రూ. 5 లక్షలు సబ్సిడీని అమలు చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

సమరానికి సిద్ధమైన పంతుళ్లు

● 54 సంఘాలు కలిసి జేసీటీయూగా ఏర్పాటు

● ఎస్ఎస్‌సీ స్పాట్ బహిష్కరణకు నిర్ణయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రభుత్వ పాఠశాలల పంతుళ్లు ప్రభుత్వంపై సమరానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి మూడు ఉపాధ్యాయ జేఏసీలు కలిసి జాయింట్ కౌన్సిల్ ఆఫ్ టీచర్స్ యూనియన్(జెసిటియు)గా ఆవిర్భవించింది. శనివారం మూడు జేఏసీల్లోని 54 సంఘాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. సమావేశం అనంతరం జెసిటియు ఏర్పాటు చేసుకున్నట్టు నాయకులు తెలిపారు. శనివారం జరిగిన సమావేశానికి పి సరోత్తంరెడ్డి, చావ రవి, భుజంగరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 2 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి మూల్యాంకనాన్ని బహిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్టు నాయకులు తెలిపారు. సమావేశంలో 30 మందితో స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కొండల్ రెడ్డి, ఈ రఘునందన్, చెన్నయ్య, రఘుశంకర్‌రెడ్డి, వేణుగోపాల స్వామి, రాధాకృష్ణ, ఎస్ లక్ష్మారెడ్డి, రాజన్న, టి విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణకు కార్యాచరణ

● విపత్తుల నిర్వహణ కమిషనర్ ఆర్‌వీ చంద్రవదన్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : వడగాలులతో సంభవించే అనారోగ్య సమస్యల నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని విపత్తుల నిర్వహణ కమిషనర్ డాక్టర్ ఆర్‌వి చంద్రవదన్ అన్నారు. వడదెబ్బకు గురైన వారికి తగిన సమయంలో నివారణ, సహాయం అందించేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరమని ఆయనన్నారు. తెలంగాణలో వడగాలులతో ఏర్పడే తీవ్రమైన పరిసితులను తట్టుకునే అంశంపై తెలంగాణ డవలప్‌మెంట్ ప్యానల్ సొసైటీ, యూనిసెఫ్‌కు చెందిన ఐఎండి హైదరాబాద్, భారతీయ వాతావరణ సొసైటీ శనివారం సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహించాయి. ఈ వేసవిలో వడగాలులు తీవ్రంగా ఉండే సూచనలు ఉన్నందున విపత్తు ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో చర్చించారు. వడగాలులు, వడగండ్ల వాన, పిడుగులు పడినపుడు ప్రజలను, పంటలను కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వడగాలులు తీవ్రంగా ఉన్నపుడు ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలర్ కోడ్‌ను సూచించే విధంగా ఈట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. బహిరంగ ప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అవగాహన క్యాంపుల్లో మందులు అందుబాటులో ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. గత ఏడాది హైదరాబాద్‌లో 46.1 డిగ్రీలు, ఖమ్మంలో 48 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలో గత పది రోజుల నుంచి వడగాలులు వీస్తుండగా, భవిష్యత్తులో వీటి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉండాలని ఈ సమావేశంలో సూచించారు. 2015లో 541 మంది, 2016లో 324 మంది వడదెబ్బకు గురై మరణించారు. ఇందులో ఎక్కువగా నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లోనే ఎక్కువ మంది ఉన్నారు.

ఉత్సాహంగా పల్లెపల్లెకు టీ.టీడీపీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలుగుదేశం పార్టీ తెలంగాణలో చేపట్టిన పల్లె పల్లెకు తెలుగుదేశం ఆదివారంతో ముగియనుంది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్‌టి రామారావు వర్ధంతి రోజు జనవరి 18న ప్రారంభించిన పల్లెపల్లెకు తెదేపా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కమిటీలు ఏర్పాటు చేసుకుని గ్రామాలు, మండల స్థాయిలో దృష్టికేంద్రీకరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీని పటిష్టం చేసేందుకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు నాయకులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లో పల్లెపల్లెకు తెదేపా, పట్టణాల్లో వాడవాడలా తెదేపా, హైదరాబాద్‌లో ఇంటింటికి తెదేపా పేరుతో నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించారు. బస్తీలు, గ్రామాల్లోని ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల కూడళ్ళలో సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంపట్ల నాయకులు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

కార్పొరేట్‌కు పోటీగా గురుకులాలు

● సమ్మర్ సమ్‌రాయ్ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తాత్కాలిక ఉపశమనమే లభిస్తుందని, అనే ఉన్నతమైన విద్యతో శాశ్వత పరిష్కారం కలుగుతుందని ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఇతర వర్గాలతో సమానంగా ఎస్సీ విద్యార్థులు సుశిక్షితులుగా రూపొందించేందుకే ప్రభుత్వం సమ్మర్ సమ్‌రాయ్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. శనివారం రవీంద్ర భారతిలో ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్సీ గురుకులాల పాఠశాలల విభాగం ఆధ్వర్యంలో పైడి జయరాజ్ నిర్వహించిన 'సమ్మర్ సమ్‌రాయ్' ఐదో సంవత్సర మినీ ప్రివ్యూ థియేటర్ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాలయాలు వేసవి సెలవులలో విహార యాత్రలు చేస్తుంటే.. ప్రభుత్వ గురుకులాల్లోని విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకోవడంలో భాగంగా విజ్ఞాన యాత్రలు చేపడుతున్నారని తెలిపారు. ఎస్సీ అభివృద్ధి శాఖ, గురుకులాలు కలిసి గత నాలుగేళ్లుగా సమ్మర్ సమ్‌రాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. డాక్టర్ బాబాసాహేబ్ కలలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. కార్పొరేట్ విద్యను తలదన్నే రీతిలో గురుకులాలు విద్యను అందిస్తున్నందునే ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసం పెరిగిందన్నారు. ఇప్పుడు ఒక్కో సీటుకు దాదాపు ఐదుగురు పోటి పడుతున్నారని తెలిపారు. అశాస్త్రీయమై బోధనల నుంచి విద్యార్థులు బయటపడేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు అద్భుత ఫలితాలు వస్తున్నట్లు చెప్పారు.

ఆ స్థితిగతులను సీఎం కేసీర్ ఆధ్యయనం చేసిన మీదటనే బృహత్ ప్రణాళికలను రూపొందించారని, తద్వారా భావితరాలకు చక్కటి విజన్ అందిచారని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీ పరీక్షల శిక్షణలతో పాటు వృత్తి విద్య నైపుణ్యం కోర్సులతో పాటు క్రీడా నైపుణ్య క్యాంపులన్ని కలిపి మొత్తం 57 క్యాంపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ క్యాంపులలో 50 వేల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రసాద్, గురుకులాల కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

ప్రజాకర్షక పథకాలతో ప్రజల్లోకి

● 1 నుంచి 10 వరకు రెండో విడత కాంగ్రెస్ బస్సుయాత్ర

● రెండు రోజుల్లో సమావేశం కానున్న ముఖ్యనేతలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు గాను ఇంకా ఏమి చేయాలనే అంశంపై కసరత్తు మొదలుపెట్టింది. ప్రజాకర్షణ పథకాలతో ప్రజల ముందుకు వెళ్లాలని నిర్ణయానికి వచ్చింది. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ ఇచ్చిన హామీల కంటే.. మెరుగైన పథకాలను అందిస్తామని ప్రజలకు వివరించాలనే యోచనలో హస్తం పార్టీ నేతలు ఉన్నారు. అందుకు ఏప్రిల్ 1 నుంచి 10 వరకు చేపట్టే రెండో విడత బస్సుయాత్రను సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలు, టీఆర్ఎస్ పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించడం ద్వారా పార్టీకి మరింత ప్రయోజన ఉంటుందని భావిస్తున్నారు. ప్రధానంగా ఇళ్ల నిర్మాణం, పెన్షన్ పథకంలో పాటు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రైతు రుణ మాఫీ, వివిధ పంటలకు గిట్టుబాటు ధర, మహిళా సాధికారత, నిరుద్యోగ భృతితో పాటు తదితర అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలనే అభిప్రాయంతో ఉన్నారు.

కాగా మొదటి విడత బస్సుయాత్రలో గత ఎన్నికల్లో టీఆర్ఎస్ ఇచ్చిన రెండు పడుక గదుల ఇళ్ల నిర్మాణం హామీని ప్రభుత్వం నేరవేర్చలేదని, రైతు రుణాలు కూడా సకాలంలో విడుదల చేయకపోవడంతో వడ్డీలకే సరిపోయినట్లు కాంగ్రెస్ నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. అయితే ప్రభుత్వంపై విమర్శలు చేసుకుంటూ పోవడమే కాకుండా అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే అంశాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలని అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వచ్చారు. అందులో భాగంగానే మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి అధ్యక్షతన 40 మందితో కూడిన ఒక కమిటిని టీ పీసీసీ అధ్యక్షుడు నియమించారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య శ్రీ పథకం పార్టీకి మంచి పేరు తెచ్చిందని గుర్తు చేస్తున్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రెండు పడుక గదుల ఇళ్ల నిర్మాణం పథకాన్ని ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి వెళ్లలేదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపైన ప్రజల్లో కూడా ప్రభుత్వంపైన వ్యతిరేకత ఉన్నదని, ఇలాంటి సమయంలో ఇళ్ల నిర్మాణంపైన మెరుగైన ప్రకటన చేస్తే నుంచి సానుకూలత వస్తుందని పార్టీ సీనియర్ నేత అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను కూడా ఇస్తామనే హామీని ఇవ్వాలనే అభిప్రాయానికి వచ్చారు. వీటన్నింటిపైన ఒకటి, రెండు రోజుల్లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అధ్యక్షతన వేసిన కమిటితో పాటు ముఖ్యనేతలు సమావేశంపై చర్చించే అవకాశం ఉంది.

కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల అంశాలతో పాటు ఇటీవలనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఇద్దరు ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు, సమావేశాల మొత్తం ప్రధాన ప్రతిపక్షనేత, మండలిలో విపక్షనేతతో సహా కాంగ్రెస్ సభ్యుల బహిష్కరణ అంశాలను కూడా ప్రజలకు వివరించనున్నారు. శాసన సభ్యుల సభ్యత్వాలను రద్దు చేయడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ జరగలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రజా సమస్యలపై వెల్‌లోకి వెళ్లి సభ్యులు నిరసనలు తెలిపే హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శలు చేస్తున్నారు.

బస్సుయాత్ర రూట్ మ్యాప్..

ఇదిలా ఉండగా 10 రోజుల పాటు సాగే రెండో విడత బస్సుయాత్ర రామగుండంలో ప్రారంభమై పూర్వపు ఖమ్మం జిల్లాలోనే వెంకటాపూర్‌లో ముగుస్తుంది. ఏప్రిల్ 1న సాయంత్రం 6 గంటలకు రామగుండం, 2న సాయంత్రం 6 గంటలకు పెద్దపెల్లి, 3న మధ్యాహ్నం 1 గంటకు మంథని, సాయంత్రం 6 గంటలకు భూపాలపల్లి, 4న మధ్యాహ్నం వరంగల్ జిల్లా ములుగు, సాయంత్రం పరకాల, 5న మధ్యాహ్నం వరంగల్ తూర్పు, సాయంత్రం వరంగల్ పశ్చిమ, 6న మధ్యాహ్నం వర్ధన్నపేట్, సాయంత్రం నర్సంపేట్, 7న మధ్యాహ్నం స్టేషన్‌ఘన్‌పూర్, సాయంత్రం పాలకుర్తి, 8న మధ్యాహ్నం డోర్నకల్, సాయంత్రం మహబూబాబాద్, 9న మధ్యాహ్నం ఇల్లెందు, సాయంత్రం పినపాక, 10న మధ్యాహ్నం భద్రాచలం, సాయంత్రం వెంకటాపూర్‌లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు.

వరంగల్ అభివృద్ధికి చైనా తోడ్పాటు

● నగరంలో పర్యటించిన చైనా బృందం



చైనా బృందంతో సమావేశమైన కలెక్టర్, కమిషనర్, మేయర్

వరంగల్, ప్రభన్యూస్ బ్యూరో : వరంగల్ మహా నగర అభివృద్ధిలో తమ దేశానికి చెందిన కంపెనీలు భాగస్వాములవుతారని చైనాకు చెందిన వ్యాపార సంస్థలు వెల్లడించాయి. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వరంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఇది తమకు ఎంతగానో నచ్చిందని వెల్లడించారు. త్వరలోనే వరంగల్‌లో వ్యాపార కార్యకలాపాలు ప్రవేశపెడతామని తెలిపారు. శనివారం చైనా దేశానికి చెందిన పేరొందిన కంపెనీల బృందం వరంగల్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకున్నది. స్మార్ట్ సిటీ ఇతర ప్రాజెక్టుల వివరాలను నగర కమిషనర్ గౌతమ్, మేయర్ నరేందర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చైనా బృందానికి వివరించారు.

చైనా ఛాంబర్ ఆఫ్ కామర్స్ మిషనరీ, ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ ప్రతినిధి షియోంగ్‌హాంగ్, ఇండో చైనా ఎకనామిక్ కౌన్సిల్ బృందం సెక్రటరీ ఇర్ఫాన్‌లతో పాటు మరికొంత మంది సభ్యులు నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో చైనా బృందంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ నగరం చారిత్రాత్మకంగానే కాకుండా ఎన్నో రంగాల వ్యాపారాలకు, పెట్టుబడులకు అనువైన నగరమన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డును పరిశీలించిన చైనా బృందానికి కుడా కార్యాలయంలో స్మార్ట్ సిటీ, ఇతర ప్రాజెక్టు వివరాలను అధికారులు వివరించారు. హైదరాబాద్ నుంచి వరంగల్ రహదారిని ఇండస్ట్రీయల్ కారిడార్‌గా అభివృద్ధి పర్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకు తగ్గట్టుగా చైనా కంపెనీ ప్రతినిధులు తమ వ్యాపారాలను ప్రారంభించుకోవచ్చని మేయర్ నరేందర్ సూచించారు. వరంగల్ నగరాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి పర్చాలన్న ఆలోచనకు చైనా కంపెనీలు తమ టెక్నాలజీని, ఐడియాలను తెలియజేసిందిగా మేయర్ కోరారు. టూరిజం హబ్ కోసం చైనా బృందం తమ ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుంటామన్నారు.

అనంతరం అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి కాటా మాట్లాడుతూ వరంగల్‌లో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇస్తున్న నిధులను, మానవ మల, మూత్ర వ్యర్థాల శుద్దీకరణ ప్లాంటు గురించి ప్రధాన నాలాల సుందరీకరణ, స్మార్ట్‌రోడ్స్, సోలార్ ప్లాంటు తదితర అభివృద్ధి పనుల గురించి చైనా కంపెనీల బృందానికి వివరించారు. కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో చైనా వారి సహాయ సహకారాలను సరికొత్త ఆలోచనలను స్వాగతిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ వీసీ గౌతమ్ మాట్లాడుతూ రోజు రోజుకు వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరానికి చైనా నుంచి టాప్ 20 కంపెనీలు అధ్యయనం చేయడానికి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండో చైనా ఎకనామిక్ కౌన్సిల్ బృందం సెక్రటరీ ఇర్ఫాన్, సభ్యులు వివిధ కంపెనీల ప్రతినిధులు, కుడా పీఓ అజిత్‌రెడ్డి, లీ అసోసియేషట్స్ ప్రతినిధులు ఎంహెచ్ఓ రాజారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రక్త భద్రత పట్ల అప్రమత్తం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దాతలనుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచటంలో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ అన్నం విశాల హెచ్చరించారు. స్టార్ హాస్పటల్‌లో శనివారం హీమో విజిలెన్స్ అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాల మాట్లాడుతూ రక్తదానంతో ప్రారంభించి ఆ రక్తాన్ని అదులోని అంశాలను ప్రాసెస్ చేయడం, దానిని అవసరమైన వారి శరీరంలోకి ఎక్కించడం వంటి రక్తమార్పిడికి సంబంధించిన మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించించే విధానాల కలయికే హీమోవిజిలెన్స్‌గా పేర్కొన్నారు. వైద్య చికిత్స ప్రక్రియలో మార్పిడి కొరకు ఉపయోగించే రక్తాన్ని భద్రపరిచేందుకు అవసరమైన విధానాలు, జాగ్రత్తలకు సంబంధించిన అవగాహనను, పరిజ్ఞానాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. డ్రగ్స్ కంట్రోల్ డిప్యూటి డైరెక్టర్ డా.బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోని బ్లడ్ బ్యాంకులన్నీ ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించవలసిన అవసరం ఉందన్నారు. స్టార్ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ కన్సల్టెంట్ డా.ఇర్ఫానా నిఖత్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేసే రక్తదాతకు కూడా అప్రమత్తత, జాగ్రత్త అవసరం అన్నారు.

జర్నలిస్టులను ఆరోగ్యశ్రీలో కలపొద్దు

● టీయూడబ్ల్యూజే సలహాదారుడు శ్రీనివాస్‌రెడ్డి

145	471	పట్టా	ఖుష్కీ	332.927	నివాస గృహములు (ప) కాకుమాను నారాయణ రెడ్డి తండ్రి కనకారెడ్డి (అ)	ఉ: జి.పి.రోడ్ ద: జి.పి. రోడ్ తూ: ఆర్.అండ్.బి.రోడ్ ప: సొంతం స్థలం	ఆర్.సి.సి. గదులు-2 వరండా, ఖాళీ స్థలం, ప్రహరీ గోడ జామ చెట్టు-01 పెద్ద గేటు,బావి-1
146	471	పట్టా	ఖుష్కీ	175.463	నివాస గృహములు (ప) పాల్వాయి సంధ్యారాణి భర్త నర్సింహారావు (అ)	ఉ: వారి సొంతం ద: జి.పి. రోడ్ తూ: ఆర్.అండ్.బి.రోడ్ ప: సింగా రెడ్డి సామ్రాజ్యం	ఆర్.సి.సి. ఇల్లు గది(1), పెంకుటిల్లు గది(1),వసారా, ఎ.సి.సి.గది(1) కొబ్బరిచెట్టు-01 సపోట చెట్టు-01 వేప చెట్టు-01
147	552	పట్టా	ఖుష్కీ	0.04 1/4	గరిడేపల్లి పుల్లయ్య తండ్రి రామయ్య (ప) శెట్టి లక్ష్మి భర్త రామకృష్ణ (అ)	ఉ: పాత గ్రామ కంఠం ద: పాత గ్రామ కంఠం తూ: 553 ప: పాత గ్రామ కంఠం	లేవు
148	552	పట్టా	ఖుష్కీ	0.03 1/4	గరిడేపల్లి పుల్లయ్య తండ్రి రామయ్య (ప) శెట్టి సత్యావతి భర్త అప్పారావు (అ)	ఉ: పాత గ్రామ కంఠం ద: పాత గ్రామ కంఠం తూ: 553 ప: పాత గ్రామ కంఠం	తాడి చెట్టు-01 ఈత చెట్టు-01 తుమ్మ చెట్టు-01
149	467	పట్టా	ఖుష్కీ	175.463	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) పాల్వాయి సంద్యారాణి భర్త నరసింహరావు (అ) సుగల్లా నాగమణి భర్త శ్రీహరి రావు (అ) తోట రాజ్యలక్ష్మి భర్త ఆదిత్య (అ)	ఉ:ఇరుకుల శ్రీనివాసరావు ద: పాల్వాయి సంధ్యారాణి తూ: ఆర్.అండ్.బి.రోడ్ ప: సింగారెడ్డి సామ్రాజ్యం	ఆర్.సి.సి. గదులు (1), పెంకుటిల్లు గది (1), ఎ.సి.సి. గది(1),కొబ్బరి చెట్టు-01 సపోటాచెట్టు-01 వేపచెట్టు-01
150	467	పట్టా	ఖుష్కీ	175.463	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) ఇరుకుల శ్రీనివాసరావు కు గార్డియన్గా కృష్ణమూర్తి(అ)	ఉ: చీకుల లక్ష్మ రెడ్డి ద: పాల్వాయిసంధ్యారాణి తూ: ఆర్.అండ్.బి.రోడ్ ప: సింగారెడ్డి పద్మ	ఖాళీస్థలం కొబ్బరిచెట్లు-03 సపోటచెట్టు-01 వేపచెట్టు-01
151	467	పట్టా	ఖుష్కీ	404.866	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) చీకుల లక్ష్మారెడ్డి తండ్రి వీరారెడ్డి (అ)	ఉ: జి.పి. రోడ్ ద:ఇరుకులశ్రీనివాసరావు తూ: ఆర్.అండ్.బి.రోడ్ ప: సింగారెడ్డి పద్మ	ఆర్.సి.సి. రెండు అంతస్తుల భవనం,గదులు-4,ఎ.సిసి. రేకుల గదులు-2, బావి-1, బోరు-1, నిమ్మచెట్టు-1 వేపచెట్లు-3 గేట్లు
152	467	పట్టా	ఖుష్కీ	32.292	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) సురబి రవి తండ్రి వెంకటేశ్వర్లు (అ)	ఉ: జి.పి. రోడ్ ద: జి.పి. రోడ్ తూ: జి.పి. రోడ్ ప: స్వంత స్థలం	జామ చెట్టు-01 చిన్న గేటు ప్రహరీ
153	467	పట్టా	ఖుష్కీ	27.185	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) దేవర శెట్టి సత్యనారాయణ రెడ్డి తండ్రి నాగిరెడ్డి (అ)	ఉ: చీకుల పెద్ద హనుమరెడ్డి ద: జి.పి.రోడ్ తూ: ఆర్.అండ్.బి. రోడ్ ప: జి.పి. రోడ్	ఎ.సి.సి. గది-1 వేపచెట్టు-01
154	467	పట్టా	ఖుష్కీ	142.089	గునుగుకుల కనికిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి (ప) చీకుల పెద్ద హనుమరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి (అ)	ఉ: చీకులు చిన్న హనుమరెడ్డి ద: దేవరసెట్టి సత్యనారాయణ తూ : ఆర్.అండ్.బి.రోడ్ ప: జి.పి.రోడ్	రెండు ఏ.సి.సి గదులు-2 వసారా రేకులు
155	467	పట్టా	ఖుష్కీ	142.089	గునుగుకుల కనికిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి (ప) చీకుల చిన్న హనుమరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి (అ)	ఉ: కురుకుంట్ల వీరమ్మ ద: చీకుల పెద్ద హనుమరెడ్డి తూ : ఆర్.అండ్.బి.రోడ్ ప: జి.పి.రోడ్	ఏ.సి.సి గదులు-2 వసారా రేకులు జామచెట్టు-01 బోరు-1
156	467	పట్టా	ఖుష్కీ	55.972	గునుగుకుల కనికిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి (ప) దుంప్ప సులోచన భర్త నాగిరెడ్డి (అ)	ఉ: కురుకుంట్లజనార్ధన్ రెడ్డి ద: చీకుల చిన్న హనుమరెడ్డి తూ : కురుకుంట్ల వీరమ్మ ప: సొంతస్థలం	ఆర్.సి.సి గదులు-2 ప్రహరీగోడ
157	467	పట్టా	ఖుష్కీ	88.935	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) కనుకుంట్ల జనార్ధన్ తండ్రి రాంరెడ్డి (అ)	ఉ: నందుల విజయ ద: దుంప్ప సులోచన తూ: కురుకుంట్ల వీరమ్మ ప: సొంత స్థలం	ఆర్.సి.సి గది - 1 ప్రహరీగోడ
158	467	పట్టా	ఖుష్కీ	303.348	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) కురుకుంట్ల ధర్మా రెడ్డి తండ్రి రాంరెడ్డి (అ)	ఉ: నందుల ఉషారాణి ద: చిన్న హనుమరెడ్డి తూ: ఆర్.ఆండ్.బి. రోడ్ ప:కురుకుంట్ల జనార్ధాన్రెడ్డి	ఆర్.సి.సి గదులు-2 జామచెట్టు-01 ఖాళీ స్థలం
159	467	పట్టా	ఖుష్కీ	662.459	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) నందుల ఉషా భర్త నర్సింహమూర్తి (అ) నందుల విజయ భర్త సోమశేఖర్ (అ)	ఉ: మరు ఇందిరమ్మ ద: కురుకుంట్ల వీరమ్మ తూ: ఆర్.ఆండ్.బి. రోడ్ ప: సొంత స్థలం	ఆర్.సి.సి గదులు-3 ఖాళీస్థలం ప్రహరీ గోడ వేపచెట్లు-02 జామచెట్లు-04
160	467	పట్టా	ఖుష్కీ	927.466	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) మర్రు హనుమంతరావు తండ్రి వీరయ్య (అ)	ఉ:గునుకుల గోపాల్రెడ్డి ద: నందుల ఉషారాణి తూ: ఆర్.ఆండ్.బి. రోడ్ ప: సొంత స్థలం	ఖాళీస్థలం బోరు-1 కొబ్బరిచెట్లు-2 దానిమ్మ చెట్లు-02 వేపచెట్లు-03 టేకుచెట్లు-02 ఎర్రచందనం-02 తుమ్మచెట్టు-01
161	467	పట్టా	ఖుష్కీ	322.164	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) గునుగుకుల గోపాల్ రెడ్డి తండ్రి కనకారెడ్డి (అ)	ఉ:రెడ్డిమళ్ళ వెంకట్రామరెడ్డి ద: మర్రు ఇందిరమ్మ తూ: ఆర్.ఆండ్.బి. రోడ్ ప: సొంత స్థలం	ఖాళీస్థలం
162	467	పట్టా	ఖుష్కీ	261.766	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) రెడిమళ్ళ వెంకటరాంరెడ్డి తండ్రి వీరా రెడ్డి (అ)	ఉ: జి.పి. రోడ్ ద: జి. గోపాల్ రెడ్డి తూ: ఆర్.ఆండ్.బి. రోడ్ ప: జి.గోపాల్ రెడ్డి	ఖాళీస్థలం
163	467	పట్టా	ఖుష్కీ	719.842	గునుగుకుల కనికి రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (ప) గునుకుల గోపాల్ రెడ్డి తండ్రి కనకా రెడ్డి (అ) గునుకుల వెంకట రెడ్జి తండ్రి కనకా రెడ్డి (అ)	ఉ: జి.పి. రోడ్ ద: జి.పి. రోడ్ తూ: ఆర్.ఆండ్.బి. రోడ్ ప: సొంత స్థలం	ఖాళీస్థలం వేపచెట్లు-04
	మొత్తం ఎ.గుం			27.35 1/7			

ఇట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013 సెక్షన్ 11(1) ప్రకారము సంబంధిత భూయజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములో జిల్లా కలెక్టర్, సూర్యాపేట, భూసేకరణ అధికారి మరియు సంయుక్త కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండలాధికారి, కోదాడ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సూర్యాపేట వారు భూసేకరణ అధికారి, సంయుక్త కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములలో ప్రవేశించి సర్వే భూమి కొలతలకు చేసుకొనుటకు మరియు ఇత్యాధి పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటన ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/తాకట్లకు మొదలగు లావాదేవీలు లాంటి చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులు ఏదైనా అభ్యంతరమలు ఉన్న యెడల చట్టంలోని సెక్షన్-(15) ప్రకారం జిల్లా కలెక్టర్, సూర్యాపేట/భూసేకరణ అధికారి మరియు సంయుక్త కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గార్లకు ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినములలోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా ఆధారముల యుక్తముగా తెలియజేయవలసి యున్నది.

సం/- డి.సంజీవరెడ్డి

జిల్లా సంయుక్త కలెక్టర్ / భూసేకరణ అధికారి, సూర్యాపేట జిల్లా



అసెంబ్లీ సమావేశాలు

మినీ ట్యాంక్‌బండ్ తరహాలో చెరువులు

● రూ.287 కోట్లతో సుందరీకరణ: హరీష్‌రావు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక చెరువును మినీట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. గత పాలకులు చెరువుల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల అనేక చెరువుల కబ్జాలకు గురయ్యాయని తెలిపారు. అందుకే తెరాస రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు అధిక ప్రాధ్యానతను ఇస్తోందన్నారు. శనివారం శాసనమండలిలో సభ్యులు పూలరవీందర్, కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి హరీష్‌రావు సమాధానమిచ్చారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకుగానూ 90 సెగ్మెంట్లలో చెరువుల అభివృద్ధి పనులు జరగుతున్నాయని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.287 కోట్లతో సువూరు 20 చెరువుల సందీరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి హరీష్‌రావు వివరించారు. ట్యాంక్‌బండ్ తరహాలో ఆయా చెరువులను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అలాగే జీహెచ్ఎంసీద్వారా 63 చెరువుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

శివన్నగూడెం ద్వారా రంగారెడ్డి, యాదాద్రి జిల్లాకు తాగునీరు

శివన్నగూడెం రిజర్వాయర్ ద్వారా రంగారెడ్డి, యాదాద్రి జిల్లాలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందిస్తామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. సభ్యులు కర్నె ప్రభాకర్, పట్నం నరేందర్‌రెడ్డి, సుంకరి రాజు తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, శివన్నగూడెం రిజర్వాయర్ ద్వారా ఆరు టిఎంసీల నీటిని రెండు జిల్లాలకు అందిస్తామన్నారు. అలాగే శివన్నగూడెం రిజర్వాయర్ నుంచి రాచకొండ ఎత్తిపోతల సాగునీటి పథకం ద్వారా నారాయణ్‌పూర్ మండలం,మునుగోడు, ఇబ్రహింపట్నం, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో చెరువులను నింపునున్నామన్నారు.

కేంద్రం నుంచి నిధులు రాలేదు

● ఆర్థికశాఖ మంత్రి ఈటల



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో అత్యంత ప్రశంసలు పొందిన అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి సహాయం అందాల్సిన అవసరముందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు.మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలకు కేంద్రం ఆర్థిక సాయం అందించాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసిందన్నారు. కానీ కేంద్రం ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని స్పష్టం చేశారు.

మురికివాడల్లో బస్తీ దవాఖానాలు

● వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: నగరంలో పేద ప్రజల ఇంటి వద్దకు వైద్య సదుపాయలను కల్పించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. సభ్యులు ప్రభాకర్‌రావు, సుంకరీ రాజు తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ పరిధిలో 45బస్తీలో దవాఖానాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామన్నారు. ఇందులో భాగంగా వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి 17 బస్తీ దవాఖానాలు పనిచేయడం ప్రారంభం అవుతాయన్నారు. మిగిలిన వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా ప్రారంచేందుకు యత్నిస్తామన్నారు.

అక్రమ రవాణాపై 9,493 కేసులు

● రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాంట్రాక్టు క్యారేజీ పేరుతో స్టేజీ క్యారేజీగా తిరుగుతున్న ప్రైవేట్ వాహనాలపై 9493 కేసులను నమోదు చేసి జరివూనా కింద కోటి రూపాయల వరకు వసూలు చేయడం జరిగిందని రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి తెలిపారు. సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కాంట్రాక్టు క్యారేజీ పేరుతో స్టేజి క్యారేజీలుగా లగేజీతో పాటు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై 935, పన్ను చెల్లించకుండా తిరిగే వాహనాలపై 753, పర్మిట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై 591, తెలంగాణలో పర్మిట్ లేకుండా తిరిగే వాహనాలపై 432, సరుకు రవాణా వాహనాలపై 146 కేసులను నమోదు చేశామన్నారు. డ్రైవర్‌తో 8 గంటలకు మించి పని చేయించిన యజమానులపై 118 కేసులను నమోదు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల పర్మిట్‌లను పొంది నిబంధనలను ఉల్లంఘించిన వారిపై 855 కేసులు, రెండవ డ్రైవర్ లేకుండా 8 గంటలకు మించి పని చేయిస్తున్న వారిపై 955 కేసులు పెట్టామని పేర్కొన్నారు.

94 చెక్ డ్యాంల నిర్మాణం పూర్తి

● రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో మొత్తం 193 బ్రిడ్జి కం చెక్ డ్యాంలను చేపట్టామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభకు తెలిపారు. సభ్యులు చల్లా ధర్మారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ చెక్ డ్యాం కం బ్రిడ్జిల నిర్మాణంతో వంతెన ఎగువ ప్రవాహం వైపున నీటి నిల్వకు వీలు కల్పిస్తుందన్నారు. తద్వారా పరిసర ప్రాంతాలలో భూగర్భజల వట్టాలు పెరగడానికి దోహదపడుతోందన్నారు. రూ. 647.94 కోట్ల అంచనా వ్యయంతో 193 చెక్ డ్యాం కం బ్రిడ్జిల నిర్మాణంలో ఇప్పటి వరకు రూ. 225.75 కోట్లను వెచ్చించి 94 బ్రిడ్జిలను పూర్తి చేశామని పేర్కొన్నారు. మిలిగిన 99 బ్రిడ్జిలను జూన్ నాటికి, మరో 37 బ్రిడ్జిలను సెప్టెంబర్ నాటికి 21 బ్రిడ్జిలను డిసెంబర్ నాటికి, 12 బ్రిడ్జిలను మార్చి 2019 నాటికి పూర్తి చేయనున్నామన్నారు.దేవరకద్ర నియోజకవర్గం సిసి కుంటలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

బీసీ, ఈబీసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలి

● ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, ఆంధ్రప్రభ: బీసీ,ఈబీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ చేయాలని తెదేపా ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింది రూ.1800 మాత్రమే అందిస్తున్నారని, అది పదివేలు చేయాలన్నారు. సమస్యలను చర్చించేందుకు సైతం ప్రభుత్వం అనుమతించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ చేసే విషయంలోనూ ప్రభుత్వం సాకులు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

హైదరాబాద్ రహదారుల అభివృద్ధికి రూ. 26,459.81 కోట్లు

● డిఫెన్స్ అధికారులు సహకరించడంలేదు: కేటీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్ నగరంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని పురపాలక శాఖ మంత్రి తారక రామారావు చెప్పారు. శనివారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రహదారుల అభివృద్ధిపై సభ్యులు అరికపూడి గాంధీ, కెపి వివేకానంద, మాధవరపు కృష్ణారావు, జి. కిషన్‌రెడ్డి, జాఫర్ హుసేన్ తదితరులు స్ట్రాటజిక్ రోడ్ డవలప్‌మెంట్ ప్లాన్ (ఎస్ఆర్‌డిపి)పై అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధాన మిచ్చారు. రోడ్ల నిర్మాణం విషయంలో జిహెచ్ఎంసి, విద్యుత్, వాటర్ వర్క్స్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సమన్వయంతో కలిసి పని చేస్తేనే పురోగతి సాధ్యమవుతుందన్నారు. ఎస్ఆర్‌డిపి కింద రూ. 26459.81 కోట్ల అంచనా వ్యయంతో 5 దశలలో మొత్తం 52 పనులను చేపట్టడమైందని ఇందులో 16 పనులు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన పనులను త్వరలోనే చేపట్టనున్నామన్నారు. ఎస్ఆర్‌డిపి కింద చేపట్టిన అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్ ద్వారా వెళ్ళే ప్రయాణికుల ఫీడ్ బ్యాంక్ కోరుతూ జిహెచ్ఎంసి సర్వే నిర్వహించిందన్నారు. ఈ అండర్‌పాస్ వల్ల కనీసం 30 నుంచి 45 నిమిషాల ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి అండర్‌పాస్‌లు మరిన్ని నిర్మించతలపెట్టామన్నారు. సిగ్నల్ రహిత ప్రయాణం కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. బయో డైవర్సిటీ - జెఎన్‌టియు కారిడార్‌కు రూ. 379 కోట్లు, కేటాయించామని, ఇందులో మైండ్ స్పేస్ అండర్ పాస్ ఈ నెలాఖరుకు, మైండ్ స్పేస్ ఫ్లైఓవర్ జూన్ నాటికి, బయో డైవర్సిటీ ఫ్లైఓవర్ మార్చి 2019 నాటికి, రాజీవ్ గాంధీ విగ్రహం ఫ్లైఓవర్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. ఎల్‌బి నగర్ కారిడార్‌కు రూ. 448 కోట్లు కేటాయించామని, ఇందులో చింతల్‌కుంట అండర్‌పాస్ ఈ నెలాఖరుకు, కామినేని ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్ జూన్ నాటికి, ఎల్‌బి నగర్ ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్ సెప్టెంబర్ నాటికి, ఎల్‌బి నగర్ ఎల్‌హెచ్ఎస్ అండర్ పాస్ డిసెంబర్ నాటికి, బైరామల్‌గూడ ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్, ఎల్‌బి నగర్ ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్, కామినేని ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్‌లను మార్చి 2019 నాటికి పూర్తి చేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నామని మంత్రి తెలిపారు.

డిఫెన్స్ భూములతో ఇబ్బందులు

రోడ్ల విస్తరణ, పనులను చేపట్టే విషయంలో డిఫెన్స్ భూములతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి కెటిఆర్ సభకు వివరించారు. కొన్ని చోట్ల రోడ్ల మూసివేత విషయంలో డిఫెన్స్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏ రోడ్డునైనా మూసివేయాలంటే ముందుగా నోటిఫికేషన్ ఇచ్చి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ప్యారడైజ్ నుంచి సుచిత్ర జంక్షన్, ప్యాట్నీ నుంచి షామీర్‌పేట స్కైవేల నిర్మాణం కోసం భూములను ఇచ్చే విషయంలో డిఫెన్స్ అధికారులు వ్యాపార దోరణితో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిఫెన్స్ భూములు 100 ఎకరాలను ఇస్తే రాష్ట్ర ప్రభుత్వ భూములను 600 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపామని, ప్రాపర్టీ టాక్స్ కింద ఏటా రూ. 30 కోట్లను చెల్లించాలని కొర్రీలు పెడుతున్నారన్నారు. డిఫెన్స్ భూముల కోసం రూ. 2500 కోట్లను హెచ్ఎండిఎ వద్ద పెట్టడం జరిగిందన్నారు. భూములను తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామన్నారు. ఈ విషయంలో ఇప్పటికి ముగ్గురు రక్షణ మంత్రులను పలు పర్యాయాలు కలవడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ, స్కైవేల నిర్మాణం తదితర వాటి కోసం కావాల్సిన భూములను ఇప్పించే విషయంలో బిజెపి సభ్యులు కేంద్రంతో మాట్లాడాలని మంత్రి కోరారు.

పారిశ్రామికీకరణకు ప్రత్యేక కార్యాచరణ

రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించి, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పరిశ్రమలు, ఐటి, పురపాలక శాఖ మంత్రి కె.టి. రామారావు వివరించారు. పరిశ్రమల పద్దుపై శాసనసభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానం ఇచ్చారు. 1973 నుండి 2014 వరకు తెలంగాణలో 147 పారిశ్రామిక వాడలు ఏర్పాటు కాగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత మూడున్నర సంవత్సరాల కాలంలోనే 46 వేల ఎకరాలలో 53 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. ఇప్పటికే 23 పార్కులకు అన్ని అనుమతులు ఇచ్చామన్నారు. కొత్త పరిశ్రమలను ఆకట్టుకోవడంతో పాటుగా మూత పడిన పరిశ్రమలను తెరిపించడం. ఖాయిలాపడే దశలో ఉన్న పరిశ్రమలకు జీవం పోయడం కోసం బ్యాంకర్లతో కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు.

కొత్త మునిసిపాలిటీల ఏర్పాటు

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పురపాలికలకు తోడుగా మరిన్ని పురపాలికలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె. తారకరామారావు తెలిపారు.

సంప్రదాయాల పరిరక్షణ

● తెరాస ఎమ్మెల్యే దాస్యం

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : తెలంగాణ ఏర్పాటుతో సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విధ్వంసం జరిగిందని, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వాటి పరిరక్షణకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ సభ్యుడు దాస్యం వినయ్‌కువూర్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో కుట్రపూరిత దాడికి విముక్తి కలిగిందని చెప్పారు. నిర్లక్ష్యానికి గురైన కవులు, కళాకారులు, గాయకులకు గుర్తింపు పెరిగిందన్నారు. 130 మంది వైతాళికుల పేర్లతో పుస్తకాలను రచించారని చెప్పారు. సబ్బండ వర్గాలను ప్రభుత్వం గుర్తిస్తోందని, దాదాసాహెబ్ అవార్డు గ్రహిత పైడి జయరాజ్ పేర రవీంద్రభారతిలో ప్రివ్యూ థియేటర్‌కు జయరాజ్ పేరు పెట్టారని తెలిపారు.

ప్రగతి పథంలో తెలంగాణ


● తెరాస ఎమ్మెల్యే పువ్వాడ

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతిపథంలో సాగుతోందని టీఆర్ఎస్ సభ్యుడు పువ్వాడ అజయ్ అన్నారు. ఒక దార్శనికతతో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా టీఎస్ ఐ -పాస్ పారిశ్రామిక విధానంతో పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియలిస్టులు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. తనకు తెలిసి 2017 ఆగస్టు వరకు 1.01,722 కోట్ల పెట్టుబడుల వచ్చాయని, 4118 పరిశ్రమలకు అనుమతులు మంజూరైనాయన్నారు.

గ్యాలరీలో ఎమ్మెల్యే శోభ

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : బొడిగె శోభ విప్లవ పార్టీ రాజకీయాల నుంచి జనజీవితంలోకి వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యే అయిన వ్యక్తి. చాలా సింపుల్.చిన్నా,పెద్దా తారతమ్యం లేదు. కుల, మతాల అంతరాలకు వ్యతిరేకం. అలాంటి బొడిగె శోభ శనివారం తన నియోజకవర్గమైన చొప్పదండి నుంచి వచ్చిన నాయకులు, కార్య కర్తలతో కలిసి శాసనసభ కార్య క్రమాలను చూపించడం విశేషం. వారితో పాటు ఆమె విజిటర్స్ గ్యాలరీలో కూర్చుని మరీ సభా వ్యవహారాలను తిలకించడం విశేషం. టీ బ్రేక్‌లో విజిటర్స్ గ్యాలరీకి వచ్చిన శోభ ఆ తర్వాత సభ ప్రారంభమైన త ర్వాత కూడా తన నియోజకర్గానికి చెందిన నేతలు సాగర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ఐలన్న, గంగన్న తదితరులతో ముచ్చటించారు.

ఐదు బిల్లులు, ఐదు పద్దులకు ఆమోదం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర శాసనసభ శనివారం ఐదు బిల్లులు, మరో ఐదు పద్దులకు ఆమోదం తెలిపింది. తెలుగును పదోతరగతి వరకు ఈ ఏడాది నుండి తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించింది. పోలీసు డైరెక్టర్ జనరల్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించుకొనే విధంగా ప్రతిపాదించిన చట్టసవరణ బిల్లుకు, పీజీ మెడికల్ విద్యార్థులు ఒక సంవత్సరం పాటు గ్రామీణ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందించాలనే నిబంధనలను తొలగిస్తూ ప్రతిపాదించబడిన బిల్లుకు, న్యాయవాదులు, క్లర్కుల సంక్షేమ నిధుల చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. అధికార పక్షంతో పాటుగా భాజపా పక్షం నేత జి. కిషన్ రెడ్డి, మజ్లీస్ సభ్యులు జాఫర్ హుస్సేన్, తెదేపా సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, సీపీఎం సభ్యులు సున్నం రాజయ్య తదితరులు ఈ సందర్భంగా జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రులు మహమూద్‌అలీ, కడియం శ్రీహరి, ఇంద్రకరణ్ రెడ్డి, హరీష్‌రావులు బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటుగా సభ్యులకు బిల్లుల ఉద్దేశాలను, ప్రయోజనాలను వివరించడం జరిగింది. పదవ తరగతి వరకు తెలుగు భాషను నిర్బంధంగా ప్రవేశపెట్టి అమలు జరపడం, అసైన్డ్ భూముల చట్ట సవరణ అంశాల పైన కొద్ది పాటి చర్చ జరిగింది. అసైన్డ్ భూముల విషయంలో పేదలు, ఎస్సీ, ఎస్టీలకు, ఇప్పటికే అసైన్డ్ భూములు కలిగి ఉన్నవారికి ఎలాంటి నష్టం జరగబోదని ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ వివరించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు గర్హనీయం

● చీఫ్ విప్ సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సిద్దిపేట జిల్లా కొహెడ్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కొరత ఉన్న కారణంగా రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాస సంఖ్య 250 వరకు ఉంటే....నవెూదు అయిన శిశువల సంఖ్య 220 వరకు ఉన్నట్లు స్థానిక అధికారుల రిపోర్టుల్లో ఉందన్నారు. ఇక కేసీఆర్ కిట్లు కూడా అందరికి అందడం లేదన్నారు. ఈ విషయాన్ని మంత్రి లక్ష్మారెడ్డి దృష్టికి ఇప్పటికే రెండుసార్లు తీసుకొచ్చినప్పటికీ న్యాయం జరగలేదన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సీఎం పెద్దపీట

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : శాంతిభద్రత పరిరక్షణకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగా ఈ శాఖను పటిష్టం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. శనివారం శాసనసభలో పలు పద్దులపై జరిగిన చర్చలో ఆమె పాల్గొన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలపైనే ఆమె మాట్లాడారు. మహిళల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని, హైదరాబాద్‌లో షీ టీంలు ఏర్పాటుతో ఒక భరోసా ఏర్పడిందని, వాటిని పట్టణాలకు కూడా విస్తరించాలని కోరారు. అన్ని ఊళ్లల్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయాలని కోరారు. జోనల్ డీసీపీ కార్యాలయాలతో కూడా లింక్ చేయాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 125 పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అవసరమైన సిబ్బందిని కూడా ఏర్పాటు చేయాలని సునీత విజ్ఞప్తిచేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంకండి

● మజ్లీస్ ఎమ్మెల్యే మౌజాం ఖాన్



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : రాష్ట్రంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎంఐఎం సభ్యుడు మహ్మద్ మౌజాం ఖాన్ కోరారు. నగరంలో ట్రాఫిక్ పోలీసుల జులుం పెరిగిపోయిందని, ఎక్కడ బడితే అక్కడ ద్విచక్ర వాహనదారులను వేధిస్తున్నారని, మహిళలు అని కూడా చూడటం లేదని మౌజాం ఖాన్ సభ దృష్టికి తెచ్చారు. ఎండాకాలంలో హెల్మెట్ లేదని చలాన్లు వేయకూండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కెమికల్ పరిశ్రమలకు బీజేపీ వ్యతిరేకం

● చింతల రామచంద్రారెడ్డి



హైదరాబాద్,ఆంధ్రప్రభ : పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తామని అదే సమయంలోవాతావరణాన్ని కలుషితం చేసే బల్క్ కెమికల్ ఇండస్ట్రీస్ ఏర్పాటును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ సభ్యుడు చింతల రామచంద్రారెడ్డి చెప్పారు. శనివారం శాసనసభలో హోం, కార్మిక ఉపాధి కల్పన, గృహ నిర్మాణం, న్యాయ, దేవాదాయ, అడవులు, పర్యావరణం, పురపాలన , పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షెడ్యూల్ తెగల అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. మహిళల అభివృద్ధి, భద్రత గురించి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నప్పటికీ, వారిపై దాడులు, అత్యాచారాలు ఆగడం లేదని ,మహిళలపై హింస, క్రూర ఘటనల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రెండో స్థానంలో ఉందన్నారు. మహిళలపై దాడులు, వేధింపులకు సంబంధించి ఇప్పటి వరకు 2419 కేసులు నమోదయ్యాయని తెలిపారు. లైంగిక దాడులు తగ్గాల్సి ఉండగా రోజురోజుకు పెరుగుతున్నాయని మండిపడ్డారు. మహిళల అక్రమ రవాణాలో కూడా రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందని ఆరోపించారు. 2312 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయని, సెక్స్ రాకెట్స్ పెరుగుతున్నాయని, మత్తుమందులకు తెలంగాణ రాష్ట్రం నిలయంగా మారిందని రామచంద్రారెడ్డి ఆరోపించారు.

కోతులు ఫ్రిడ్జ్‌లను తెరిచి పండ్లు తింటున్నాయి

అడవుల్లో తినటానికి ఏమీ లేకపోవడంతో కోతులు నగరాలకు వస్తున్నాయని , చివరకు తన నియోజకవర్గమైన ఖైరతాబాద్‌లో కోతుల బెడద ఏర్పడిందని చెప్పారు. శనివారం శాసనసభలో హరితహారం పద్దుపై జరిగిన చర్చలో మాట్లాడారు. తన నియోజకవర్గంలో కోతుల బెడద బాగా పెరిగిందని, ఎంతంటే కిటికీల నుంచి చేతులు పెట్టి ఫ్రిడ్జ్ లను తెరచి పండ్లు తీసుకుపోతున్నాయని చెప్పి సభలో అందరినీ నవ్వించారు. హరితహారం కార్యక్రమంలో పండ్లు, ఫలాల మొక్కలు పెంచాలని ,గతంలో సీఎం కేసీఆర్ కూడా చెప్పారని, అడవుల్లో వాటికి ఆహారం దొరక్కపోవడంతో ఊర్లల్లోకి వస్తున్నాయని చింతల రామచంద్రారెడ్డి గుర్తు చేశారు.

విద్యుత్ చార్జీలు పెంచం

● డిస్కంల నష్టాన్ని ప్రభుత్వమే భరిస్తుంది ● ఓపెన్ టెండర్ల ద్వారానే విద్యుత్ కొనుగోలు: మంత్రి జగదీష్‌రెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని ఆ శాఖ మంత్రి గుండకంట్ల జగదీశ్వర్‌రెడ్డి శనివారం శాసనసభకు చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు జి. కిషన్‌రెడ్డి, డాక్టర్ కె. లక్ష్మణ్, చింతల రామచంద్రారెడ్డి, పాషాఖాద్రీ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఎన్‌టిపిసి ద్వారా విద్యుత్ కొనుగోలుకు ధర ఎక్కువ చెల్లిస్తున్నామన్నారు. ఎన్‌టిపిసి వెల్లూరు ద్వారా కొనుగోలు చేస్తున్న విద్యుత్ యూనిట్‌కు రూ. 5.42 పైసలు కాగా, ఎన్‌టిపిసి కొడ్గి నుంచి కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్‌కు రూ. 5.46 పైసలు చెల్లిస్తున్నామన్నారు. టెండర్ల ద్వారా వెళ్ళినా ధరలను ఈఆర్‌సియే నిర్ణయిస్తుందన్నారు. గతంలో రాష్ట్రం విద్యుత్ ఇబ్బందులను ఎదుర్కున్న సమయంలో ఎన్‌టిపిసి కాడంకుళంను సంప్రదిస్తే యూనిట్‌కు రూ. 10 చొప్పున చెల్లించాలని, మూడు నెలల అడ్వాన్సు చెల్లించాలని పూర్తి వ్యాపార కోణంలో వ్యవహరించిందని పేర్కొన్నారు. దీంతో ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలను సంప్రదించి రూ. 4.60 పైసలకు యూనిట్ చొప్పున ఇచ్చేందుకు ముందుకు వచ్చాయన్నారు. ఎన్‌టిపిసి నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధర ఎక్కువగా ఉన్నప్పటికీ కేంద్ర మార్గదర్శకాల మేరకు తీసుకోవాల్సి ఉందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలు అందిస్తున్నామని, ఇందులో అన్ని జిల్లాలు, ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు విద్యుత్ అందుతుందన్నారు. ఎవరైనా సంచారజాతులు మారుమూల ప్రాంతంలో ఆవాసాలను ఏర్పాటు చేసుకుంటే వారికి కూడా సోలార్ ద్వారా విద్యుత్‌ను అందించాలని నిర్ణయించామన్నారు. ఉదయ్ పథకం ద్వారా రాష్ట్రానికి ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని, త్వరలోనే కొన్ని నిధులు రానున్నాయన్నారు.డిస్కమ్‌లకు వస్తున్న భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయించిందన్నారు. 2017-18 సంవత్సరంలో డిస్కంల పంపిణీ నష్టం 10.03 శాతంగా ఉందన్నారు. గతంలో ఈ నష్టం 12.8 శాతంగా ఉండేదన్నారు. ఈ నష్టాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. 2024 నాటికల్లా తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలువనుందన్నారు.

విద్యుత్ డిమాండ్ 10,284 ఎండబ్ల్యూలు

రాష్ట్రంలో డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మంత్రి జగదీష్‌రెడ్డి శాసనసభకు తెలియజేశారు. సభ్యులు సోలిపేట రామలింగారెడ్డి, ఆరూరి రమేష్, ఎల్లనమోని అంజయ్య తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. 2014లో రాష్ట్ర విద్యుత్ డిమాండ్ 5,661 ఎండబ్ల్యులు ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కొత్తగా 400 కెవి సబ్ స్టేషన్లు 5, 220 కెవి సబ్ స్టేషన్లు 23, 132 కెవి సబ్ స్టేషన్లు 47, 33-11 సబ్‌స్టేషన్లు 550 నిర్మించామన్నారు., అదే విధంగా 4,559 సర్క్యూట్ కిలోమీటర్ల ఇహెచ్‌టి లైన్లు, 35,094 సర్క్యూట్ కిలోమీటర్ల పంపిణీలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఒంటిమిట్ట కోదండ రాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



ఒంటిమిట్ట, ప్రభ న్యూస్: భక్తుల రామనామస్మరణల ప్రతిధ్వనులు అర్చకులు, వేదపండితుల చతుర్వేద మంత్రోచ్చరణలతో మంగళవాయిద్య కారుల నాదనీరాజనం, కళాకారుల నృత్య విన్యాసాలు, కోలాటాలు ఇది ఒంటిమిట్టకోదండపాని బ్రహ్మోత్సవ సరంభం. విద్యుత్ కాంతుల దగదగలు, పచ్చని మామిడి తోరణాలు, పూలపరిమరాలు, చలువపందెళ్ళతో పుష్పనీరాజనమైన దాసరథి కోవెలలో శనివారం రాత్రి టిటిడి ఆధ్వర్యంలో ఊరేగింపుగా పుట్టమన్ను తెచ్చిన అర్చకుల అంకురార్పణ క్రతువుతో కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

వైభవంగా అంకురార్పణ

ఒంటిమిట్ట కోదండరాముని కోవెలలో శనివారం రాత్రి అంకుకార్పణ కార్యక్రమంలో బాగంగా ఆలయ రంగమండపంలో సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులకు ఆరాధన, విశ్వక్షేణ పూజ, వాసుదేవ, పుణ్యాహవచనం, రక్షాబంధనం గావించారు.

కల్యాణానికి భద్రాద్రి ముస్తాబు

- విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న రామాలయం
- రేపు శ్రీరామ నవమి, ఎల్లుండి మహా పట్టాభిషేకం
- భక్తుల కోసం భారీ ఏర్పాట్లు
- 3 లక్షల లడ్డులు..వంద క్వింటాళ్ల తలంబ్రాలు



భద్రాచలం, ప్రభన్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచల శ్రీ సీతా రావ చంద్రస్వామివారి కళ్యాణానికి భద్రాద్రి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సోమవారం భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీసీతారాముల కళ్యాణానికి దేవస్థానం, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తి చేశారు. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం విస్తా కాంప్లెక్స్, గోదావరి తీరంలో భక్తులు సేద తీరేందుకు పందిళ్లను ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీటి కోసం 5లక్షల వాటర్ ప్యాకెట్లు, లక్ష మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేశారు. కళ్యాణానికి వచ్చే భక్తులకు స్వామివారి తలంబ్రాలను అందించేందుకు 100 క్వింటాళ్లతో ముత్యాల తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు. తలంబ్రాల పంపిణీకి 10 ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశారు. 3లక్షల లడ్డూ ప్రసాదాన్ని తయారు చేస్తున్నారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు ప్రధాన కూడళ్ళలో ఎల్‌ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ముత్యాల తలంబ్రాలతో రేపు భద్రాచలం రావాల్సి ఉంది. సీఎం పర్యటన ఇంతవరకు కొలిక్కిరాలేదు. సిఎం పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇంత వరకు ఎటువంటి సమాచారం రాలేదు. గత యేడాది జరిగిన సీతారాములు కళ్యాణానికి అనారోగ్య కారాణాలతో సీఎం కేసీఆర్ హాజరు కాలేదు. తమ మనవడిని హిమాన్స్ పంపారు. ప్రతీ ఏటా ప్రభుత్వ లాంఛనాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముత్యాల తలంబ్రాలను తీసుకురావడం ఆనవాయితీగా వస్తుంది. నైజాం నవాబు తానీషా కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని పాలక ప్రభుత్వాలు కొనసాగిస్తూ వస్తున్నాయి. సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఇప్పటికే భారీగా భక్తులు తరలి వస్తుండటంతో భద్రాద్రి భక్తులతో కిటకిటలాడుతుంది. సరికొత్త హంగులతో భద్రాద్రికి నూతన శోభ సంతరించుకుంది. ఎండలు మండుతున్నా లెక్కచేయకుండా సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుతు భక్తకోటి ఇక్కడకు చేరుకుంటుంది. సోమవారం మధ్యాహ్నం గం.12.00లకు సాంప్రదాయం ప్రకారం అభిజిత్ లగ్నంలో వైభవంగా జరిగే కళ్యాణానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

శ్రీరామనవమి సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ హైదరాబాద్ నుండి భద్రాచలంకు ప్రత్యేక బస్సులు నడిపిస్తుంది. ఈ నెల 25, 26 తేదీల్లో రెగ్యులర్ బస్సులతో పాటు ప్రత్యేక బస్సులను నడిపించబోతున్నామని ఆర్టీసీ వెల్లడించింది. హైదరాబాద్, ఖమ్మం, పర్ణశాల, కొత్తగూడెం, మధిర, మనుగూరు, సత్తుపల్లి, వరంగల్, ఏలూరు, రాజమండ్రి, విజయవాడల నుండి ప్రత్యేక బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకున్నామని ఆర్టీసీ వెల్లడించింది. దాదాపు 320 రెగ్యూలర్ బస్సులతో పాటుగా 225 ప్రత్యేక బస్సులను నడిపించడానికి ప్రణాళిక రూపొందించుకున్నామని వివరించింది.ఆర్టీసీ అప్పులు తిరిగి చెల్లించడానికి గాను తెలంగాణ ప్రభుత్వం రూ. 35 కోట్లు విడుదల చేసింది. ఇప్పటికే రెండు విడతలుగా 2017 -18లో రూ. 70 కోట్లు విడుదల చేసింది. ఆర్టీసీకి ప్రభుత్వ గ్యారంటీలతో ఇప్పించిన రుణాల కోసం కూడా మరో రూ. 60.28 కోట్ల మంజూరు చేయడానికి కూడా ఉత్తర్వులు జారీ చేసింది.

పీడీయాక్ట్ నిష్ప్రయోజనం

- ఏ మాత్రం భయపడని కల్తీ విత్తన అక్రమార్కులు
- చర్యలకు సరైన చట్టం లేక వెనకడుగు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: నకిలీ, కల్తీ విత్తనాల నియంత్రణలో (ప్రివెం టివ్ డిటె న్షన్ యాక్ట్ 1950) పీడీ యాక్టు ప్రయో గించాలని ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం ప్రయో జనం కనిపించడం లేదు. ఈ విషయంలో ఈ చట్టాన్ని ప్రయోగించేందుకు కొన్ని లొసు గులు ఉండడంతో చర్యలకు ఉప క్రమించలేకపోతున్నారు. ఈ విషయంలో ప్ర భుత్వం నకిలీ విత్తనాలపై జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదికలు తెప్పించి బాధ్యులందరిపై పీడీ యాక్ట్ నమోదు చేయా లనుకున్నప్పటికీ ముం దడుగు వేయలేకపోయింది. బహిరంగ మార్కెట్లో నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కూడా ఆదేశించినా తదనంతర చర్యలు నామమాత్రంగానే మారాయి. ఆయా ప్రాంతాల్లో చోటుచేసుకున్న కొన్ని సంఘ టనలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత వ్యవసాయ, ఇతర అధికారులు కూడా దైర్యంతో చర్యలకు పూను కోలేకపోతున్నారు. నకిలీ విత్తన తయారీదారుల ఆస్తు లను స్వాధీనం చేసుకునే అవకాశాలపై చట్టపరంగా ఉన్న నిబంధనలను విజిలెన్స్ విభాగం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అక్ర మా ర్కుల విషయంలో ఎట్టి పరి స్థితుల్లోనూ రాజీపడేది లేదన్న సీఎం కేసీఆర్ ఆదేశాలు ఖచ్చితంగా అమలు కావాలంటే చట్టంలో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో అంతా కుమ్మక్కు

రకరకాల విపత్తులు, కరువు కాటకాలతో తీవ్ర మైన సంక్షోభంలో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల్లోని రైతులకు ప్రతి సీజన్‌లోనూ విత్తనాల విపత్తు తప్ప డంలేదు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వ్యాపారులు, డీలర్లు, లంచాలకు అలవాటుపడి వత్తాసు పలుకుతున్న అధికారులు ఒక రకమైన సమస్య అయితే, మార్కెట్‌లో దొరుకుతున్నవి ఎనభై శాతం నకిలీ విత్తనాలే కావడం మరో సమస్యగా అన్నదాతలు కష్టనష్టాలను చవిచూస్తున్నారు.

నిర్లక్ష్యంతోనే విచ్చలవిడిగా కల్తీ

రాష్ట్ర విభజనకు ముందు అప్పటి ప్రభుత్వాలు నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జారీ చేసిన ఉత్తర్వులు, సర్క్యులర్లు ఏవీ ఇప్పుడు అమలుకు నోచుకోవడంలేదు. ఆ దిశగా ప్రభుత్వాలు దృష్టి కూడా పెట్టడంలేదు. ఇదే అదునుగా విత్తనోత్పత్తి సంస్థలు, డీలర్లు, వ్యాపారులు త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌లో ఇష్టారాజ్యంగా వ్యవహరించే అవకాశాలున్నాయి. తొలకరి వానలు మొదలయ్యే సరికి విత్తులు సిద్ధం చేసుకునే ఆలోచనతో ఉన్న అన్నదాతలకు నాసిరకం, నకిలీ విత్తనాలు అంటగట్టడానికి మోసగాళ్ళు, దళారులు కాచుకొని కూర్చున్నారు.

పశువులకు వేసవి సంరక్షణ

- గొర్రెలు, పాడి గేదేల దాణా, తాగునీటికి ప్రభుత్వం చర్యలు
- రైతులకు 90 శాతం సబ్సిడీపై దాణా విత్తనాలు
- వచ్చే నెల మొదటివారంలోగా పూర్తి చేయాలని ఆదేశం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : వేసవి నేప థ్యంలో పశు సంపదను పరి రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు ప్రారం భించింది. ఏప్రిల్ మొదలుకుని రెండు నెల లపాటు తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. పశువులు, పాడి గేదెలు, గొర్రెలు, మేకల సంరక్షణకు ఆహారం, తాగునీటిని అందుబాటులో ఉంచాలని పశు సంవర్ధక శాఖ ద్వారా ఇప్పటికే ఆదేశాలు అం దాయి. 90శాతం ప్రత్యేక సబ్సిడీపై రైతులకు విత్తనాలను సరఫరా చేయనున్నారు. అటవీ ప్రాంతాలు, ఊరి పొలిమేరల్లోని రోడ్ల పక్కన పశువుల తాగునీటి తొట్టెలను నిర్మించనున్నారు. వచ్చేనెల మొదటివారంలోగా వాటిని పూర్తిచేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఎండల తీవ్రత ముదిరేలోగా వనరులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సంబంధిత మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆదేశాలు ఇచ్చారు. కుల వృత్తులను ప్రోత్సహించి ఆయా రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వ్యవసాయం తర్వాత జీవాల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తోంది. రూ.5వేల కోట్ల వ్యయంతో చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేటివరకు 55 లక్షల గొర్రెలను పంపిణీ చేశారు. పెరిగిన గొర్రెల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా ప్రతి పశు వైద్యశాలలో జీవాలకు అవ సరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

మరణించిన గొర్రెలకు నష్టపరిహారం

ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలన్నింటికీ సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. పశు సంవర్ధకశాఖ అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్న గోపాలమిత్రలకు కనీస భృతి చెల్లించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు.

రిజర్వాయర్లలో రొయ్యల సంరక్షణ చర్యలు

గత ఏడాది ప్రయోగాత్మకంగా 11 రిజర్వాయర్లలో 1.89 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేసిన మత్స్యశాఖ అధికారులు ఈ ఏడాది కూడా ఆ పథకాన్ని అమలు చేయనున్నారు. చేపపిల్లల పంపిణీ సమయంలో గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది.

ఆ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలి

ఎమ్మెల్సీ, సీఎల్పీ ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి

ఖమ్మం, ప్రభ న్యూస్ : గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై గెలిచి టిఆర్‌ఎస్‌లోకి వెళ్ళిన 7గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధికి కాకుండా టీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసినందున బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో తీర్పు ఇచ్చిన ప్రకారం వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్సీ, సిఎల్‌పి ఉపనేత డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్‌పై గెలిచి టిఆర్‌ఎస్‌కు ఓట్లు వేయడం అనైతికమని, చట్ట విరుద్ధంగా అభివర్ణించారు. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు ఇతర జిల్లాల్లోని 5గురు ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఈ మేరకు టీపీసీసీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించి ఎంతో కీలకమైన బడ్జెట్ సమావేశాల్లో ప్రధాన ప్రతిపక్షం లేకుండా సస్పెండ్ చేసి సభను ఏకపక్షంగా కొనసాగించడం అప్రజా స్వామికమని, సస్పెన్షన్‌లు విచారకరమన్నారు.

పేదలను వెళ్లగొట్టేందుకు కుట్ర



హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైటె క్సి టీలోని పత్రికా నగరంలో గుడిసెలు కాలిపోయి రోడ్డున పడ్డ పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం పక్కా గృహాలు ఇవ్వకుండా అక్కడి నుంచి పేద ప్రజలను వెళ్లగొట్టాలని చూస్తోందని, కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. శనివారం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేత దేవని సతీష్ మాదిగను గుడిసెవాసులు కలిసి అన్యాయం జరిగినా వివరాలను తెలిపారు. పత్రికా నగరంలో గత 16 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, రేషన్‌కార్డు, ఓటర్ ఐడీ, ఆధార్‌కార్డులతో పాటు వివిధ ప్రభుత్వ గుర్తింపు కార్డులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తున్న పేద ప్రజలకు ప్రభుత్వం అన్యాయం చేయవద్దని డిమాండ్ చేశారు.

ఏపీకి 22మంది ఉన్నతాధికారులు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : తెలంగాణలో పనిచేస్తున్న పలువురు డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న 22 మంది డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప ్యూటీ కలెక్టర్లను ఏపి పునర్విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏపీకి తుది కేటాయింపులు చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన 22 మంది అధికారులను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

నీటి ఎద్దడి నివారణకు రూ.48కోట్లు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: జీహెచ్‌ఎంసి పరిధిలో వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ముందస్తుగా మేల్కొంటోంది. వేసవిలో నీటి సమస్యలకు ముందస్తు చర్యల్లో భాగంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా రూ. 48 కోట్లను విడుదల చేస్తూ సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేసేలా విపత్తు నిర్వహణ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. శనివారం ఈ మేరకు నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ పార్టీలతో ప్రజలకు ముప్పు

- అవిశ్వాస తీర్మానంతో ఏపీకి ఎలాంటి ప్రయోజనం లేదు
- అభివృద్ధిని మరిచి తెదేపా, వైకాపాలు పరస్పర విమర్శలు
- రిజర్వేషన్లు సాధించి తీరుతాం
- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి తలసాని



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆంధ్రా రాజకీయ పార్టీలతో ప్రజలకు ఎప్ప టికైనా ముప్పేనని తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని పాతరేసి అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు పరస్పరం బురద చల్లుకుంటున్నాయని అన్నారు. రాజకీయ రాద్ధాంతం తప్ప కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఏ కోణంలో చూసినా దేశానికి తెలంగాణ ప్రభుత్వమే ఆదర్శమని స్పష్టం చేశారు. కేంద్రంపై తాము చేస్తున్న రిజర్వేషన్ల పోరు చాపకింద నీరు లాంటిదని, సీఎం కేసీఆర్ పట్టుదలతో ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. శనివారం శాసనసభ ఆవరణలో మంత్రి తలసాని జరిపిన మీడియా చిట్‌చాట్‌లో అనేక రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి పార్టీలు ప్రజలను మరోసారి మోసం చేస్తున్నాయని అన్నారు. దిగజారుడు రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

"వైకాపా నేత విజయసాయిరెడ్డి ఎవరిని కలిశారు? మరొకరు ఇంకెవరిని కలిశారు? అనే పనికిమాలిన విషయాలు అక్కడి పార్టీలకు ముఖ్యమైన అంశం కావడం దురదృష్టకరమన్నారు. ప్రజలను అయోమయానికి గురిచేయడానికి ఒకరిపై మరొకరు బురద చల్లుకుంటున్నారని ఎద్దేవా చేశారు. "భాజపాకు సొంతగా 273 మంది ఎంపీల బలం ఉంది. ప్రత్యేక హోదా సాధించుకోవడానికి ఎన్నో ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు.

ఏపీలోనూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

దేశ రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసి సరికొత్త మార్పు తీసుకురావాలన్న దిశగా ఫెడరల్ వైపు అడుగులు వేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వం తమ రాష్ట్రానికీ అవసరమని ఏపీ ప్రజలు కూడా కోరుకుంటున్నారని తలసాని చెప్పారు. నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ప్రత్యేక హోదా కోసం పోరాడాలని ఏపీ ప్రజలు కోరుకుంటే తెరాస అందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఏపీ ప్రజలు, పార్టీలు తెలంగాణ నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.

ట్రెడ్‌కోకు రూ,1.90 కోట్లు

హైదరాబాద్,ఆంధప్రభ : తెలంగాణ రాష్ట్ర పనరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థకు ప్రభుత్వం రూ.1.90కోట్లు మంజూరు చేసింది. జనవరి నుంచి మార్చి వరకూ సమావేశాల నిర్వ హణ ఖర్చులు, సిబ్బంది జీతాలు తది తర వాటికి ఈ నిధులు మంజూరు చేస్తు రాష్ట్ర ఇంధన వనరుల శాఖ ముఖ్యకార్యదర్శి అజయ్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు.

టీజీటీ గణితం ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఆంధ్రప్రభః తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టిజిటి) గణితం ఉపాధ్యా యుల భర్తీ కోసం నిర్వహించిన ఫ లితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. 840 పోస్టు లకు గానూ 805 మందిని ఎంపిక చేసింది. మిగిలిన 35 మంది దివ్యాం గుల ఫలితాలను వైద్య, పరీక్షల అనంతరం ప్రకటిస్తారని టిఎ స్పి ఎస్సీ కార్యదర్శి వాణి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెల్‌ఫోన్లో ప్రశ్నాపత్రాలు

వక్రభాష్యం చెబుతున్న అధికారగణం

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో మార్చి 15 నుంచి ప్రారంభమైన ఎస్‌ఎస్‌సి పరీక్షలు లీకేజీలతో కొన సాగు తున్నాయి. ఏ రోజు ఏ జిల్లాలో పరీక్ష పేపర్ లీక్ అవ ుతుందోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడా ఏ రోజు ఏ వార్త వినాల్సి వస్తోందనని భయపడుతున్నారు. పరీక్షలు మార్చి 15న రాష్ట్ర వ్యాప్తంగా 2542 కేంద్రాల్లో ప్రారంభం అయ్యాయి. మొదటి రెండు రోజులు సాఫీగా సాగిన తరువాత నుంచి ప్రశ్నాపత్రాలు వాట్సాప్‌లో ప్రత్యక్షం అవుతున్నాయి. ఒక రోజు ఆదిలాబాద్‌లో పేపర్ లీకైతే మరో రోజు కరీంనగర్‌లో లీకైయింది.ఆదిలాబాద్ జిల్లాలో స్వయంగా ఇన్విజిలేటరే ప్రశ్నాపత్రాన్ని ఫోటోతీసి వాట్సాప్ ద్వారా బయటికి పంపించారు. అది మరవక ముందే మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రశ్నాపత్రాన్ని ఒక విద్యార్థి నుంచి తీసుకొని మరో వ్యక్తి ఫోటో తీసి వాట్సాప్‌లో పెట్టారు. ఇవి రెండు ఒకేరోజు జరిగాయి. ఇది జరిగిన తరువాత ఒక జిల్లాలో చూతిరాతలు రాస్తున్నారంటూ ఒక పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌ను సస్పెండ్‌చేశారు. మరో కేంద్రంలో విధుల నుంచి తప్పించారు. ఈ ఘటనలు మరుగున పడకముందే జగిత్యాల జిల్లాలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పేపర్ లీకైంది. ఇక్కడ స్థానిక ఎస్ఐ స్వయంగా నిందితులను పట్టుకొన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. గత ఏడాదిలో కేవలం ఒకటి మాత్రమే మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయినట్టు సమాచారం. కానీ ఈ ఏడాది ఇప్పటికే నాలుగు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయాయ్యాయి.

ప్రశ్నాపత్రాల లీకేజీలో అధికారులు వక్రభాష్యాలు చెబుతున్నారు. ప్రశ్నాపత్రం బయటికొచ్చిందంటే పేపర్ లీకైనట్టు కాదంటా? అందులోని ప్రశ్నలకు సమాధానాలు తిరిగి విద్యార్థులకు అందితేనే పేపర్ లీకైనట్టు అని, పరీక్షా సమయం కంటే ముందుగానే ప్రశ్నాపత్రం బయటికొస్తేనే పేపర్ లీకైనట్టు అని అధికారులు చెబుతున్నారు. ప్రశ్నాపత్రం బయటికెందుకు వచ్చిందో దానిపై విశ్లేషణ చేస్తున్నారంటూ, అన్ని కేసులను పరిశీలించి, విశ్లేషించిన తరువాత ఎందుకు జరిగాయనేది చెబుతారంటా ఇది అధికారులు చెబుతున్న వాదన.

లీకేజీ కాదు... మాల్‌ప్రాక్టీస్ మాత్రమే

రాష్ట్రంలో మార్చి 15 నుంచి ప్రారంభమైన పరీక్షల్లో ఇప్పటి వరకు 25 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేసినట్టు పాఠశాల విద్య సంచాలకులు జి కిషన్ తెలిపారు. 29 మందిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. వారిలో 18 మంది విధుల్లో ఉన్నవారిపై మరో 11 మంది విధుల్లో లేని వారిపై చర్యలు తీసుకున్నారు. వీరు కాకుండా 5 మంది ప్రైవేటు వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ప్రశ్నాపత్రాలు బయటికి వచ్చిన కేసుల్లో వారిపై పబ్లిక్ ఎగ్జామ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామన్నారు. ప్రైవేటు యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : అసెంబ్లీలో మంత్రి కేటీఆర్‌ని కలిసిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు తక్షణం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణపై సంబంధిత మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల ఈజెహెచ్‌ఎస్ పథకంపై వస్తున్న వార్తలను కూడా కూడా నాయకులు మంత్రి దృష్టికి తీసుకురాగా, అన్ని విషయాలు ఆరోగ్యమంత్రితో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాగా ఏబిఎన్ ఛానల్‌లో పనిచేస్తున్న కరీం అనే సీనియర్ సబ్ ఎడిటర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉండగా వైద్యం నిమిత్తం అయ్యే ఖర్చులకుగానూ రూ.12 లక్షలు ఎల్‌వోసి ఇవ్వాల్సిందిగా యూనియన్ సభ్యులు కోరగా మంత్రి వెంటనే స్పందించారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె జనరల్ సెక్రటరీ క్రాంతికిరణ్, ఉపాధ్యక్షులు పల్లె రవికుమార్‌తో పాటు పలువురు జర్నలిస్టులు హాజరయ్యారు.

సర్కార్‌పై ఉద్యోగ జేఏసీ ఉద్యమ బాట

నేడు సరూర్ నగర్‌లో సకల ఉద్యోగుల మహాసభ



హైదరాబాద్,ఆంధ్రప్రభ : :తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సర్కార్‌పై పోరుకు సిద్ధమవుతోంది. తమ డిమాండ్ల సాధనకు నేడు సరూర్‌నగర్ స్టేడియంలో సకల ఉద్యోగుల మహాసభను నిర్వహిస్తోంది. ఇప్పటికే పలు జిల్లాలు, హైదరాబాద్‌లో సన్నాహక సమావేశాలను పూర్తి చేసుకున్న జేఏసి నేటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ వి.మమతలు భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ నిర్మాణానికై ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అంకిత బావంతో పని చేస్తున్నామని, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సీఎంకు తమనుంచి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగుల సమస్యలను నాలుగు సంవత్సరాలుగా పక్కన పెట్టామని తెలిపారు. కానీ క్షేత్ర స్థాయిలో ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన ఉద్యోగుల జేఏసీ, ఉద్యోగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఇప్పటికైనా తీసుకురావడం తమ నైతిక బాధ్యతగా బావిస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఆదివారంనాడు సకల ఉద్యోగుల మహాసభను జరుప తలపెట్టామని వారు పేర్కొన్నారు. తెలంగాణ 31 జిల్లాల నుంచి వేలాదిగా ఉద్యోగులు కదిలి రావాలని , ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకుని వచ్చి పరిష్కరించుకునే దిశలో సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

రాజ్యాంగంపై దాడికి కుట్ర



• బీజేపీపై రాహుల్ ఘాటు వ్యాఖ్యలు • వారి ప్రయత్నాలు సాగనివ్వమని హెచ్చరిక • మేం అధికారంలోకి వస్తే జీఎస్టీ ఒకే శ్లాబ్ • నోట్ల రద్దు నిర్ణయం అతిపెద్ద తప్పిదం • కర్నాటక ఎన్నికల ప్రచారంలో ఎదురుదాడి

చామరాజనగర్ (కర్నాటక): భారతీయ జనతాపార్టీ విధానాలపై కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఘాటైన విమర్శలు చేశారు. ఏకంగా రాజ్యాంగంపైనే దాడిచేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. రాజ్యాంగ స్వరూపాన్ని మార్చే కుట్ర జరుగుతోందని, ఈ ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుని తీరుతుందని స్పష్టంచేశారు. శనివారం కర్నాటకలో పర్యటించిన ఆయన మైసూరు దేవత చాముండేశ్వరి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. 'పెద్దనోట్ల రద్దు.. వస్తు సేవల పన్నుల ద్వారా ప్రజల సొమ్మును దోపిడీ చేయడమే కాకుండా, రాజ్యాంగంపై దాడిచేయడం బీజేపీకి ఫ్యాషనైంది. ఇకపై ఇక్కడి నుంచి వారి కుట్రలు సాగనివ్వం. రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ ప్రయత్నాన్ని అనుమతించం. వాళ్లెన్ని ప్రయత్నాలు చేసినా, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షించి తీరుతుంది అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. నాలుగోదశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాండ్య, మైసూరు, చామరాజ్‌నగర్ జిల్లాల్లో జనాశీర్వాద్ పేరుతో రెండు రోజుల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇదివరకు ఈశాన్య, కోస్టల్, మల్నాడ్ ప్రాంతాల్లో రాహుల్ ప్రచారం నిర్వహించారు. 18వ శతాబ్దం మైసూరు రాజు టిప్పుసుల్తాన్, క్రిష్ణరాజ వడయార్, ప్రముఖ ఇంజనీర్ విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కన్నడ కవి కువెంపు సేవలను ప్రస్తావిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనను దెబ్బతీసేలా పెద్దనోట్ల రద్దుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూర్ఖంగా వ్యవహరించారని రాహుల్ విమర్శించారు. 'ఈ ఉదయం యువతతో భేటీ అయ్యాను. అప్పుడు ఒక విద్యార్థిని మోడీ హామీలను ప్రస్తావించింది. మేకిన్ ఇండియా ద్వారా ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీలు ఒట్టిమాటలే అయ్యాయని చెప్పింది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దు వల్ల సామాన్యులకు మేలు జరగలేదన్నారు. ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో తీసుకొచ్చిన జీఎస్టీలో ఐదు శ్లాబ్‌ల ఎందుకని ఈసందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఈ నిర్ణయాల అనర్థాలేమిటో 18-20 ఏళ్ల విద్యార్థులకు అర్థమైనట్లు, మోడీకి ఎందుకు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. పేదలకు కష్టాలు మిగిల్చిన నోట్లరద్దు అక్రమార్కుల నల్లడబ్బును తెల్లగా మార్చేందుకు దోహదం చేసిందని ఆరోపించారు.

ఒకే పన్ను శ్లాబ్..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి జీఎస్టీలో ఐదు శ్లాబుల స్థానంలో ఒకే పన్ను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 28 శాతం పన్ను శ్లాబ్‌ను పూర్తిగా రద్దుచేస్తామన్నారు. మహారాణి కాలేజీ విద్యార్థులతో సమావేశంలో ఈ మేరకు ప్రకటన చేశారు. ఏడు శాతం పన్ను శ్లాబ్ మాత్రమే అమలు చేస్తున్న సింగపూర్‌లో ఉచిత ఆరోగ్యసేవలు అందిస్తుండగా? 28శాతం పన్ను వసూలు చేస్తున్నా మనకు వైద్యం ఎందుకు అందడం లేదని విద్యార్థులు ప్రశ్నించారు. ఇందుకు ప్రధాని మాత్రమే సరియైన జవాబు చెప్పగలరని అన్నారు. జీఎస్టీ ఆలోచన కాంగ్రెస్ పార్టీదని, తాము సింగ పూర్ తరహా విధానం ప్రతిపాదిస్తే, బీజేపీ ప్రభుత్వం ఐదు రకా ల శ్లాబులు తెచ్చిపెట్టిందన్నారు. ఇలాంటి జీఎస్టీ అవినీతిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. విదేశాల్లోని నల్లడబ్బును వెనక్కి రప్పిస్తాన్న మోడీ ఆ విషయాన్ని విస్మరించారని ఎద్దేవా చేశారు.

న్యాయవ్యవస్థ కుప్పకూలుతోంది..

జడ్జీల కొరత వల్ల కోర్టుల్లో పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయంటూ కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌పై రాహుల్ నిప్పులు చెరిగారు. న్యాయశాఖ బాధ్యతల బదులు అసత్య కథనాలను ప్రచారం చేసేలా రవిశంకర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంబ్రిడ్జ్ అనాలిటికాతో కాంగ్రెస్‌కు సంబంధాలున్నాయని కేంద్ర మంత్రి ఆరోపించిన నేపథ్యంలో రాహుల్ ఎదురుదాడికి దిగారు. పెండింగ్ కేసులతో న్యాయవ్యవస్థ కుప్పకూలుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. సుప్రీంలో 55వేల పైచిలుకు, హైకోర్టుల్లో 37 లక్షల పైచిలుకు, కిందిస్థాయి కోర్టుల్లో 2.6 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. హైకోర్టులో 400, కింది కోర్టుల్లో 6వేల జడ్జీల పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తుచేశారు. సుప్రీం న్యాయ మూర్తుల నియామకాల్లో జాప్యానికి ప్రధానిని తప్పుబట్టారు. 2016లో ఉత్తరాఖండ్‌లో రాష్ట్రపతి పాలనకు కారణమైనందునే కేఎం జోసెఫ్‌ను సుప్రీం జడ్జీగా పరిగణలోకి తీసుకోలేదని ఆరోపించారు. జడ్జీలుగా 100 మంది పేర్లు ఖరారైనప్పటికీ, నియామక ఉత్తర్వులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

25 స్థానాల్లో 21 మనవే..



గౌహతి: బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ఈశాన్య రాష్ట్రాలపై దృష్టిపెట్టారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈశాన్య రాష్ట్రాల్లోని 25 లోక్‌సభ స్థానాల్లో 21 స్థానాలను బీజేపీ కైవశం చేసుకుంటుందని షా ధీమా వ్యక్తం చేశారు. అస్సాంలోని గౌహతిలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ లక్ష్యంగా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికలే టార్గెట్. ఆ ఎన్నికల్లో ఈశాన్య రాష్ట్రాల్లోని 25 లోక్‌సభ స్థానాల్లో 21 కి పైగా స్థానాలను మనం కైవశంచేసుకోవాలి. అని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ఈశాన్య రాష్ట్రాల మద్దతు ఎంతో అవసరమని షా నొక్కిచెప్పారు. అస్సాంలో పేజ్ ప్రముఖుల సంఖ్యను మరింతగా పెంచి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. వచ్చేఎన్నికలకు ఇప్పటి నుంచి కసరత్తు ప్రారంభించాలని అందుకోసం ఇన్ చార్జ్‌లను కూడా నియమించాలని అస్సాం బీజేపీ యూనిట్‌ను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిందని మోడీ ప్రభుత్వ హయాంలో ఈశాన్య భారత అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.

బీజేపీ 69- కాంగ్రెస్ 50

న్యూఢిల్లీ: శుక్రవారం ముగిసిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ మెరుగైన ఫలితాలను సాధించింది. పోలింగ్ జరిగిన రాష్ట్రాల్లో మునుపటి కంటే అదనంగా 11 స్థానాలు దక్కించుకుంది. తద్వారా 245 మంది ఎంపీలున్న ఎగువసభలో ఆపార్టీ సంఖ్యాబలం 69కి చేరింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాలు కోల్పోయి 50 సీట్లకు చేరింది. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వచ్చేవారం ప్రమాణస్వీకారం చేస్తారు. క్రమంగా రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం పెరుగుతోంది. ఇటీవలే కూటమి నుంచి టీడీపీ వైదొలగిన నేపథ్యంలో తగ్గిన సంఖ్యాబలం తాజా ఎన్నికలతో భర్తీ అయింది. టీడీపీకి ఎగువ సభలో ఆరుగురు సభ్యులు ఉన్నారు. కాగా, సమాజ్‌వాది-కాంగ్రెస్ పార్టీలు యూపీలో ఆరు స్థానాలకుగాను ఒక స్థానాన్ని మాత్రమే తిరిగి నిలబెట్టుకున్నాయి. బయట నుంచి మద్దతిస్తున్న తెరాస, అన్నాడీఎంకె, వైకాపా, బీజేడీల ఎంపీలతో సభలో ఎన్డీయేకి అనుకూల పరిస్థితి ఉంది. తరచూ బిల్లుల ఆమోదంలో మోడీ ప్రభుత్వానికి రాజ్యసభలోనే ప్రతిబంధకాలు ఎదురయ్యేవి. ఇప్పుడు అలాంటి పరిస్థితి క్రమంగా తొలగనున్నది.

ఎన్డీయేకి జీజేఎం గుడ్‌బై



న్యూఢిల్లీ: కేంద్రంలోని ఎన్డీయే కూటమికి మరో కుదుపు. మిత్రపక్షం తెలుగు దేశం పార్టీ కూటమి నుంచి వైదొలగిన కొద్దిరోజుల్లోనే గూర్ఖా జనముక్తి మోర్చా రూపంలో షాక్ తలిగింది. తెదేపా బాటలోనే జీజేఎం కూడా కూటమినికి వీడ్కోలు చెప్పింది. గూర్ఖా ప్రజల విశ్వాసాన్ని అధికార బీజేపీ ప్రభుత్వం కోల్పోయిందని, అభివృద్ధి హామీలను నెరవేర్చడంలో మోసం చేసిందని జీజేఎం పార్టీ చీఫ్ ఎల్ఎం లామా ఆరోపించారు. అందుకే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. పశ్చిమబెంగాల్‌లో ప్రాబల్యం పెంచుకునేందుకు బీజేపీకి ఉన్న ఏకైక మార్గం డార్జిలింగ్ అంశమే. వారి లక్ష్యం జీజేఎంతోనే నెరవేరుతుంది. కానీ చాలా సంత్సరాలుగా ఇక్కడి ప్రజలు బీజేపీ మేలు చేస్తుందని ఆశించి భంగపడ్డారు. తమ సమస్యలను ప్రస్తావించి, పరిష్కరిస్తారన్న ఆశలు అడియాసలు అయ్యాయి. మళ్లీ మళ్లీ బీజేపీ మరోసారి ఇక్కడి ప్రజలను మోసం చేసింది అని లామా ఆగ్రహం వ్యక్తంచేశారు.

మానవ అక్రమ రవాణా.. అతోద్ద విషాదం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా కీలక వ్యాఖ్యలు చేశారు. మానవ అక్రమ రవాణాను.. అతిపెద్ద మానవ విషాదంగా అభివర్ణించారు. మానవ అక్రమ రవాణా అంశంపై న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సమావేశానికి హాజరైన ఆయన.. మానవ అక్రమ రవాణా అంటే చాలామంది అదో వస్తువు అని భావిస్తారని అన్నారు. భారత యువత మానవ అక్రమ రవాణాను వ్యతిరేకించడంలో మార్గదర్శకులుగా మారాలని ఆకాంక్షించారు. గతంలో బానిసత్వం మానవ అక్రమ రవాణాగా ఉండేదని ప్రస్తుతం ఇప్పుడు ఆ అర్థం కూడా మరింతగా విస్తరించిందని చెప్పారు. మనుషుల అక్రమ రవాణా రోజురోజుకూ పెరుగుతూ అదృష్య పరిశ్రమగా ఎదుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రకాల భాగస్వామ్యాలకు మానవ అక్రమ రవాణా కూడా ఒకవేదిక అవుతుండటం ఆలోచించాల్సిన అంశమని దీపక్ మిశ్రా అన్నారు. నేపాల్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సపన ప్రధాన్ మల్ల మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానం మానవ అక్రమరవాణాకు మార్కెట్ ను సృష్టించడంలో తోడ్పాటును అందిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.



రైలులో ఆహారానికి బిల్లు తప్పనిసరి



న్యూఢిల్లీ: రైలు ప్రయాణికులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తోందన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఐఆర్‌సిటీసీ చర్యలు ప్రారంభించింది. బెటర్ ఇండియా నివేదిక ప్రకారం ఇక నుంచి రైళ్లలో ఆహారం తీసుకునే ప్రయాణికులకు తప్పనిసరిగా బిల్లు అందించేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొట్టమొదట ఎస్‌బిసి- ఎన్ఎస్డీఎల్ -కర్నాటక ఎక్స్ ప్రెస్‌లో ఈ విధానాన్ని అమలు చేయబోతున్నారు. అనంతరం 26 రైల్వే స్టేషన్లలో 100 పాయింట్ సేల్ మెషన్లు ఏర్పాటు చేస్తారు. ఈ మిషన్ల ద్వారా ప్రయాణికులు తమకు కావాల్సిన ఆహారాన్ని బుక్ చేసుకుని రసీదు పొందవచ్చు. ఐఆర్‌సిటీసీ అందించే ఆహారం కల్తీ అయినా.. నాణ్యత లోపించినా వెంటనే ఫిర్యాదు చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదుల హతం



శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఘటనపై అనంతనాగ్ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భద్ర తా దళాలు, పాకిస్థాన్‌కు చెందిన జైషే ఈ మొహమ్మద్ ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మిలిటెంట్లు మరణించారన్నారు. అనంతనాగ్‌లోని దూరూ ఏరియాలో షిస్తాగామ్ గ్రామంలో మిలిటెంట్లు సంచరిస్తున్నారని ప్రత్యేక సమాచారం లభించటంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయన్నారు. శుక్రవారం రాత్రి సమయంలోనూ పోలీసు బలగాలు కార్డన్ సెర్చ్‌ను నిర్వహించా యని తెలిపారు. ఈ నేపథ్యంలో భద్రతా దళాలును లక్ష్యం చేసుకుని ఆ ప్రాంతం లోనే దాగి ఉన్న మిలిటెంట్లు కాల్పులు జరిపారన్నారు. దీంతో ఆ రాత్రికి ఆపరేషన్ నిలిపివేసి ఉగ్రవాదులు ఆ ప్రాంతం నుంచి తప్పించుకోకుండా కట్టుదిట్టం చేశామ న్నారు. తిరిగి శనివారం ఉదయం జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణిం చారని రక్షణశాఖ అధికారులు తెలిపారు. అనంతరం వారివద్ద లభించిన సమా చారం, ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైషే ఉగ్రవాద సంస్థకు చెందినవారుగా గుర్తించామని పోలీస్ అధికారులు తెలిపారు.

సైన్యం నుంచి ట్రాన్స్‌జెండర్ల తొలగింపు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సైన్యంలో పనిచేస్తున్న ట్రాన్స్ జెండర్లను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో లింగ మార్పిడి చేయించుకున్నవారిని ఈ ఆదేశాల నుంచి మినహాయించారు. వైద్య పరంగా పరిశీలిస్తే ఆరోగ్యరీత్యా లింగమార్పిడి చేయించుకున్నవారు కొన్ని ప్రత్యేక పరిస్థితులు మినహా సైన్యంలో పనిచేసేందుకు అనర్హులు అని ట్రంప్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. ట్రంప్ నూతనంగా జారీ చేసిన ఆదేశాల్లో మినహాయింపు లపై ప్రత్యేకంగా ఆయన వివరణ ఇవ్వలేదు. ఈ సందర్భంగా అమెరికా రక్షణశాఖ కార్యదర్శి, అంతర్గత శాంతిభద్రతల కార్యదర్శి ఒకరు మీడియాతో మాట్లాడుతూ సైన్యంలో ట్రాన్స్‌జెండర్స్ పనిచేసే విషయంలో తగిన నియమ నిబంధనలు, విధానాల రూపకల్పనపై దృష్టిసారిస్తామన్నారు.

'అన్నా' దీక్షలో ఆంధ్ర- తెలంగాణ కార్యకర్తలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తున్నారని ఏపీ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు విమర్శించారు. లోక్‌పాల్, లోకాయుక్త బిల్లుకు సంబంధించి రామ్ లీలా మైదానంలో అన్నా హజారే చేపట్టిన దీక్షలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా నుంచి పెద్ద సంఖ్యలో జనం ఢిల్లీ తరలి వచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఏపీ స్టేట్ కన్వీనర్ పోతిన వెంకట రామారావు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మీడా శ్రీనివాస్, ఏపీ జేఎఫ్ అధ్యక్షుడు కృష్ణాంజనేయులు ఆంధ్రప్రదేశ్ భవన్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమైపోయారని వారు ప్రశ్నించారు. వచ్చే నెల 20వ తేదీన రాజమండ్రిలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరగనుందని వారు తెలిపారు. ఆంధ్ర ప్రజలను మోసం చేసిన బీజేపీకి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రత్యేక హోదా కల్పించకపోతే బీజేపీ అడ్రస్ గల్లంతవుతుందని వారు హెచ్చరించారు. అన్యాయం చేసింది చాలక అమిత్‌షా ఆంధ్రపై ఎదురు దాడికి దిగుతున్నారని వారు మండిపడ్డారు. మరోవైపు తెలంగాణాలో ఆత్మహత్య చేసుకుంటున్న రైతుల సంఖ్య పెరిగిపోతోందని, కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో వంద మందికి పైగా అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడ్డారని సర్పంచుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, టీజేఏసీ స్టీరింగ్ కమిటీ మెంబర్ ఆందోల్ క్రిష్ణ విమర్శించారు. 60 ఏళ్లు పైబడిన ప్రతి రైతులు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

(మొదటిపేజీ తరువాయి)

పెంచాలని కమిటీ యోచిస్తోంది. గతంలో మద్యం ధర పెంచడంతో బీర్ తయారీ దారులు కూడా తమకు ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. స్ట్రాంగ్ బీర్ కేస్‌ను(12 బాటిల్స్) రూ.270నుంచి రూ. 310కి, లేజర్ బీర్లను రూ. 270నుంచి రూ. 340కి పెంచాలనే ప్రతిపాదన ప్రాథమికంగా ఖరారైనట్లు తెలిసింది. రాష్ట్రంలో నెలకు సఘటున 27 లక్షల బీర్ పెట్టెలు అమ్ముడవుతున్నాయి. అయితే వేసవిలో బీర్ విక్రయాలు రెండింతలయ్యే అవకాశం ఉంటుంది. గతంలో వేసవిలో ఒక్కో నెలలో 54 లక్షల పెట్టెల బీర్‌ను విక్రయించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా వినియోగం గణనీయంగా పెరుగుతుందని భావించిన తయారీదారులు ధరల పెంపుకు అనువైన సమయంగా భావించారు. దీంతో ధరలు పెరిగితే అనివార్యంగా ఒక్కో బీర్‌పై దాదాపు రూ. 50మేర అదనపు భారం పడనుంది. ఆ మేరకు ఎమ్మార్పీ పెరిగినప్పటికీ ప్రభుత్వానికి వచ్చే అదనపు రాబడి ఏమీ ఉండదు. మొత్తం ఆదాయం తయారీదారులకే చేరనుంది.

కరవు ప్రభావం వీటిపై లేదా...?

గత మూడేళ్లుగా వరుస కరవు వచ్చినప్పటికీ బీర్ ఉత్పత్తికి ఎటువంటి నీటి కొరతా ఏర్పడలేదు. కాగా 1999లో ఒకసారి స్వల్ప ఆటంకం ఎదురైంది. నామమాత్రపు ధరకే రోజుకు 44 లక్షల లీటర్ల నీటిని బీర్ ఉత్పత్తిచేసే బ్రూవరీలకు ప్రభుత్వం సరఫరా చెస్తోంది. మరోవైపు కీలకమైన నాలుగు మల్టీ నేషనల్ బ్రూవరీలకు తాగునీటి ప్రాజెక్టులోనుంచి నీటి కేటాయింపులే అక్రమంగా జరిగాయనే వాదన పెరుగుతోంది. ప్రజలకు దాహార్తిని తీర్చాల్సిన మంజీరా, సింగూరు ప్రాజెక్టులనుంచి ఇన్నేళ్లుగా నీటి కేటాయింపులు ఎలా చేస్తున్నారనే అంశంపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం బీర్ల తయారీకే రోజుకు 4 మల్టీనేషనల్ బ్రూవరీలకు 44 లక్షల లీటర్ల నీరు అవసరమని, వీటికి సురక్షిత తాగునీటి ప్రాజెక్టు జలాలే శరణ్యమని తెలుస్తోంది. బోరు నీరు లేదా ఇతరత్రా నీటితో బీర్ తయారీ సాధ్యం కాదని, అదేవిధంగా అవసరం మేరకు ప్రైవేటుగా నీటిని సమకూర్చుకోవడం కూడా కష్టమేనని వాటర్‌బోర్డు అంటోంది. తాజాగా కరవు, నీటిఎద్దడి పరిస్థితుల కారణంగా నగరానికి మంచినీటిని అందించే మంజీరా, సింగూరు ప్రాజెక్టులలో నీటి నిల్వలు తగ్గుపోతున్నాయి. దీంతో పటాన్‌చెరువు పరిధిలోని ఎస్ఎబి మిల్లర్ ఇండియా, యునైటెడ్ బ్రూవరీస్, కర్ల్స్‌బెర్గ్ ఇండియా, క్రౌన్ బీర్స్ బ్రూవరీలకు నీటి కొరత ప్రభావం చూపనుంది. రాష్ట్రంలో ఉన్న బ్రూవరీల్లో అత్యధిక ఉత్పత్తి ఈ నాలుగు పెద్ద బ్రూవరీలనుంచే జరుగుతోంది. ఇవి తమ ఉత్పత్తులను తెలంగాణకే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, ఇతర పొరుగు రాష్ట్రాలకు ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే నీటిని మాత్రం తెలంగాణనుండే తమ ఉత్పాదక కేంద్రాలకు వాడుతున్నాయి. ఇక ఏపీలో అసలు బీర్ ఉత్పత్తిచేసే బ్రూవరీలే లేకపోవడం గమనార్హం. ప్రతీనెల 40 లక్షల పెట్టెల బీర్ విక్రయాలతోపాటు మరో 13 లక్షల పెట్టెల బీర్ ప్రతీనెల పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ఇందుకుగానూ సింగూరు, మంజీరా జలాశయాలనుంచి 44 లక్షల లీటర్ల నీరు ఆయా బ్రూవరీలకు అవసరం పడుతోంది.

బీరు ప్రియం



బ్రూవరీ	లీటర్లు
ఎస్ఎబి మిల్లర్ ఇండియా	15లక్షల లీటర్లు
యునైటెడ్ బ్రూవరీస్, మల్లేపల్లి	12లక్షల లీటర్లు
యునైటెడ్ బ్రూవరీస్, కొత్లాపూర్	5లక్షల లీటర్లు
కార్ల్స్‌బెర్గ్ ఇండియా	7లక్షల లీటర్లు,
క్రౌన్ ఇండియా	5లక్షల లీటర్లు

250 కోట్లు నొక్కేశారు!

(మొదటిపేజీ తరువాయి)

నిలిచింది. ఎన్ఎస్‌సి గతేడాది అక్టోబర్‌లో చెన్నయ్‌లోని తన శాఖలన్నింటిని మూసివేయడంతో ఖాతాదారుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఖాతాదారులకు బకాయిల చెల్లింపులో తన అసమర్థతను వ్యక్తం చేస్తూ మూతపడిన శాఖల వద్ద నోటీసులు అంటించింది.

ఎన్ఎస్‌సి ప్రమోటర్లు 2017, నవంబర్‌లో ఆర్థిక నేరాల విభాగం(ఇఒడబ్ల్యూ) పోలీసులకు ఒక వాంగ్మూలం ఇచ్చారు. స్వర్ణాభరణాలు, బంగారం కొనుగోలు నిమిత్తం పలు చిట్‌ఫండ్ స్కీమ్స్ కింద నెలవారీ వాయిదాలు చెల్లించిన 21,000 మందికి పైగా ప్రజలకు తాము దాదాపు రూ.75 కోట్లు బకాయి ఉన్నట్టు అంగీకరించారు.

పోలీసులకు వెయ్యి మందికిపైగా ఖాతాదారుల నుంచి ఫిర్యాదులు అందాయి. వాటి ప్రాతిపదికగా ఎన్ఎస్‌సి బోర్డు సభ్యులైన ఎండీ రంగనాథ గుప్తా, ఆయన కుమారులు ప్రబన్న కుమార్, ప్రసన్న కుమార్, వారి బంధువు కోటా సురేష్, మరో ఐదుగురిపై ఇఒడబ్ల్యూ కేసు పెట్టింది.

లాలూకు 14 ఏళ్ల జైలు



• వరుసగా ఏడేడు ఏళ్లు జైలు శిక్ష అనుభవించాలన్న సీబీఐ కోర్టు
• జరిమానా చెల్లించకుంటే మరో రెండేళ్ల అదనం
• నాటి పశుసంవర్ధక శాఖ అధికారికీ లాలూ శిక్షే
• సహకరించిన అధికారులకు ఏడేళ్లు
• దాణా పంపిణీదారులకు మూడేళ్లు రూ. 15 లక్షల జరిమానా

రాంచీ: దాణా కుంభకోణంలో జైలు శిక్ష అనుభవిస్తున్న బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ను సీబీఐ న్యాయస్థానం మరోషాక్ ఇచ్చింది. నాలుగో కేసులోనూ దోషిగా తేల్చిన ధర్మాసనం లాలూకు 14 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 60 లక్షల జరిమానా కూడా విధించింది. ఈ కేసులో సీబీఐ కోర్టు న్యాయమూర్తి శివపాల్ సింగ్ భారత న్యాయ శిక్షాస్మృతిలోని అవినీతి నిరోధక చట్టం కింద లాలూకు ఏడేడు ఏళ్లు వరసగా ..మొత్తంగా 14 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించారు. ఏపీసీ 420 చీటింగ్ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష.. ఏపీసీ 409 ప్రజాపాలకుడిగా ఉండి నేరానికి పాల్పడటం కేసు కింద మరో ఏడేళ్ల జైలు శిక్ష విధించినట్లు న్యాయవాది విష్ణు శర్మ తెలిపారు.

చట్టాలను తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడినందుకు రూ. 30 లక్షల జరిమానా... అవినీతికి పాల్ప డినందుకు మరో రూ. 30 లక్షల రూపాయల జరిమానా విధిం చారని వెల్లడించారు. ఒకవేళ జరిమానా కట్టనట్లైయితే మరో రెండేళ్లపాటు ఎక్కువ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసినట్లు వివరించారు. 1995-96 లో డుంకా కోశాగారం నుంచి అక్రమంగా రూ. 3.3 కోట్ల రూపాయలు విత్ డ్రా చేశారన్న సీబీఐ అభియోగాలపై విచారణ జరిపిన ధర్మాసనం లాలూతో పాటు మరో 18 మం దిని దోషులుగా పేర్కొంది. అయితే మరో మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాతో పాటు 12 మందిని మాత్రం నిర్దోషులుగా ప్రకటించడం గమనార్హం.. ఐపీసీ 120బీ (నేరపూరిత కుట్ర), 409 (అధికార దుర్వినియోగం), 420 (మోసం), 471 (తప్పుడు ధృవపత్రాల సృష్టి) తదితర కేసుల నమోదు దోషులుగా తేల్చింది.

పశుసంవర్ధక శాఖ మాజీ అధికారికీ..

ఈ కేసులో మరో 18 మందికి కూడా న్యాయస్థానం శిక్షను ప్రకటించింది. బీహార్ పశుసంవర్ధక శాఖ మాజీ ప్రాంతీయ డైరెక్టర్ ఓపీ దివాకర్‌కు కూడా లాలూ ప్రసాద్ కు విధించిన శిక్షే విధించింది. పశుసంవర్ధక శాఖకు చెందిన తొమ్మిది మంది ఇతర అధికారులతో పాటు మాజీ ఐఏఎస్ అధికారి ఫూల్‌చంద్ సింగ్‌కు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు సీబీఐ కోర్టు స్పష్టం చేసింది. ఇక దాణా పంపిణీ చేసిన ఏడుగురికి మూడున్నరేళ్ల జైలుశిక్ష, రూ. 15 లక్షల జరిమానా విధించింది. సీబీఐ కోర్టు తీర్పుపై హైకోర్టును ఆశ్రయిస్తామని లాలూ తరపు న్యాయవాది ప్రభాత్ కుమార్ తెలిపారు.

గతేడాది డిసెంబర్ 23 వ తేదీ నుంచి లాలూ జార్ఖండ్ లోని బిర్సాముండా జైలులో శిక్ష అనుభవి స్తున్నారు. 1991-1996 మధ్య లాలూ బీహార్ ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో జరిగిన రూ. 950 కోట్ల దాణాకుంభ కోణం 1996లో వెలుగులోకి వచ్చింది. పశువుల దాణా కొనుగోళ్లలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపణ లు రావడంతో లాలూసహా మరికొందరిపై కేసు నమోదైంది. దీంతో ముఖ్యమంత్రి పదవికి లాలూ రాజీనామా చేసి తన భార్య రబ్రీదేవిని సీఎంగా చేశారు. దాణా కుంభకోణానికి సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదు కాగా నాలుగు కేసుల్లో లాలూ దోషిగా తేలారు. మరోకేసు పెండింగ్ లో ఉంది.

కేసు-1

లాలూ ప్రసాద్ బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బాంకా, భాగల్‌పూర్ జిల్లాల్లోని కోశాగారాల నుంచి రూ। 47 లక్షల రూపాయలు అక్రమంగా విత్ డ్రా చేశారు. నకిలీ బిల్లుల ద్వారా ఈ డబ్బును విత్ డ్రా చేసినట్లు సీబీఐ నిరూపించింది. 1995-96 లో లాలూ సీఎంగా ఉన్నప్పుడు ఈ కుంభకోణం జరిగింది. ఈ కేసులో లాలూ, మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా, సహా 45 మందిని న్యాయస్థానం దోషులుగా తేల్చింది.

కేసు-2

దేవ్‌గఢ్ ట్రెజరీ నుంచి 1991-94 మధ్య లాలూ ప్రసాద్ రూ.89 లక్షలు అక్రమంగా విత్ డ్రా చేసిన కేసులో జనవరి 6న లాలూకు కోర్టు మూడున్నరేళ్ల జైలుశిక్షతో పాటు రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. లాలూతో పాటు మరో ఏడుగురికి న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. మరో ఏడుగురికి కూడా మూడున్నరేళ్ల జైలుతో పాటు రూ.5 లక్షల జరిమానా విధించింది.

కేసు - 3

చైబాసా కోశాగార కేసు లాలూపై నమోదైనమొదటిది. 1996లో లాలూ చైబాసా కోశాగారం నుంచి రూ. 37కోట్ల 50 లక్షల మోసపూరితంగా విత్ డ్రా చేసినందుకు గాను 2013 అక్టోబర్ లో న్యాయస్థానం లాలూకు 25 లక్షల జరిమానాతో పాటు..ఐదేళ్లు జైలు శిక్ష విధించింది. ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండానిషేదం విధించింది. అయితే అదే ఏడాది డిసెంబర్‌లో లాలూకు సుప్రీంకోర్టుకు ఉపశమనం కలిగింది. ఈ కేసులో సుప్రీంకోర్టు లాలూకు బెయిల్ మంజూరు చేసింది. 2014లో జార్ఖండ్ హైకోర్టు మిగతా నాలుగు కేసుల్లో విచారణపై స్టే విధించింది. ఒక కేసులో దోషిగా తేలిన వ్యక్తికి మిగతా కేసులను కూడా ఆపాదించడం సరికాదని వ్యాఖ్యానించింది.

కేసు-4

1995-96 లో డుంకా కోశాగారం నుంచి అక్రమంగా రూ. 3.3 కోట్ల రూపాయలు విత్ డ్రా చేశారన్న సీబీఐ అభియోగాలపై విచారణ జరిపిన ధర్మాసనం లాలూతో పాటు మరో 18 మందిని దోషులుగా పేర్కొంది. అయితే మరో మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రాతో పాటు 12 మందిని మాత్రం నిర్దోషులుగా ప్రకటించడం గమనార్హం.. ఈ కేసులో లాలూకు ఏకంగా 14 ఏళ్ల జైలు శిక్ష రూ. 60 లక్షల జరిమానా విధించడం విశేషం.

కేసు-5

ఇక లాలూ దాణా కుంభకోణంలో మరో కేసు మాత్రం విచారణ దశలో ఉంది. 1991-95 కాలంలో లాలూ యాదవ్ డోరండా కోశాగారం నుంచి రూ.139.39 కోట్ల రూపాయలు అక్రమంగా విత్ డ్రా చేశారన్నది సీబీఐ అభియోగం. 1.97 కోట్లకు బదులు 48 లక్షల 45వేల 502 రూపాయలు నకిలీ వోచర్లు ఉపయోగించి.. 2వేల 367 ఆర్డర్లు చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీబీఐ ఆరోపిస్తోంది. ఈ కేసుపై న్యాయస్థానం విచారణ జరుపుతోంది.



- 20 బంతుల్లో వృద్ధిమాన్ సాహా సెంచరీ
- జేసీ ముఖర్జీ ట్రోఫీలో అద్భుతం
- 7 ఓవర్లలో టీ 20 మ్యాచ్ గెలుపు

సాహా.. సలాం

కోల్‌కతా: ఐపీఎల్ మెరుపులు టోర్నీ ప్రారంభానికి ముందే ప్రారంభమయ్యాయి. శనివారం కోల్‌కతాలో జరిగిన టీ20 క్లబ్ గేమ్‌లో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా తన ఆటలో కొత్త కోణాన్ని చాటాడు. మోహన్ బగాన్ తరపున ఆడుతున్న సాహా బెంగాల్ నాగపూర్ రైల్వేస్(బీఎన్ఆర్)పై అద్భుతంగా బ్యాటింగ్ చేస్తూ 20 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. సాహా ఇన్నింగ్స్‌లో 14 సిక్సర్లు, నాలుగు బౌండరీలు, రెండు సింగిల్స్ ఉన్నాయి. సాహా దూకుడు రానున్న ఐపీఎల్ అతని సంసిద్ధతను చాటుతోంది. సాహాను సన్ రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) రూ.5కోట్లతో కొనుగోలు చేసింది. జెసీ ముఖర్జీ ట్రోఫీలో భాగంగా జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బీఎన్ఆర్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 151 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మోహన్ బగాన్ ఓపెనెర్లు(సాహా, శుభమయ్ దాస్) 7 ఓవర్లలో 154 పరుగులు చేసి జట్టుకు విజయం సాధించి పెట్టారు. సాహా 20 బంతులను ఎదుర్కొని 102 పరుగులు చేశాడు. ఏడవ ఓవర్‌ను వేసిన మీడియం పేసర్ అమన్ ప్రసాద్ బౌలింగ్‌ను సాహీ చీల్చి చెండాడాడు. సిక్సర్ల వర్షం కురిపించాడు. చివరి సిక్సర్‌తో సాహా తన శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ ఓవర్లో మొత్తం 37 పరుగులు వచ్చాయి. బౌలర్ ఒక వైడ్ వేయడంతో ఆ పరుగు మోహన్ బగాన్ జట్టుకు వచ్చింది. మ్యాచ్ అనంతరం సాహా తనఇన్నింగ్స్‌పై మీడియాతో వ్యాఖ్యానిస్తూ..' నేను తొలి బంతినుంచే నేను కచ్చితంగా కొట్టగలను అన్న విశ్వాసం కలిగింది. బ్యాట్ మధ్యలో బంతిని తాకేలా షాట్‌ను కొట్టాలనుకున్నా.. సాధించాను' అని అన్నాడు. అయితే ఇది రికార్డుకోసం ఆడలేదు. ఐపీఎల్‌ను దృష్టిలో ఉంచుకునే విలక్షణంగా ఆడాలని ప్రయత్నించాను సఫలం అయ్యాను అని సాహా చెప్పాడు.

ప్రత్యర్థి జట్టు పటిష్టమైనదే

బీఎన్ఆర్ జట్టు డివిజన్ జట్లలో ఒక ఉత్తమమైన జట్టే. కాలిగాట్ మైదానం కూడా కోల్‌కతా స్టేడియం మైదానంతో సమానంగా ఉంటుంది అని సాహా అన్నాడు. టెస్టుల స్పెషలిస్టుగా పేరుపొందిన సాహా ఐపీల్ 2014 ఎడిషన్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున ఆడుతూ బెంగళూరులో తొలి సెంచరీ చేశాడు. సాహా తన పరుగుల ఖాతాను తొలుత సింగిల్‌తో ప్రారంభించాడు. అనంతరం నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌ను బాదాడు. తన అర్థ శతకాన్ని కేవలం 12 బంతుల్లో సాధించాడు. ఇందులో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్స్‌లున్నాయి. సాహాతో పాటు ఓపెనెర్‌గా క్రీజులోకి వచ్చిన మోహన్ బగాన్ కెప్టెన్ శుభమయ్ దాస్ 22 బంతుల్లో 43 పరుగులు(6 బౌండరీలు, 2 సిక్సర్లు)చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇప్పటివరకు జరిగిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచుల్లో సెంచరీ చేసిన ఒక ఒక్క ఆటగాడు సాహానే. 2014 ఐపీఎల్ ఫైనల్లో కింగ్స్ ఎలవన్ పంజాబ్ జట్టు తరపున ఆడుతూ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై సెంచరీ చేశాడు. ఐపీఎల్ మ్యాచుల్లో సాహా చెన్నై సూపర్ కింగ్స్, కోలకతా నైట్ రైడర్స్, కింగ్స్ ఎలవన్ పంజాబ్ జట్ల తరపున ఆడాడు. ఇటీవల భారత జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటించిన సమయంలో తొలి టెస్టులో వికెట్ కీపర్‌గా బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌లో సాహా నిరాశ పర్చాడు. మిగతా రెండు టెస్టులకు సాహాక ు ఆడటానికి అవకాశం రాలేదు. అంతర్జాతీయ పోటీల పరంగా చూస్తే.. 33 ఏళ్ల సాహా భారత టెస్టు జట్టుకే పరిమిత మైనప్పటికి.. దేశీయంగా పొట్టి ఫార్మాట్లలో రాణిస్తూండటం విశేషం. సాహా ఇప్పటివరకు



దేశీయంగా 164 టీ20 గేమ్స్ ఆడి 2718 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ 130.73 ఇందులో 115 నాటౌట్, 14 అర్థ శతకాలున్నాయి. ఐపీఎల్ మ్యాచుల్లో 104 మ్యాచులాడి 1557 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన శతకం రికార్డు వెస్టిండీస్ బ్యాట్స్‌మన్ క్రిస్‌గేల్ పేర ఉంది. 2013లో ఐపీఎల్ టోర్నీలో గేల్ 30 బంతుల్లో సెంచరీని చేశాడు.

క్రీడాప్రభ



టీ20 మహిళా ట్రై సిరీస్

ఇంగ్లండ్‌తో భారత్ ఢీ

ముంబై: ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచుల్లో వరుస ఓటములతో సతమతమవుతున్న మహిళా క్రికెట్ జట్టు, నేటి టీ20 ట్రై సిరీస్ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో తలపడి విజయాన్ని సాధించి పుంజుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇంగ్లండ్ చేతిలో ఓటమి తప్పించుకోవాలంటే భారత మహిళా జట్టు మిడిలార్డర్, లోవర్ మిడిలార్డర్ మెరుగుపడాల్సి ఉంటుంది. వేదా కృష్ణమూర్తి, హర్మన్‌ప్రీత్ కౌర్, మిథాలి రాజ్‌లు అత్యధిక అనుభవం, నైపుణ్యమున్న క్రీడాకారిణులు.. వారు తమ సత్తాను చాటాల్సి ఉంటుంది. మిథాలి, కౌర్ తొలి దశలో ఇంగ్లండ్ బౌలర్లను కకావికలం చేస్తే తర్వాత రోడ్రిగ్స్ తన జూలు విదిలించి అదే స్థాయిని కొనసాగించాల్సి ఉంటుంది. మంధాన తన తప్పిదాలను సవరించుకుని సాగితే భారత్ బ్యాటింగ్‌కు తిరుగు ఉండదు. అంజు పాటిల్ కూడా తనవంతు పాత్రను పోషించాల్సి ఉంటుంది. బౌలింగ్‌లో జులన్ గోస్వామి ఆసీస్‌తో మ్యాచ్‌లో బాగా రాణించింది. నేటి మ్యాచ్‌లో ఆమె తన

దూకుడును కొనసాగిస్తే మ్యాచ్ భారత్ చేతిలోకి వస్తుంది. అయితే. జులన్‌కు తోడుగా శిఖా పాండే, రుమేలి ధార్‌లు, స్పిన్నర్లు పూనం యాదవ్, దీప్తి శర్మలు కూడా రాణించాల్సి ఉంటుంది. టోర్నీలో ఆసీస్‌తో ఆడిన తన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ తేలికగా విజయం సాధించింది. ఆసీస్ స్పిన్నర్లను ఇంగ్లండ్ బ్యాట్స్‌వుమన్లు దీటుగా ఎదుర్కొని పైచేయి సాధించారు. భారత బ్యాట్స్‌వుమన్లు మాత్రం ఆసీస్‌తో ఆడిన మ్యాచ్‌లో స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయారు. కౌర సేన ఈ లోపాన్ని గుర్తించింది. నేటి మ్యాచ్‌లో దాన్ని సవరించుకుని బరిలోకి దిగుతుందని అనుకోవచ్చు. కెప్టెన్ కౌర్ మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. భారత జట్టులో గాయపడ్డ రాజేశ్వరీ గ్వైక్వాడ్ స్థానంలో రాదా యాదవ్ జట్టులోకి వచ్చింది.

ఉదయం 10 గంటల నుంచి స్టార్‌స్పోర్ట్స్, హాట్‌స్టార్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం

ఇంగ్లండ్, కివీస్ తొలిటెస్టు

మూడోరోజు ఆట వర్షార్పణం

ఆక్‌లాండ్: న్యూజిలాండ్, ఇంగ్లండ్‌ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు మూడోరోజు ఆటకు వరుణ దేవుడు మళ్లీ ఆటంక కలిగించాడు. రెండో రోజు వాన కారణంగా ఆట సమయం కుదించుకుపోయింది. మూడో రోజు శనివారం కేవలం 17 బంతులు మాత్రమే బౌలింగ్ చేయడానికి సాధ్యమయింది. వాన మళ్లీ రావడం నిరంతరంగా కొనసాగటంతో ఆట నిలిచిపోయింది. టెస్టు తొలి రోజు ఇంగ్లండ్ 58 పరుగులకే కుప్పకూలింది. న్యూజిలాండ్ పట్టు బిగించి తొలి ఇన్నింగ్స్ లీడ్‌ను సాధించింది. రెండో రోజు 23.1 ఓవర్లు మాత్రమే బౌలింగ్ సాగగా, మూడో రోజు 10 నిమిషాల ఆట మాత్రమే సాధ్యమైంది. శుక్రవారం 49 పరుగులతో ఉన్న నికోల్స్ అర్థ శతకం పూర్తిచేసుకుని 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వాట్లింగ్ 18 పరుగులతో నాటౌట్ ఉన్నాడు. ఇప్పటివరకు న్యూజిలాండ్ 175 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉండటంతో న్యూజిలాండర్లు విజయంపై ఆశను పెట్టుకున్నారు.

ఆటతో అలసటనే మరిచాము

టీ 20 కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్



ముంబై: ఆటతో అలసట అన్న మాటనే మరిచిపోయామని భారత టీ20 కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించింది. శనివారం కౌర్ మీడియాతో ముచ్చటించింది. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆమె బదులిస్తూ.. అతిథ్య దేశంగా విదేశాలతో ఆడడం సంతోషంగా ఉందని.. అలసట అన్న ఆలోచన రావటంలేదని పేర్కొంది. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికా పర్యటన, అనంతరం దేశంలో ఆస్ట్రేలియా జట్టుతో వన్డే సిరీస్, ప్రస్తుతం ఆసీస్, ఇంగ్లండ్‌లతో ముక్కోణపు టీ20 సిరీస్ భారత మహిళా జట్టు ఆడుతోంది. ' అలసట ఎంత మాత్రం లేదు. మా జట్టు అలసటను వ్యక్తం చేయటంలేదు. వరుసగా ఆడుతున్న మ్యాచులతో మేమంతా ఆనందాన్ని ఆస్వాదిస్తున్నాము' అని కౌర్ అంది. వరుసపెట్టి ఆడే ప్రక్రియ మా క్రీడాకారిణులు ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఉపయోగపడుతుందని కౌర్ వ్యాఖ్యానించింది. 'ఇది మాకు ఒక శిక్షణ, అనుభవం వంటిది.

గతంలో మేము వెంటదివెంట సిరీసుల్లో పాల్గొనలేదు. రెండు సిరీస్‌ల మధ్య కనీసం ఆరు నుంచి ఎనిమిది నెలల విరామం ఉండేది. ఒక క్రీడాకారిణి ఎల్లప్పుడు ఒకే రీతికి పరిమితం కాలేదు. పరిస్థితికి తగ్గట్టు మారుతుండాలి. వెంటదివెంట మ్యాచులు ఆడుతుండటం వల్ల అంతేవేగంగా నిలదొక్కు కుంటాము. జట్టు అలసిపోయే సమ స్యే ఉత్పన్నం కాదు. ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నారు. ఇది ఒక అనుభవం' అని హర్మన్ చెప్పింది.

గెలుపు ఓటములు సమానమే

వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మంచి ఫామ్‌లో ఉండటం మాకు ఆత్మవిశ్వాన్నిస్తోంది. 'గెలుపు లేదా ఓటమి అన్నది ఆటలో సహజం. మేము గెలిస్తే తప్పులు మరుగునపడతాయి. ఒకవేళ ఓటమి చెందితే.. మంచి ప్రయత్నాలు మరుగున పడతాయి. ఆసీస్‌తో టీ20 మ్యాచ్‌లో మేము గెలవలేదు. స్మృతి బ్యాటింగ్‌లో, జులన్ బౌలింగ్‌లో రాణించారు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌తో పోలిస్తే ఈ టోర్నీలో ఫీల్డింగ్ మెరుగుపడింది. మేము గెలవాలనే ఆడతాము. సకారాత్మక ఆలోచిస్తున్నాము. బలాలు, బలహీనతలను గుర్తించాము. బలహీనతలను అధిగమించి కొత్త శక్తిని పెంచుకోవడానికి మేము ప్రయత్నాలు చేస్తున్నాము'.

సర్రే కౌంటీ తరపున కోహ్లీ!



న్యూఢిల్లీ: భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి పిచ్‌లకు వాతావరణానికి అలవాటు పడటానికి కెప్టెన్ విరాట్ కోహ్లీ కౌంటీ మ్యాచ్‌ల్లో పాల్గొననున్నాడు. ఆగస్టు-సెప్టెంబర్ మాసాల్లో ఇంగ్లండ్‌తో భారత్ టెస్టు సిరీస్ ఆడనుంది. ఏ కౌంటీ తరపున ఆడనున్నది స్పష్టం కానప్పటికి.. లండన్‌లోని సర్రే జట్టు తరపున కోహ్లీ బరిలోకి దిగుతాడని బీసీసీఐ పేర్కొంది. ఇంగ్లండ్‌తో ఆదేశంలో ఆడే ఐదు టెస్టుల సిరీస్‌కు కోహ్లీ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాడు. ఇందుకోసం జూన్ 14 నుంచి 18 వరకు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే సింగిల్ టెస్ట్ మ్యాచ్‌కు కూడా దూరంగా ఉండాలని కోహ్లీ భావిస్తున్నాడు. అదే సమయంలో కోహ్లీ కౌంటీ మ్యాచుల్లో బిజీగా ఉండటమే ఇందుకు కారణం. ఇదే విషయాన్ని బీసీసీఐ పాలన కమిటీ చీఫ్ వినోద్ రాయ్ శనివారం ధ్రువీకరించారు. 'విరాట్ కోహ్లీ జూన్ నెలలో ఇంగ్లీష్ కౌంటీ సర్రే తరపున ఆడుతుంటాడు. ఇందుకు బీసీసీఐ అనుమితించింది. కోహ్లీ టెస్టు సిరీస్‌పై తన దృష్టిని సారించేందుకు ఇది ఉపయోగపడుతుంది. కోహ్లీతో పాటు చటేశ్వర్ పూజారా(యార్క్‌షైర్ తరఫున), ఆర్ అశ్విన్(వార్‌విక్‌షైర్), ఇశాంత్ శర్మ(సస్సెక్స్) కూడా కౌంటీ మ్యాచుల్లో పాల్గొంటున్నారు. విరాట్ ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే టెస్టును మిస్సవుతాడు' అని వినోద్ రాయ్ మీడియాతో అన్నాడు.

ఇటీవల దక్షిణాఫ్రికాతో భారత్ ఆడిన టెస్ట్ సిరీస్‌ను దృష్టిలో పెట్టుకొని బోర్డు సభ్యులు చర్చించి ఇంగ్లండ్ పర్యటనకు సన్నద్ధం కావడానికి వ్యూహాన్ని కరారు చేశారు. ఐపీఎల్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున పాల్గొంటున్న కోహ్లీ, ఇది పూర్తి కాగానే ఇంగ్లండ్‌కు బయలు దేరతాడు.

గోల్డ్ కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్‌లో ఫ్లాగ్ బేరర్‌గా సింధు



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్‌లో జరుగనున్న 21వ కామన్వెల్త్ క్రీడల ప్రారంభోత్సవాల్లో షట్లర్ పి వి సింధు భారత జాతీయ పతాకాన్ని చేతబూని మార్చ్ పాస్ట్‌లో పాల్గొననుంది. 2016 ఒలింపిక్ క్రీడల్లో సింధు రజత పతకం గెలుచుకున్న నేపథ్యంలో ఫ్లాగ్ బేరర్ స్థానానికి సింధు పేరును భారత ఒలింపిక్ ఆసోసియేషన్ కరారు చేసింది. కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్సవ సమారోహం ఏప్రిల్ 4న జరుగనుంది. ఈ టోర్నీలో సింధు బ్యాడ్మింటన్‌లో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. 2014 గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో సింగిల్స్ విభాగంలో సింధు కాంస్య పతకాన్ని గెలుచుకోగా, ఫ్లాగ్ బేరర్‌గా షూటర్ విజయ్ కుమార్ వ్యవహరించగా, 2010లో షూటింగ్‌లో ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించాడు. 2006 మెల్‌బోర్న్ గేమ్స్‌లో డబుల్ ట్రాప్ షూటర్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించాడు.



ఆసియన్ బిలియర్డ్స్ ఛాంపియన్ పంకజ్ అద్వాని

మహిళా స్నూకర్ విజేత కామిని

యూంగోన్(మయన్మార్): ఆసియన్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ పంకజ్ అద్వాని మరోసారి కైవసం చేసుకున్నాడు. శనివారం జరిగిన టైటిల్ పోరులో పంకజ్ తన తోటి సహచరుడు బి బాస్కర్‌పై 6-1 తేడాతో గెలిచాడు. ఈ గెలుపుతో పంకజ్ 2017-18కిగాను ఇండియన్, ఆసియన్, ప్రపంచ చాంఫియన్ బిలియర్డ్స్ టైటిళ్లను కలిగివున్న హోదాను పొందాడు. మహిళల పోటీల్లో భారత్‌కు చెందిన అమీ కామిని తాయ్‌లాండ్‌కు చెందిన సిరిపాపోర్న్ నాంథకాఝ్గాన్‌పై 3-0 తేడాతో విజయం సాధించి ఆసియన్ మహిళల స్నూకర్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆసియన్ స్థాయి క్యూ క్రీడల్లో అద్వానికిది 11వ స్వర్ణ పతకం.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

శ్రీరామనవమికి వేసే చలువ పందిళ్లు.. తాగడానికిచ్చే పానకాలు.. తాగుతుండగా గొంతుకకి అడ్డుపడి ఉక్కిరిబిక్కిరిచేసే మిరియాల ఘాటు.. ఈ ఘాటును మరిపించేలా ఓ పాట.. అదే శ్రీ సీతారాముల కల్యాణము చూతము రారండి.. సముద్రాల రాఘవాచార్య రచించిన పాట సుమారు ఆరు దశాబ్దాలుగా తెలుగు నేల నలుచెరగులా వినిపిస్తూనే ఉంది. వినిపిస్తూనే ఉంటుంది. గాలిపెంచల సంగీత దర్శకత్వం వహించిన ఈ పాటలో ఓ బాలిక సీతా దేవి పాత్రను పోషించారు. అమాయకమైన మోము.. స్వచ్ఛమైన నవ్వు.. బెదురు చూపులు.. వెరసి గీతాంజలి రూపు దాల్చింది. సీత పాత్రను పూర్తి స్థాయిలో చేసిన నటి గీతాంజలి. ఆమె తరవాతే అంజలి, జయప్రద, నయనతార తదితరులు ఆ పాత్రలో నటించారు. శ్రీరామ నవమి సందర్భంగా గీతాంజలితో ఆంధ్రప్రభ ప్రత్యేక సంభాషణ...





శ్రీరామ నవమి పర్వదినం వస్తోందంటే నాకు ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీ సీతారాముల కల్యాణము చూతము రారండి పాట. సీతారామ కల్యాణం చిత్రంలో నేను సీతగా నటించాను. కథానాయికగా నా మొట్టమొదటి సినిమా కూడా అదే. ఈ చిత్రం చేయడానికి ముందు నేను రెండు చిత్రాలలో డ్యాన్సులు చేశాను. బి.ఎ. సుబ్బారావు దర్శకత్వంలో వచ్చిన రాణీ రత్న ప్రభ అందులో ఒకటి. ఆ చిత్రంలో ఎన్.టి. రామారావు(మేమంతా ఆయనను పెద్దాయన అని పిలుస్తాం) కథానాయకుడు.

సీతాంజలి...

కెంపుల ప్రోవై

తెలుగులో తొలి సినీ సీత

శ్రీరామనవమి సందర్భంగా...

ఆంధ్రప్రభ ప్రత్యేకం

అంజలీదేవమ్మ కథానాయిక. వెంపటి సత్యం గారు డ్యాన్స్ మాస్టారు. ఆయనే స్వయంగా నన్ను, మా అక్క స్వర్ణనూ పెద్దాయనకు పరిచయం చేశారు. సినిమా పూర్తయిన తరవాత పెద్దాయన ఓ రోజు చిత్రాన్ని చూస్తున్నారు. మా నాట్యం సన్నివేశాన్ని చూశారు. నా గురించి విచారించి, కబురు పంపారు. నేను మా అక్క, మా నాన్నగారు పెద్దాయన ఇంటికి వెళ్ళాం. ఆ సమయంలో ఆయన సీతాకల్యాణం చిత్రంలో నటించడానికి సీత పాత్రధారి కోసం వెతుకుతున్నారు. నేను నచ్చడంతో కబురు చేశానని పెద్దాయన స్వయంగా చెప్పారు. నన్ను చూస్తూనే మా నాన్నగారితో ... నీ అమ్మాయి చక్కగా లేతగా, చిన్నపిల్లలా ఉంది. అమాయకంగా కనిపిస్తోంది. సీత పాత్రకు సరిగ్గా సరిపోతుంది. మీరు అంగీకరిస్తే వేషం ఇస్తా అన్నారు. మా నాన్న గారు వెంటనే అంగీకరించారు. అప్పుడు నా పేరు మణి. చిత్రం టైటిల్స్‌లో కూడా మణి అనీ, మా అక్క పేరు స్వర్ణ అని వేశారు. అలా నేను మొదటిసారిగా సీత పాత్రతో కథానాయికనయ్యాను.

ఎన్టీఆర్ ఇంట్లో రెండేళ్ళు..

సీత పాత్ర ఓకే కాగానే నేను, మా అమ్మ, నలుగురు అక్కచెల్లెళ్ళు, తమ్ముడు అందరం పెద్దాయన ఇంటికి మారిపోయాం. తమ సంస్థ ఎన్ఎటీలో రెండేళ్ళపాటు నటించేలా మాతో అగ్రిమెంటు రాయించుకున్నారు. నాకు, అక్క నెలకు వెయ్యి రూపాయల జీతం. షూటింగ్ పూర్తయ్యేవరకూ బాహ్య ప్రపంచంలోకి రాకూడదన్నారు. సీత ఇలా ఉంటుంది.. అని ముందుగా ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడ్డారన్నమాట. షూటింగ్ ఉంటే సెట్లో లేదంటే రామారావుగారింట్లో.. ఇలా గడిచిపోయింది. అక్కడే హరికృష్ణ, రామకృష్ణ, బాలకృష్ణ.. అందరం కలిసి ఆడుకునేవారం. వాళ్ళంతా నన్ను సీతక్కా అని పిలిచేవారు. ఆ రోజులు అద్భుతంగా గడిచిపోయాయి. షూటింగ్ సమయంలోనే రామారావు నాకు డ్యాన్సులు నేర్పించారు.

భాషలలో శిక్షణ...

హిందీ, తమిళ భాషలు మాట్లాడడంలో తర్ఫీదు ఇప్పించారు రామారావుగారు. సీతారామకల్యాణం పౌరాణిక చిత్రం కాబట్టి ఉచ్చారణ దోషాలు లేకుండా.. తెలుగులో స్పష్టంగా మాట్లాడేలా నేర్చుకోమని నన్ను పుండరీకాక్షయ్య గారి దగ్గరకు పంపారు. రోజూ రెండు నుంచి మూడు గంటల పాటు శిక్షణ ఉండేది. షూటింగులో ఎక్కడా తప్పులు లేకుండా పలికాను. పొరపాటున ఏదైనా పదం సరిగ్గా పలకకపోతే మళ్ళీ నేర్పేవారు తప్ప పుండరికాక్షయ్య గారు ఎప్పుడూ చిరాకు పడేవారు కాదు. మా ఉచ్చారణ చూసి, పెద్దాయన కూడా బాగా నేర్చుకుంటున్నామని ప్రశంసించేవారు. వెంపటి చిన సత్యం గారి దగ్గర డ్యాన్సుల్లో శిక్షణ పొందాను. వాస్తవానికి ఆ సమయంలో నాకు నటన అంటే ఏమిటో తెలీదు. కెమెరా అంటే అస్సలు తెలియదు. ఆ సమయంలో పెద్దాయనే మాకు అన్నీ. ఆయన ఏది చెబితే అది చేస్తూ, భయభక్తులతో అన్నీ నేర్చుకున్నాను. ఆయన దగ్గర అవకాశం దొరకడమే మా అదృష్టం. సాక్షాత్తు వెంకటేశ్వరుడే ఆయన రూపంలో వచ్చి, మమ్మల్ని ఆదుకున్నారనుకుంటాం.

సీతంటే ఇలాగే ఉంటుందా... అనిపించాలనేవారు

నేను ఎంతో ఊహించి తీస్తున్న సినిమా ఇదని రామారావుగారు చెప్పేవారు. మీరేం చేయద్దు. నేనెలా చెబితే అలా అనుకరించండి చాలనేవారు. నువ్వు కెమెరా ముందు నుంచుంటే చాలు. సీతంటే ఇలాగే ఉంటుందేమో అనుకోవాలి ప్రేక్షకులు అనేవారు. నన్ను, హరనాథ్‌రాజునూ రామారావుగారు సీతారాములుగానే పరిగణించారు. రామారావుగారి కష్టం ఊరికే పోలేదు. శ్రీ సీతారాముల కల్యాణము చూతము రారండి అనే పాట ఒక్కటి చాలు.. మొత్తం సినిమాను చూపించేస్తుంది. ఎప్పటికీ అందరి గుండెల్లో కొలువై ఉంటుంది. శ్రీరామనవమికి ఏ పందిట్లో చూసినా, ఏ గుడిలో విన్నా అదే పాట ప్రతిధ్వనిస్తుంటుంది. ఈ పాట షూటింగ్ నాలుగైదు రోజులు పట్టింది. సీత పాత్రలో నన్ను అలంకరించడానికే చాలా సమయం తీసుకుంది. బొట్టు పెట్టడం.. బుగ్గన చుక్క పెట్టడం, నగలు అలంకరించడం.. ఇలా దేనికి దానికి షాట్స్ తీశారు. తరవాత రాముడిపై షూట్ చేశారు. హరనాథ్ జుట్టుకు సంపెగ నూనె రాశారు. తిలకం దిద్దారు. అవన్నీ చూశాం. మాకు షూటింగ్ లేనప్పుడు ఇతర పాత్రల షూటింగ్ చూశాం. పారాణి రాయడం, బొట్టు పెట్టడం, అలంకరించడం చూస్తుంటే వైకుంఠం కళ్ళ ముందు సాక్షాత్కరించినట్లుండేది. ఇప్పుడు తలచుకుంటే ఆ వైభవం గుర్తొచ్చి ఒళ్ళు పులకరిస్తుంది. సీతారాముల కల్యాణం పాట షూటింగు ఇంకా వైభవోపేతం.

ఎంతో అందంగా అలంకరించారు..

ఇక సీతారామ కల్యాణం సినిమా విశేషాలకు వస్తే.. ఆ చిత్రంలో నన్ను ఎంత అందంగా అలంకరించారో మాటల్లో చెప్పలేను. అందులో పెద్దపెద్ద నటులంతా నటించారు. నాగయ్య, మిక్కిలినేని, శోభన్ బాబు, గుమ్మడి, కెఎస్‌వి శర్మ, కస్తూరి శివరాం, ఛాయాదేవి, హరనాథ్‌రాజు.. అందరూ హేమాహేమీలే. నేను చిన్న పిల్లని. చిన్న నటిని కూడా. ఆ చిత్రంలో మొత్తం నాలుగు పాత్రలు ధరించాను. మాతులింగి, వేదవతి, సీతాదేవి, లక్ష్మీదేవి. ఈ సినిమా విడుదలై సుమారుగా అరవై ఏళ్ళు అవుతున్నా నేటికీ చిరస్మరణీయంగానే ఉంది. ఇందులోని పాటలు నూతనంగానే ఉన్నాయి. చిత్రంలోని ప్రతిపాట నాకు గుర్తుకు వస్తూనే ఉంటుంది.



అదిగో సీత

సీత పాత్ర చేసే సమయంలో నా వయసు 14ఏళ్ళు. అప్పుడు ఏం చేస్తున్నానో కూడా నాకు తెలీదు. సీతారాముల కల్యాణం పాట రిహార్సల్ ఎన్ని రోజులు చేశారో కూడా గుర్తు లేదు. ఎప్పుడడిగినా ఎన్టీఆర్ రిహార్సల్‌లో ఉన్నారని చెప్పేవారు. మాకేం తెలిసేది కాదు. సినిమా చూసిన తరవాత కూడా అంతగా అనిపించలేదు. తరవాత తెలిసింది ఆ చిత్రం గొప్పదనం.. ఆ పాట తియ్యదనం. బయటకెళ్ళినప్పుడు చూసిన వారు అదిగో సీత అంటూ చుట్టుముట్టేవారు. ఆ పాట పాడి వినిపించే వారు. మీ జన్మ ధన్యమైందంటూ ప్రశంసించేవారు. ఇప్పటికీ గుళ్ళకి వెళ్ళినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఆ సమయంలో ఒళ్ళు పులకరించేది. ఇలాంటి అదృష్టం ఎంతమందికొస్తుందనిపించేది. వచ్చి దణ్ణం పెట్టేవారు. సీతమ్మని ఇలా పుట్టించారనేవారు. అది నా అదృష్టం.

నువ్వు సీత పాత్రలో నటించనక్కర లేదు. అలా చూస్తే చాలని పెద్దాయన చెప్పారు. ఆయన చెప్పింది చేస్తే చాలు.. అదే నటన. నా తరవాత సీత పాత్రలో అంజలీ, జయప్రద నటించారు. సీత పాత్రలో అంజలి ఒదిగిపోయారు. సీతంటే ఈమె అనుకునే వారు. తరువాత అంతటి పేరు నాకొచ్చింది. అదంతా రామారావుగారి ప్రోత్సాహమే. ఒక వాలు చూపు చూడమనేవారు.. అంతే.. బుగ్గన వేలు పెట్టుకుని ఇలా చూడు అనేవారు. చెయ్యి ఇలా పట్టుకో అనేవారు. ఇదే నేను చేసిన నటన. అత్యంత సహజంగా వచ్చింది ఆ పాత్ర. బాపుగారి సీతా కల్యాణం సినిమాలో పూర్తి స్థాయి సీత పాత్రలో జయప్రద ఒదిగిపోయారు.

శ్రీరామనవమిలా విడుదల వేడుక

సినిమా విడుదల రోజున రామారావు గారు వాహినీ స్టూడియోలో పెద్ద విందు ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద ఆర్టిస్టులంతా వచ్చారు. పానకం, వడపప్పు తయారు చేయించారు. వీటిని పసుపు, కుంకంతో పాటు పెద్దపెద్ద గిన్నెలలో పెట్టారు. నన్ను మా అక్కనీ అక్కడ నిలబెట్టారు. రామారావుగారు కూడా మా పక్కన నిలబడ్డారు. సావిత్రి, అంజలి, వంటి నటులు, నాగిరెడ్డి, చక్రపాణి, వంటి హేమాహేమీలైన నిర్మాతలు వచ్చారు. పెద్దాయన మమ్మల్ని పరిచయం చేశారు. అందరూ మమ్మల్నిద్దర్నీ చూసి, ఆశ్చర్యపోయారు. ఎంపిక చాలా చక్కగా ఉందని ప్రశంసలు కురిపించారు. సీతమ్మంటే సీతమ్మలా ఉందని అన్నారు. చిన్నతనం, అమాయకత్వం మేళవించిన వదనం అందరికీ బాగా నచ్చింది. ఆ రోజున అందరి ఆశీర్వచనాలూ, ప్రశంసలూ అందుకున్నాం. సినిమా విడుదల వేడుకను శ్రీరామ నవమిలా నిర్వహించారు. ఆ రోజు నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పెద్దాయన ఆ రోజున చేసిన వైభవం అలాంటిది.



తొట్రుపడ్డాను.. ఎన్టీఆర్ గద్దించారు

శేషపాన్పుపై విష్ణువుకు సేవ చేస్తున్న సన్నివేశం షూటింగ్ సమయంలో ఈ సంఘటన జరిగింది. రాత్రి 11.30 గంటలకు షూటింగ్ చేశారు. ఎత్తయిన పెద్ద మంచంపై ఈ సెట్ వేశారు. సీన్ చూడడానికి పెద్దాయన రెండు బల్లలు వేసుకుని నిలబడ్డారు. ఓ భక్తుడు లక్ష్మీ దేవిని కటాక్షించమని ప్రార్థిస్తాడు. వెళ్ళి ఆదుకోమని విష్ణువు చెప్పినా లక్ష్మి కదలదు. మిమ్మల్ని వదిలి వెళ్ళనంటుంది. ఈ సన్నివేశంలో నువ్వు కన్నీరు కార్చాలని పెద్దాయన చెప్పారు. ఆయన ఎదురుగా ఉండడంతో కొంచెం భయపడ్డాను. డైలాగు చెప్పడంలో తొట్రుపడ్డాను. రామారావుగారికి చిరాకూ, కోపమూ రెండూ వచ్చాయి. పగటి పూట ఏం చేస్తున్నావ్. పుండరీకాక్షయ్య దగ్గర నేర్చుకోమన్నాను కదా. నేర్చుకోలేదా అని కోపంగా గద్దించారు. వెంటనే ఏడ్చేశాను. కంగారు పడిన రామారావుగారు ఛీ ఛీ ఏడవకూడదంటూ సర్ది చెప్పారు. అప్పుడు మా నాన్నగారు వాహినీ స్టూడియో ఆవరణలో నన్ను తిప్పుతూ ధైర్యం చెప్పారు. హరనాథ్‌గారు కూడా ధైర్యం చెప్పారు. మళ్ళీ చెప్పమన్నారు. మూడు నాలుగు షాట్ల తరవాత రామారావుగారికి కోపం తగ్గింది. అది తలచుకుంటే ఇప్పటికీ ఆనందం వేస్తుంది.

అదే నేను చేసిన పెద్ద తప్పు

ఎల్వీ ప్రసాద్‌గారి ఇల్లాలు చిత్రంలో హీరోయిన్‌గా నటించాను. ఆ తరవాత డాక్టర్ చక్రవర్తి చిత్రంలో నాగేశ్వరరావుగారికి చెల్లెలు పాత్ర లభించింది. తరవాత మురళీకృష్ణలో అద్భుతమైన పాత్ర దక్కింది. ఇంత అద్భుతంగా కెరీర్ ఉన్న సమయంలో కమెడియన్ పాత్ర అంగీకరించి తప్పు చేశాను. పద్మనాభం గారి దేవతలో ఆ పాత్ర చేయడమే నేను చేసిన తప్పు. నా కెరీర్‌లో పెద్ద పొరపాటు. అక్కడి నుంచి నామీద దర్శకుల దృష్టి మారిపోయింది. కామెడీతో పాటు వ్యాంప్ పాత్రలు కూడా వేయించారు. సోలో డ్యాన్సులు వేయించారు. ఇలాంటి పాత్రలు చేయిస్తూ నన్ను హీరోయిన్ పాత్ర నుంచి తప్పించేశారు. లేకపోతే టాప్ హీరోయిన్ స్థాయికి చేరి ఉండేదాన్ని. రామారావుగారు, సావిత్రిగారు హీరోహీరోయిన్లుగా ఉన్న చిత్రంలో మీ పాత్ర కామెడీ అవ్వదులెండి అని చెప్పి పద్మనాభం గారు ఒప్పించారు. ఇది పద్మనాభం గారు చేసిన తప్పు. నేను అంగీకరించడం మరో తప్పు. దీనివల్లే నాకు హీరోయిన్ పాత్రల అవకాశాలు తగ్గిపోయాయి. క్యారెక్టర్లను జాగ్రత్తగా ఎంపిక చేసుకుని చేసుకోమని అప్పుడే రామారావుగారు నాకు సలహా ఇచ్చారు. పొట్టి ప్లీడరు, లోగుట్టు పెరుమాళ్ళకెరుక, అబ్బాయిగారు- అమ్మాయిగారు చిత్రాల్లో చేశాను. హరనాథ్, చలం, శోభన్‌బాబు, రామమోహన్ ఇలా చాలామంది హీరోలపక్కన హీరోయిన్‌గా చేశాను. హీరోయిన్‌గా 50పైగా సినిమాల్లో నటించాను.

గీతాంజలి నవ్వితే చాలన్నారు ఆదుర్తి

డాక్టర్ చక్రవర్తిలో నాగేశ్వరరావుగారి చెల్లెలు పాత్ర నాకు చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఆ పాత్రకు నన్ను ఎంపిక చేసినప్పుడు ఆలోచించుకోకుండా చక్కగా నటించు. నీ అమాయకత్వం ఈ పాత్రకు అతికినట్లు సరిపోతుంది అని దుక్కిపాటి మధుసూదనరావు గారు చెప్పారు. ఆ పాత్ర గురించి ఆయనే వివరించారు. అది సినిమాకి మూలమైన పాత్రని చెప్పారు. ఆ సమయంలో ఆదుర్తి సుబ్బారావుగారు.. గీతాంజలి నటించక్కర్లేదండి.. నవ్వితే చాలు అన్నారు. మొహంలో అమాయకత్వం ఉండడం ప్రత్యేకత, అది చాలు ఈ క్యారెక్టరుకు అన్నారు. కె విశ్వనాథ్‌గారు ఈ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్. సారథి స్టూడియోలో రోజూ నాకు డైలాగ్ డెలివరీ నేర్పించేవారు. నాకు మరపురాని పేరు తెచ్చిపెట్టిన పాత్ర అది. నాగేశ్వరరావుగారి చెల్లెలుగా నటించే అవకాశం రావడం ఒక అదృష్టమైతే.. సావిత్రి గారి పాత్రలో నాగేశ్వరరావుగారు నన్ను చూసుకోవడం మరింత మధురానుభూతిని మిగిల్చింది. ఆ సినిమాలోని పాడమని నన్నడగ వలెనా.. పరవశించి పాడనా అన్న పాట నాకెంతో పేరు తెచ్చిపెట్టింది. నా సూపర్ హిట్ సాంగ్స్‌లో అదొకటి. ఇల్లాలు చిత్రంలో.. నీ ఇల్లాలుగా నేనుంటాను అనే పాట కూడా నాకు అత్యంత మధురమైనది. నువ్వొక చోట.. నేనొక చోట..అంటూ ఆ పాట సాగుతుంది. అన్ని పాటలలో డ్యాన్సులు కూడా బాగా చేశాను. చలం గారి సినిమాలన్నింటిలోనూ నటించాను. ఒక బ్యానర్‌లో ఏడు సినిమాలుంటే అన్ని సినిమాలకూ పనిచేశాను.

(తరువాయి III లో)

సీతరాలు మారాయి

'నేనేమీ రామాయణం కాలం నాటి సీతను కాను...నువ్వు ఏమన్నా పడి ఉండటానికి' ఇలాంటి డైలాగులను మనం సినిమాలు సీరియల్స్‌లో వింటూ ఉంటాం. రాముడు ఏకపత్నీవ్రతుడైతే...సీత ఆయన మాటని జవదాటని ఇల్లాలు. దాంతో ఆమె జీవితమంతా కష్టాలనే అనుభవించింది. అందుకే సీత పేరు పెట్టుకుంటే కష్టాలే...అనే నానుడి కూడా వచ్చింది. మరి రామాయణాన్ని జీవన ప్రమాణ గ్రంథంగా స్వీకరించిన మనదేశంలో...మహిళలు నేటికీ అవే కష్టాలు పడుతున్నారా...వారి జీవితమేమన్నా మారిందా...అనే ప్రశ్న వేసుకుంటే...ముందుగా ఒక మాట చెప్పుకోవాలి. నాటి సీత కూడా సబలే...ఎందుకంటే ఆమె రావణుడు ఎత్తలేని శివధనస్సుని ఆడే పాడే వయసులోనే అలవోకగా ఎత్తింది. ఎన్నో కష్టాలను నిబ్బరంగా సహించింది. అయితే నాటి సామాజిక పరిస్థితులను బట్టి...సీత తన శక్తిని బయటకు వెల్లడించలేదు అంతే. ఆ సీత వారసులైన నేటి అమ్మాయిలూ సబలలే. నాటి సీతకు నేటి వనితలకు ఉన్న తేడా ఏమిటంటే..వీళ్లు సీతలా తమలోని శక్తిని దాచకుండా బయటకు వెల్లడిస్తున్నారు...

రామాయణంలో సీత ఉనికి ప్రత్యేకం. అయినా రామాయణం మొత్తంలో ఆమె జనకుని కుమార్తెగా, రాముని అర్ధాంగిగా...లక్ష్మణుని వదినగా, రావణుడిచేత మోహించబడిన స్త్రీగా, లవకుశులనే ఇద్దరు చిన్నారుల తల్లిగా మాత్రమే ఎక్కువగా కనబడుతుంది. ప్రతి చోట సీత ఒద్దిక, ఒదిగిఉన్నతనం, పరిస్థితులను బట్టి తనను తాను మార్చుకున్న సర్దుబాటు ధోరణి, సమాజం మెచ్చేలా బతకాలనే తపన...ఇవే ఎక్కువగా మనకు కనబడతాయి. శక్తి ఉన్నా...అలా ప్రవర్తించడం వలన సీత పాత్రలో మనం పరస్పర విరుద్ధమైన లక్షణాలను చూస్తాం.

ఆ ఆలోచనల కంచెని దాటుతున్న నేటి జనకులు!

నాటి సీతలాగే నేటి అమ్మాయిలు కూడా శక్తివంతులే. అన్నింటా మగవారితో సమానులు, ఒక్కోసారి అంతకంటే ఎక్కువ కూడా. నేటి సీతలకు కలిసొస్తున్న అంశమేమిటంటే...వారు తమ శక్తిని చాటుకునే పరిస్థితులు ఉన్నాయి. శివధనస్సు ఎత్తిన సీతకు...యుద్ధవిద్యలు అన్నీ నేర్పి రాజ్యాన్ని కట్టబెట్టకుండా జనకుడు అంతకంటే శక్తిమంతుడికి ఇచ్చి పెళ్లి చేసి పంపేయాలనుకున్నాడు. అంతేకానీ...నా కుమార్తె ఎంత బలవంతురాలో చూడండి...అంటూ సభలో ఆమెచేత ఆ శివధనస్సుని ఎత్తించలేదు. ఇది శక్తిసామర్థ్యాలు ఉన్నా..మహిళలు ప్రదర్శించకూడదు అనే నిబంధనను సూచిస్తుంది. ఇదంతా నాటి సంస్కృతి. ఇప్పటికీ ఇలాంటి ఆలోచనలు చేసేవారున్నా...చాలావరకు నేటి సీతలు...వారి జనకులు ఆ కంచెని దాటుతున్నారు. కుమార్తెని పిజి వరకు చదివిస్తే మరింత చదువుకున్నవాడిని తెచ్చి వివాహం చేయాల్సివస్తుందనే ఆలోచన నేటి జనకుల్లో కనిపించడంలేదు. ముందు కుమార్తెని బాగా చదివించి ఆమె కాళ్లమీద ఆమె నిలబడేలా చేద్దామని...అనుకుంటున్నారు. అంతేకాదు...తమ కుమార్తెకంటే తక్కువ చదువు సంపాదన ఉన్నవాడికి ఇచ్చినా...ఆమె తన సంపాదనతో, శక్తితో తననితాను పోషించుకోగలదులే...అనే భరోసాతో ఉంటున్నారు.

భార్య శక్తిని గుర్తిస్తున్న ఆధునిక రామయ్యలు

